వాన్గార్డ్ / గత వారపత్రికల్లో విశేషాలు

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

fb.com/vaartha Digital


**ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ షురూ!**

**జస్టిస్ వర్మకేసు విచారణ నుంచి తప్పుకొన్న సిజెఐ**

5


Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-7-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 173 పేజీలు: 10+4 వెల: 6.50


# బిసి కోటాతోనే ఎన్నికలకు..

**ముస్లిం రిజర్వేషన్ల సాకుతో బిసి రిజర్వేషన్లకు బిజెపి మోకాలడ్డు**

**ఒబిసి రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు ఓ లిట్మస్ టెస్ట్**

**ఇద్దరు పిల్లల నిబంధన తొలగించే అవకాశం**

**కులగణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్**

**మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్**



బుధవారం న్యూఢిల్లీలో మీడియాతో సిఎం రేవంత్

**దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి ఇవ్వాలి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై23:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. ఢిల్లీలోని తనఅధికారిక నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడారు. బీసీలకు విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ పూర్తి స్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే (ఎస్ఈఈఈపిసి) జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం

>>2

**కుటుంబ సభ్యుల ఫోన్లే**

## ట్యాప్ చేశారు..

**నా ఫోన్ అయిందను కోవడం లేదు**

**ట్యాపింగ్‌పై సిఎం రేవంత్ వ్యాఖ్యలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై23:** ఫోన్ ట్యాపింగ్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా ఫ్యామిలీ మెంబర్స్ విషయాలు విన్నారని అంటున్నారు.. అలా కుటుంబ సభ్యుల ఫోన్‌లే ట్యాపింగ్ చేసి వినాల్సిన అవసరం ఏంటి..? ఆ పరిస్థితే వస్తే సూసైడ్ చేసుకుని చావడం మేలు అని హాట్ కామెంట్స్ చేశారు. బుధవారం ఢిల్లీలో మీడియా సమావేశం అనంతరం ఆయన పలువురు మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం కేసు పెట్టలేదని, సామగ్రి మిస్సింగ్ కేసును లోతుగా విచారణ చేస్తే ఇవన్నీ బయటపట్టాయన్నారు. ఫోన్ ట్యాపింగ్ విచారణను తాను డిక్టేట్ చేయనని,

>>2

## రేసులో ఆరుగురు!















**ఉపరాష్ట్రపతి పదవికి 'భారీ' పోటీ**

**గవర్నర్లు, సిఎంలు, మైనార్టీలు..**

**ప్రక్రియ ప్రారంభించిన ఇసి**

**న్యూఢిల్లీ,జూలై 23:** కేంద్ర ఎన్నికల సంఘం ఉపరాష్ట్రపతి ఎన్నికకకు కసరత్తులు ప్రారంభించడంతో ఇపుడు అభ్యర్థిరేసులో నేతల పేర్లు పెరుగుతున్నాయి. వైఎస్ ప్రెసిడెంట్ రేసులో ప్రధానంగా ఆరుగురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో సీఎం, గవర్నర్లు, ఎంపీలు ఉన్నారు. ఈ ఏడాది అక్టోబరు నవంబర్‌లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికలపై ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ప్రభావం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని మొదటగా పరిశీలించేది బిహార్ నుంచే అన్న ఉహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. బీహార్‌నుంచి ప్రధానంగా రెండు పేర్లు వినిపిస్తున్నాయి. అవే బీహార్ సీఎం నీతీశ్ కుమార్, జేడీయూ ఎంపీ, ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్. వీరిలో ఒకరికి వైస్ ప్రెసిడెంట్ పదవి దక్కొచ్చనే ప్రచారం జరుగుతోంది. బిజెపి ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో నీతీశ్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆశ్చర్యకరంగా బీహార్‌కు చెందిన బీజెపి ముఖ్య నేతలు నితీశ్ కుమార్‌ను ఉప రాష్ట్రపతి చేయాలని బహిరంగంగానే అంటున్నారు. నితీశ్ దేశానికి వైస్ ప్రెసిడెంట్ అయితే బీహార్‌కు గర్వకారణమని రాష్ట్ర మంత్రి, బిజెపి నేత

>>2

'సిందూర్'పై వచ్చేవారం

## పార్లమెంటులో చర్చ

**బిఎసి సమావేశంలో నిర్ణయించిన ఛైర్మన్, స్పీకర్**




**న్యూఢిల్లీ,జూలై23:** పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై వచ్చేవారం ప్రారంభంలో పార్లమెంట్‌లో చర్చ నిర్వహించేందుకు తేదీలునిర్ణయించారు. ముఖ్యంగా లోక్‌సభలో 16 గంటలు, మరుసటిరోజు రాజ్యసభలో తొమ్మిది గంటలపాటు చర్చ నిర్వహించనున్నారు. ఈ మేరకుబుధవారం జరిగిన బిజినెస్ అడ్వైజరీ కమిటి (బీఏసీ) సమావేశంలో లోక్‌సభలో ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ప్రభుత్వం అంగీకరించింది. 28న లోక్‌సభలో, 29న రోజు రాజ్యసభలో ఈ పహల్గాం దాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చ జరగవచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాజ్యసభలో 9 గంటలపాటుసాగే ఈ చర్చను రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ప్రారంభిస్తారు. ఇదిలా ఉంటే బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ఐఆర్‌పై ప్రతిపక్షాలు పార్లమెంట్‌లో నిరసనలు వ్యక్తం చేశాయి. అలాగే ఆపరేషన్ సిందూర్, ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం దాడిపై చర్చకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై మండిపడ్డాయి. దీనితో కొన్ని అంశాలు తప్ప ఉభయ సభలలో చాలా కార్యక్రమాలు

>>2

**అణు విద్యుత్ 100 గిగా వాట్లకు పెంపు**

**థర్మల్ ప్లాంట్లు అణు యూనిట్లుగా మార్పు**

**దేశ వ్యాప్తంగా 10 ప్లాంట్లు ఎంపిక**

7



మొక్కలు పెంచకపోతే

## అధికారులు జైలుకే

**నరికిన చెట్ల స్థానంలో కొత్తవి రావాలి**

**కంచ గచ్చిబౌలిపై సుప్రీంకోర్టు ఆదేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూలై23:** కంచగచ్చిబౌలిలో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసింది. నరికిన చెట్ల స్థానంలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పునరుద్ధరించాలని అధికారులకు సూచించింది. లేదంటే అధికారులను జైలుకు పంపిస్తామని మరోమారు హెచ్చరించింది. ఈ మేరకు హెచ్‌సీయూ సమీపంలోని కంచగచ్చిబౌలి భూముల వివాదంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. ఈ భూమిలో పర్యావరణ పునరుద్ధరణకు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను ధర్మాసనం పరిశీలించింది. గత విచారణలో ధర్మాసనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు తెలిపింది. కంచగచ్చిబౌలి భూముల్లో పనులు నిలిపివేసి పర్యావరణ పునరుద్ధరణకు కృషి చేస్తున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొంది. ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను పరిశీలించడానికి సమయం కావాలని అమికస్ క్యూరీ కోరడంతో సుప్రీం ధర్మాసనం విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. తాజాగా బుధవారం కంచగచ్చిబౌలి భూముల కేసును విచారించింది.



**రాహుల్, ఖర్గేతో నేడు కాంగ్రెస్ నేతల భేటీ**

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** తెలంగాణ కాంగ్రెస్ పాలకులు, పార్టీ నాయకులు ఢిల్లీలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, రాహుల్ గాంధీతో గురువారం ఉదయం సమావేశం కానున్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్ తదితర అంశాలపై చర్చతోపాటు కాంగ్రెస్ పరిధి దాటి మాట్లాడుతున్న పాలకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు పద్దతి మార్చుకోవాలని గట్టిగా చెప్పడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. బుధవారం టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్,

>>2



**'రానా'కు మళ్లీ ఇడి నోటీసులు**

**బెట్టింగ్ యాప్‌ల కేసు**

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన బెట్టింగ్ యాప్‌ల కేసులకు సంబంధించి తెలుగు రాష్ట్రాల్లో నమోదైన కేసులను విచారిస్తున్న కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్(ఈడీ) హైదరాబాద్ విభాగం టాలీవుడ్ నటుడు రానాకు మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇంతకు ముందు ఈడీ ఇచ్చిన నోటీసుల ప్రకారం రానా బుధవారం విచారణకు హాజరు కావాల్సి వుండగా

>>2

# ఆర్టీసీకి 'మహాలక్ష్మి' లాభాలు

**ఇప్పటి దాకా రూ. 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి: డి.సిఎం భట్టి**

**మహిళలు ఆదా చేసిన రూ. 6680 కోట్ల చెక్కు ఆర్టీసీకి అందజేత**

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** తెలంగాణలోని మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం మహాలక్ష్మి పథకం తెచ్చిందని ఈమహాలక్ష్మీ పథకం ద్వారా ఆర్టీసి లవాభాల్లో వెళ్తుందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈమేరకు బుధవారం హైదరాబాద్‌లోని ఎంజీబీఎస్ బస్టాండ్ ప్రాంగణంలో మహాలక్ష్మిమహిళల 200 కోట్ల ప్రయాణ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకుంటున్న మహిళలను, ఈ స్కీమ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తోన్న ఆర్టీసీ సిబ్బందిని వారు సన్మానించారు. 200 కోట్ల ప్రయాణాల ద్వారా మహిళలు ఆదా చేసుకున్న రూ.6680 కోట్ల చెక్‌ను ప్రభుత్వం తరపున ఆర్టీసీ ఉన్నతాధికారులకు అందజేశారు. ఈసందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకానికి సంబంధించిన జీరో టికెట్ల రియంబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆర్టీసీకి చెల్లిస్తోందన్నారు. ఈ పథకం ద్వారా ఆర్టీసీ ఆర్థికంగా బలోపేతమవుతోందని తమప్రభుత్వం అధికారంలోకి వచ్చాక2400 కొత్త బస్సులను సంస్థ కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలుకు టీజీఎస్ ఆర్టీసీ కసరత్తు చేస్తోందన్నారు. సంస్థలో ఇప్పటికే 11 శాతం ఎలక్ట్రిక్ బస్సులున్నాయని ఉచిత ప్రయాణమే కాదు.. బస్సులకు మహిళలను తమ ప్రభుత్వం యజమానులను చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.20 వేల కోట్లతో రోడ్ల మరమ్మత్తులు, అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని, దాని ద్వారా ప్రజా రవాణా వ్యవస్థ మరింతగా ప్రజలకు చేరువ అవుతుందని అన్నారు. ఆర్టీసీకి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకాన్ని

>>2



హైదరాబాద్ ఎమ్జీబిఎస్‌లో నిర్వహించిన కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న డి.సిఎం భట్టి, మంత్రులు కోమటిరెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు

స్థానిక ఎన్నికలకు

## వేగంగా అడుగులు

**కలెక్టర్లకు ఇసి కీలక ఆదేశాలు**

**హైదరాబాద్,జులై 23,ప్రభాతవార్త:** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్రఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికలు పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో కలెక్టర్లకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా స్థాయి ప్రణాళికలు, బ్యాలెట్ పెట్టెలు, సిబ్బంది వివరాలు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై సూచనలు ఇచ్చింది. కొత్త పంచాయతీలకు ఓటర్ల జాబితా తయారీ ప్రారంభమైంది. త్వరలోనే నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం వేగంగా అడుగులు వేస్తోంది. హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా సెప్టెంబర్ 30, 2025 నాటికి ఎన్నికల ప్రక్రియ మొత్తాన్ని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను కీలక ఆదేశాలు జారీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సమగ్ర జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని ఈసీ కలెక్టర్లను ఆదేశించింది. ముఖ్యంగా బ్యాలెట్ పెట్టెలు, పోలింగ్ సిబ్బంది, ఇతర వనరుల గురించిన సమాచారాన్ని నిర్ణీత నమూనాలో పంపాలని సూచించింది. ఎన్నికలను ఎన్నిదశల్లో నిర్వహించాలనేదానిపై తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలని కూడా కోరింది. ఒక మండలంలోని అన్ని పంచాయతీల ఎన్నికలు ఒకే దశలో ఉండేలా ప్రణాళికలు

>>2



బుధవారం సిఐఐ, ఫిక్కీ, ఎఫ్ టిసిసిఐ, ఎలీప్ తదితర పారిశ్రామిక ప్రతినిధులతో భేటీ అయిన మంత్రి శ్రీధర్‌బాబు

రూ. 3 లక్షల కోట్లపైగా

# పెట్టుబడులు రాక

**పారిశ్రామికాభివృద్ధిలో పరిశ్రమలకు భాగస్వామ్యం: మంత్రి శ్రీధర్ బాబు**

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణకు కొత్త పరిశ్రమలు రావాలి, ఇక్కడి యువతకు ఉపాధి దక్కాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం సచివాలయంలో సిఐఐ, ఫిక్కీ, ఎఫ్ టిసిసిఐ, ఎలీప్, టిఫ్, టాప్మా, టిఎస్ టిఎంఎ తదితర పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తెలంగాణ పురోగతిలో భాగస్వామ్యమవుతున్న పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. చట్టాలు, నిబంధనల పేరిట వారిని ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశం మాకు లేదన్నారు. రాష్ట్రంలోని ప్రతి

>>2

**కుండపోత వర్షంతో పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు**

**తాలిపేరు 15 గేట్లు.. శ్రీశైలం 2 గేట్లు ఎత్తివేత**

**మూసీనదికి వరదలు**

**ములుగులో అత్యధికంగా 21.4 సెం.మీ వర్షం**

**కుమురంభీమ్ జిల్లా బెజ్జూరులో 20.14 సెం.మీ**

**భద్రాద్రి జిల్లా మణుగూరులో భారీ వర్షపాతం**

**అర్బన్‌ఫ్లడ్స్‌తో ఐదురోజులుగా హైదరాబాద్ అతలాకుతలం**

# నదులన్నీ నిండుకుండలే



బుధవారం తాలిపేరు 15 గేట్లు తెరిచి నీటిని కిందికి వదిలిన దృశ్యం

**హైదరాబాద్,జూలై23,ప్రభాతవార్త:** తెలంగాణ వ్యాప్తంగా తూర్పు, పశ్చిమ ద్రోణి ప్రభావంతో భారీ నుంచి అతిభారీ బుధవారం వర్షాలు కురిశాయి. కృష్ణానదిపై శ్రీశైలం ప్రాజెక్టు రెండు రేడియల్ క్రస్ట్‌గేట్లు, గోదావరి బేసినల్‌లో తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టు 15గేట్లు ఎత్తి దిగువకు నీరువదులుతున్నారు. కరీంనగర్‌లో ఇళ్ళలోకి నీళ్ళునీరు చేరడంతో ప్రజలు తీవ్ర అవస్తలు పడ్డారు. అర్బన్‌ఫ్లడింగ్‌తో హైదరాబాద్, కరీంనగర్ ప్రజలు అతలాకుతలమైనారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం శివారులో ఉన్న భీమునిపాదం నీరు జాలువారుతూ చూపరులను కనువిందు చేస్తోంది. జిల్లాలో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. ములుగు జిల్లాలోని బొగత జలపాతం పొంగిపొర్లుతూ జలకళ సంతరించుకుంది. ములుగు జిల్లా వెంకటాపురంలో కుండపోత వర్షం కురిసింది. ములుగు జిల్లా వెంకటాపురం 21.4 సెం.మి, అత్యధిక అతి భారీ వర్షాపాతం నమోదైంది. కుమురంభీమ్ బెజ్జూరులో20.14 సెంమి, ములుగు మంగపేట లో 11.9సెంమి అతి భారీ వర్షం కురిసింది. ఏటూరు నాగారంలో 10.53 సెం.మి వెంకటాపురం మండలం ఎలుబాకలో 10సెం.మి భారీ వర్షం కురిసింది. వాజేడు8.5సెం.మి, భద్రాద్రికొత్తగూడెం మణుగూర్‌లో, కొమురంభీం పెంచికల్‌పేటలో 7సెం.మి అత్యధిక వర్షం కురిసింది. ముఖ్యంగా ఉత్తర, మధ్య తెలంగాణ జిల్లాల్లో

>>2



ప్రయాగ్రాజ్‌లో గంగా, యమునా నదులకు వరద నీరు తగ్గుముఖం పట్టడంతో బుధవారం బడే హనుమాన్ ఆలయాన్ని శుభ్రం చేస్తున్న దృశ్యం

# పార్లమెంటులో చర్చ

>> తుడిచిపెట్టుకుపోయాయి. ఆపరేషన్ సిందూర్‌పై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించాలని మొదటి నుంచి ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. మోడీ బుధవారం నాలుగు రోజుల విదేశీ పర్యటనకు వెళ్లారు. అయితే ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని భారత్ చెబుతూనే ఉంది. ఇలాంటి తరుణంలో భారత పార్లమెంట్‌లో ఆ అంశాలపై చర్చ జరిగితే అది ప్రపంచం దృష్టిని కూడా ఆకరిస్తుందని ఓ బీజేపీ నాయకుడు అన్నారు. ఉగ్రవాదంపై భారత ప్రభుత్వ దృఢ ప్రతిస్పందనను తెలియజేయడానికి, అలాగే అనేక అంశాలపై తన వైఖరిని తెలియజేయడానికి ప్రధాని మోడీ ఈ సందర్భాన్ని ఉపయోగించుకోవచ్చని సదరు బీజేపీ నేత అభిప్రాయపడ్డారు. అయితే మోదీ కచ్చితంగా మాట్లాడతారా, లేదా అనే అంశంపై ఆయన కూడా ఎలాంటి స్పష్టత ఇవ్వలేదు. రాజ్యసభ బీఏసీ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ డిప్యూటీ లీడర్ ప్రమోద్ తివారీ, చర్చ సమయంలో ప్రధాని మోదీ కచ్చితంగా హాజరు కావాలని తాము డిమాండ్ చేసినట్లు తెలిపారు. జగదీప్ ధన్‌ఖడ్ ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేసిన తర్వాత జరిగిన రాజ్యసభ తొలి బీఏసీ సమావేశంకావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది.

# బిసి కోటాతోనే ఎన్నికలకు..

>> చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు. ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తు న్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్‌లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు. రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని సీఎం గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజయ్ ముస్లింలను సాకుగా చూపుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని, బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం సవాల్ విసిరారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని.. ఇక ముందు కూడా అమలు చేస్తామని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని, దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందమని ప్రకటించారని, తెలంగాణలో ఇదో కొత్త పరిణా మమని అన్నారు. సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రి వర్గంలో చర్చించి శాసనసభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని, కులగణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని, కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు.

**ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి**

ఉప రాష్ట్రపతి జగ్ దీప్ ధన్‌ఖడ్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండా ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్ర మంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీజేపీ బీసీలకు అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు. దత్తాత్రేయ గవర్నర్ పదవీ కాలం కూడా ముగిసిపోయిందన్నారు. బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనను అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఒప్రశ్నకు సమాధానంచెప్పారు. మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కర వేణుగోపాల రావు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రామసహాయం రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యుల ఫోన్లే ట్యాప్ చేశారు..

>> నిజానికి ఫోన్ ట్యాపింగ్‌పై తొలుత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చట్టవిరుద్ధం కాదని, దానికంటూ ఓ పద్ధతి ఉంటుందన్నారు. లీగల్‌గా పర్మిషన్ తీసుకుని చేయాల్సి ఉంటుందన్నారు. నా ఫోన్ ట్యాప్ అయిందని అనుకోవడం లేదని.. దానిపై ఇంతవరకు నోటీసులు రాలేదన్నారు. ఒకవేళ నోటీసులు వస్తే విచారణకు వెళ్తానని స్పష్టం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను తాకట్టు పెట్టలేదని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కవిత పంచాయతీ ఆస్తులు, అధికారానికి సంబంధించిందని ఓ ప్రశ్నకు సమాధానంగా అన్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై స్పీకర్‌ను సుప్రీంకోర్టు అడ్వైజ్ మాత్రమే చేయవచ్చని, ఆర్డర్ ఇవ్వలేరని గుర్తు చేశారు. రిజర్వేషన్ల విషయంలో ఏ సమస్య వచ్చినా....స్థానిక ఎన్నికలు ఆగవు, ఈ విషయంలో మా రాజకీయ వ్యూహం మాకుందన్నారు.

# 'రానా'కు మళ్లీ ఇడి నోటీసులు

>> ముందుగా నిర్ణయిం చిన షూటింగ్‌ల వల్ల గడువు కావాలని ఆయన కోరారు. ఈ మేరకు ఈడీ అధికారులకు ఆయన సమాచారం అందించారు. అయితే ఈడీ అధికారు లు దీనికి ప్రతిస్పందిస్తూ బుధవారం నాడు రానాకు మళ్లీ నోటీసులు జారీ చేశారు. వచ్చే నెల 11వ తేదీన హైదరాబాద్‌లోని ఈడీ కార్యాలయానికి కచ్చితంగా విచారణకు హాజరు కావాలని అందులో కోరారు.

# రాహుల్, ఖర్గేతో నేడు కాంగ్రెస్ నేతల భేటీ

>> కొండ సురేఖ, వాకాటి శ్రీహరిలు ఢిల్లీకి వెళ్ళారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లతో సమావేశం కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు సమావేశం కానున్నారు.

## వారం - వర్జ్యం

24-07-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆషాఢ మాసం, దక్షిణాయనం
గ్రీష్మ ఋతువు
అమావాస్య రా. 12.43
పునర్వసు సా. 4.47
వర్జ్యం : రా. 12.33-2.06
దు.ఉ. 10.05-10.57, 2)మ. 3.16-సా. 4.08
రాహుకాలం - మ. 1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామి సలహాతో ముందుకు సాగుతారు. సంతానం సాంకేతిక విద్యావకాశాలు పొందుతారు.

**వృషభం :** అనుకొని అవకాశాలు లభిస్తాయి. వీటిని సద్వినియోగం చేసుకోండి. సంగీత, సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఏర్పడిన తగాదాలు పరిష్కరించు కొంటారు. ఆరోగ్యసమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** బంధువుల నుండి శుభ వార్తలు అందుకొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త రుణాల వేట సాగిస్తారు.

**కన్య :** ముఖ్యమైన కార్యక్రమాలలో జాప్యం జరిగినా సన్నిహితుల సాయంతో పూర్తి చేస్తారు.

**తుల :** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతానమునకు నూతన విద్యావకాశాలు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కోపతాపాలకు దూరంగా ఉండండి.

**ధనుస్సు:** పారిశ్రామిక, రాజకీయ వర్గాల వారు అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. గృహనిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలలో క్రమేపి అభివృద్ధి సాధిస్తారు. అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి.

**కుంభం:** ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి. ఆస్తి విషయాలలో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. దూరప్రాంతాల నుండి వచ్చిన వార్తవల్ల కొంత ఊరట చెందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# రేసులో ఆరుగురు!

>> ప్రేమ్ కుమార్ వ్యాఖ్యానించారు. నితీశ్ ఉప రాష్ట్రపతి అయితే దాన్ని బీహార్ అదృష్టంగా భావిస్తామని రాష్ట్రానికి చెందిన బిజెపి ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ బచౌల్ అన్నారు. అయితే ఈ ఆఫర్ నితీష్ అంగీకరించే అవకాశాలు చాలా తక్కువే. జెడియు నేతలు సైతం నితీశ్ రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటారని తేల్చిచెబుతున్నారు. ఈసారి బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ పార్టీ నేతను సీఎం చేయాలనే లక్ష్యంతో బిజెపి ఉందని ఆ పార్టీకి చెందిన కీలక నాయకులు బహిరంగంగానే అంటున్నారు. నీతీష్ రాష్ట్ర రాజకీయాల్లో ఉండగా బిజెపి అభ్యర్థి సీఎం కావడం అసాధ్యం. అందుకే నీతీశ్‌ను ఒప్పించేందుకు బిజెపి వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందుకోసం నీతీశ్‌ను ఉపరాష్ట్రపతి చేసి, అతని కుమారుడు నిశాంత్ కుమార్‌ను డిప్యూటీ సీఎం చేసే అవకాశాలూ లేకపోలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బీహార్‌లోని బిసి, ఇబిసి వర్గాల ఓటర్లు ఎన్‌డీఏ కూటమి వైపు నిలవడానికి ప్రధాన కారకుడు నీతీశ్ కుమార్ అని, ఎన్నికల ముంగిట ఆయన్ను బలవంతంగా దూరం చేసుకోవడానికి ఎన్డీయే కూటమి అస్సలు సాహసించదని ఇంకొందరు పరిశీలకులు తెలిపారు. నీతీశ్ ఒక్కసారిగా బీహార్ రాజకీయాలకు దూరమైతే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఈబీసీ వర్గాలన్నీ లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌ల వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉంటాయన్నారు. అలా జరగాలని బిజెపి కోరుకోదు. అందుకే నీతీశ్ కుమారుడి రాజకీయ భవిష్యత్‌కు సంపూర్ణ హామీ, ఆయన్ను సెంటిమెంట్‌తో ఒప్పించేందుకు బిజెపి పెద్దలు ప్రయత్నించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. అయితే ఈ ప్రతిపాదనకు నీతీశ్ ఏమేరకు ఒప్పుకుంటారనేది అనుమానమే. నీతీశ్ కుమార్ పార్టీ అయిన జెడియు నుంచి ఎంపీ, ప్రస్తుతం రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. జేడీయూ రాజ్యసభఎంపీ కావడం ఈయనకు పెద్ద అడ్వాంటేజీ. ప్రధానమంత్రి నరేంద్రమోడీకి హరివంశ్ నారాయణ్ సింగ్ అత్యంత సన్నిహితంగా ఉంటారు. 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత నీతీశ్ కుమార్ ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి హరివంశ్ నారాయణ్ సింగ్ ప్రధాని మోదీ చాలా దగ్గరగా ఉంటున్నారు. నీతీశ్ తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన తర్వాత కూడా నీతీశ్‌తో కానీ, జేడీయూ పార్టీతో ఆయనకు మంచి సంబంధాలు లేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో హరివంశ్ నారాయణ్ సింగ్‌ను ఎంపిక చేయడం ద్వారా జేడీయూ అభ్యర్థిని ఎంపిక చేసినట్లు అవుతుంది, అలాగే, అతను బీహార్ కాబట్టి అది కూడా ఒక ప్లస్ పాయింట్ అవుతుంది. అన్నింటికి మించి ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడు కావడం బిజెపికి మరింత కలిసొచ్చే అంశం. కేంద్ర ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న పలువురు గవర్నర్ల పేర్లను కూడా ఉపరాష్ట్రపతి పోస్టుకు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ కేటగిరి నుంచి ప్రముఖంగా వినిపిస్తున్న పేరు ఆరిఫ్ మహ్మద్ ఖాన్. ఈయన ప్రస్తుతం బీహార్ గవర్నర్‌గా ఉన్నారు. అంతకుముందు కేరళలో ఐదేళ్ల పాటు గవర్నర్‌గా సేవలు అందించారు. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన స్కాలర్‌గా ఆరిఫ్‌కు బిజెపి లో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఈయనను ఉప రాష్ట్రపతి చేస్తే, ముస్లిం ఓటర్లు పెద్దసంఖ్యలో ఉన్న బీహార్‌లో కలిసొస్తుందనే అంచనాతో ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఉన్నారట. ఆరిఫ్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశమిస్తే, దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లోనూ తమకు కలిసొస్తుందని బిజెపి భావిస్తోందట. గతంలో అబ్దుల్ కలామ్‌ను రాష్ట్రపతిగా చేసిన ట్రాక్ రికార్డు బిజెపి కి ఉంది. అలాగే, ఆర్‌జేడీ అధినేత లాలూతో ఆరిఫ్‌కు సాన్నిహిత్యం ఉంది. అందుకే 2024లో బీహార్ గవర్నర్ కాగానే, తొలుత పట్నాలోని లాలూ ప్రసాద్ యాదవ్ నివాసానికి ఆయన వెళ్లారు. ఒకవేళ ఆరిఫ్ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డీఏ కూటమి ప్రతిపాదిస్తే, ఆర్‌జేడీ కూడా మద్దతిచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఆరిఫ్ బీజేపీలో ఉన్నందున, బిజెపి మద్దతు ఎలాగూ ఉంటుంది. ఇటీవలే ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించింది. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ఆప్‌కు ఏర్పడిన వివాదం కూడా బిజెపి గెలుపునకు, ఆప్ ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఆప్ సర్కారు తీసుకున్న అనేక నిర్ణయాలను తన విచక్షణాధికారాలతో లెఫ్టినెంట్ గవర్నర్ తోసిపుచ్చిన సందర్భాలు ఉన్నాయి. నిధుల వినియోగం విషయంలో ఆప్ సర్కార్‌ను చాలా కట్టడి చేశారన్న వార్తలు అప్పట్లో వచ్చాయి. ఆప్ విషయంలో దూకుడు వెళ్లిన వీకే సక్సేనా కేంద్ర సర్కారు, ముఖ్యంగా ప్రధాని మోదీ దృష్టిలో పడ్డారు. అందుకే ఉపరాష్ట్రపతి పదవికి సక్సేనా పేరును పరిశీలిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. ఆగస్టు 6తో ముగియ ఆర్టికల్ 370 రద్దు అయిన ఏడాది తర్వాత జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా మనోజ్ సిన్హా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగియనుంది. అందుకే మనోజ్ సిన్హా పేరును ఉపరాష్ట్రపతి పదవికి పరిశీలిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈయన గతంలో బిజెపి జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించారు. ప్రధాని మోదీ తొలి కేంద్ర కేబినెట్‌లో కేంద్ర సహాయమంత్రిగానూ సేవలను అందించారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో బీజేపీ అనూహ్య నిర్ణయాన్ని తీసుకునే అవకాశాలూ లేకపోలేదు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన సీనియర్ నేత శశిథరూర్ పేరును ఈ పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిశీలించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. గతఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశిథరూర్, త్వరలోనే బిజెపిలో చేరుతారనే ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. ఈ మధ్య కాలంలో బీజేపీ నాయకులు థరూర్‌కు మద్దతుగా మాట్లాడుతుండగా, కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కొన్ని నెలల క్రితం కేరళలో జరిగిన ఒక బహిరంగ సభా వేదికపై, కేవలం థరూర్‌తో ప్రధాని మోదీ కరచాలనం చేశారు. అప్యాయంగా పలకరించారు. ఈవివరాలతో ట్వీట్ సైతం చేశారు. ప్రపంచ దేశాల్లో పర్యటించి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించేందుకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష ఎంపీలతో కమిటీలను ఏర్పాటు చేసింది. వీటిలో ఒక కమిటీకి నేతృత్వం వహించే అవకాశాన్ని శశి థరూర్‌కు ప్రధాని మోదీ కల్పించారు. లోక్‌సభలో స్పీకర్ అధికార పార్టీకి చెందినవారు ఉంటే, డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్షాల నుంచి ఉండటం ఆనవాయితీ. అయితే మోదీ సర్కారు లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్‌ను నియమించకుండా ఇప్పటికే అపవాదును మూటగట్టుకుంది. ఆ అపవాదును తొలగించేందుకు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన థరూర్‌ను వైస్ ప్రెసిడెంట్ చేసినా చేయొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి.



బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా బుధవారం పార్లమెంట్ హౌస్‌లో ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్, కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే తదితరులు

# నదులన్నీ నిండుకుండలే

>> భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిశాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో కురిసిన 4.76సెం.మి ఓమాదిరి వర్షంకు నగరం మొత్తం జలమయమైంది. ఉత్తర, ఈశాన్య తెలంగాణ ప్రాంతాల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. ఈ నేపథ్యంలో గోదావరి నదిలో నీటిమట్టం మరింత పెరుగుతోందంది. నదిలో నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతోందని వివరించింది. దీంతో నదీ పరివాహక ప్రాంతాలతోపాటు లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షి త ప్రాంతాలకు తరలించేందుకు ప్రభుత్వం ఇప్పటికే చర్యలు చేపట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని తాలిపేరు మధ్యతరహా ప్రాజెక్టుకు భారీగా వరద రావడంతో ప్రాజెక్టు 15 గేట్లు ఎత్తి 28వేల క్యూసెక్కుల వరద నీటిని దిగువ గోదావరికి విడుదల చేస్తున్నారు. ఎగువ ఛత్తీస్‌గఢ్ పాటు తెలంగాణాలో కురుస్తున్న వర్షాలకు భారీగా వరద పోటెత్తింది. తాలిపేరుతో పాటు చింత వాగు, పగిడి వాగు, రోటెంత వాగు, రాళ్ల వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో జలాశయానికి ఒక్కసారిగా వరద నీరు వచ్చి చేరింది. తాలిపేరు ప్రాజెక్టు నుంచి వరద పరవళ్లు తొక్కుతూ ఉండటంతో దిగువ తేగడ వద్ద లో లెవల్ చప్టా నీటమునిగింది. ఈతరాగు వరద రోడ్డుపైకి చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు రామచంద్రాపురం, బత్తినపల్లి, బట్టి గూడెం తదితర గ్రామాల్లో వాగులు పొంగుతున్నాయి. హైదరాబాద్ జంట జలాశయాలకు నీరు అందించే మూసీ, ఈసీ నదుల్లో వరద ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఇప్పటికే జంట జలాశయాల్లో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకుంది. ఈ నేపథ్యంలో నీటిని దిగువ ప్రాంతా వదిలే అవకాశం ఉందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. జలాశయాల దిగువ ప్రాంతాలలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వారు సూచిస్తున్నారు. పరివాహక ప్రాంతాల నుంచి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహంకొనసాగుతోంది. జలాశయం రెండు రేడియల్ క్రస్ట్ గేట్లను 10 అడుగుల పైకెత్తి స్పిల్వే ద్వారా 55,048 క్యూసెక్కులనీరు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి చేస్తూ 66,948 క్యూసెక్కులను అదనంగా నాగార్జున సాగర్ కు విడుదల చేస్తున్నారు. ఎగువ పరివాహక ప్రాంతాలైన జూరాల నుంచి 39,168, సుంకేసుల జలాశయం నుంచి 36,975 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. శ్రీశైలం జలాశయం నీటిమట్టం 883.80 అడుగుల ఎత్తులో 208.72 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ములుగుజిల్లాలో భారీవర్షానికి రాళ్లవాగు వంతెన తాత్కాలిక దారికి కోత పడింది. వెంకటాపురంభద్రాచలం ప్రధాన మార్గంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వెంకటాపురంలోని బీసీ బాలుర వసతిగృహాన్ని వరద చుట్టుముట్టింది. దీంతో విద్యార్థులు బయటకు రాకుండా హాస్టల్‌లోనే ఉన్నారు. మంగపేట మండలం మల్లూరు అత్తచెరువు తూము లీకైంది. భారీ వర్షాలకు ఇక్కడి రమణక్క పేటలో ఇల్లు కూలింది. తూము లీకవ్వడంతో మల్లూరు గ్రామంలోకి వరదనీరు చేరింది. ఏటూరునాగారంలో మంగళవారం రాత్రి నుంచి ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. ఇక్కడి వాగులు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు చేరింది. హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా కూకట్‌పల్లి, అమీర్‌పేట, పంజాగుట్ట, ప్యారడైజ్, ప్యాట్నీ, సికింద్రాబాద్, కోఠి, లక్డీకాపూల్ తదితర ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ కారణంగా ఎక్కడికక్కడ వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఈ ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడడంతో.. వాహనదారులు మరో మార్గం ద్వారా గమ్య స్థానాలు చేరుకుంటున్నారు. ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతోపలు మార్గాల్లో అంబులెన్స్‌లు సైతం చిక్కుకు పోయాయి. ఈ నేపథ్యంలో రోగులతోపాటు వారి కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఆదిలాబాద్, కుమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో రాబోయే కొద్ది గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావర్ణశాఖ ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట, హనుమకొండ, వరంగల్ జనగామ, మహబూబాబాద్, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది. హైదరాబాద్ పాటు మిగతా జిల్లాల్లో ఆకాశం మేఘావృతమై ఉండడంతో పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు, అప్పుడప్పుడు జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

# రూ. 3 లక్షల కోట్లుపైగా పెట్టుబడులు రాక

>> పరిశ్రమను కాపాడుకుంటామని, ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఎంఎస్ఎంఈ రంగానికి అండగా ఉంటామన్నారు. అదేవిధంగా కార్మికుల ప్రయోజనాలను కాపాడుతామని వివరించారు. గత ప్రభుత్వం మాదిరిగా ఏకపక్షంగా వ్యవహరించమని, మాది అందరిని కలుపుకుని పోయే ప్రభుత్వం అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం అందరి సలహాలు, సూచనలు స్వీకరిస్తామన్నారు. వాటిని ఆచరణలో పెడతామని, పారిశ్రామికాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ ప్రయాణంలో పరిశ్రమలను భాగస్వామ్యం చేయాలని నిర్ణయించామని తెలిపారు. అందుకే పలు పారిశ్రామిక సంఘాల ప్రతినిధులతో సమావేశమై రాబోయే రోజుల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై మేధో మథనం చేశామని పేర్కొన్నారు. పారిశ్రామికాభివృద్ధిలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా మారిందన్నారు. యేడాదిన్నర వ్యవధిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రానికి కొత్తగా రూ.3 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను తీసుకొచ్చామన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ మినమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ ఛైర్మన్ బి.జనక్ ప్రసాద్, ఐటి, పరిశ్రమల శాఖ స్పెషల్ సిఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీకి 'మహాలక్ష్మి' లాభాలు

>> విజయవంతంగా అమలు చేస్తోన్న ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. మహిళల దైనందిన జీవితంలో మహాలక్ష్మి పథకం భాగమైందని మహిళలు 200 కోట్ల ప్రయాణాలు చేసిన సందర్భంగా రాష్ట్రంలోని 97 డిపోలు, 324 బస్ స్టేషన్లలో ఘనంగా వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలుతో పాటు నియామకాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ప్రయాణికులకు మెరుగైన రవాణా సదుపాయం, ఉద్యోగుల సంక్షేమానికి టీజీఎస్‌ఆర్టీసీ ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రతి గ్రామం నుంచి మండలానికి, మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి కొత్త రహదారుల నిర్మాణాన్ని త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకాన్ని ప్రస్తుతం 7913 బస్సుల్లో అమలు చేస్తున్నామని, ఆయా బస్సుల్లో ప్రతి రోజు సగటున 35 లక్షల మంది మహిళలు రాకపోకలు సాగిస్తున్నారని తెలిపారు. ఈ పథక అమలుకు ముందు ఆక్యుపెన్సీ రేషియో(ఓఆర్) 69 ఉండగా.. ప్రస్తుతం అది 97 శాతానికి పెరిగిందని తెలిపారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన, ఆర్టీసీ ఈడీలు మునిశేఖర్, ఖుష్రోషా ఖాన్, రాజశేఖర్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, ఇతర హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# ఎన్నికలకు వేగంగా అడుగులు

>> రూపొందించాలని నిర్దేశించింది. రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన మరో ఉత్తర్వులో.. నగరపాలక సంస్థలు, పురపాలక సంఘాల్లో పలు గ్రామాలు విలీనమైనందున, కొత్తగా పోలింగ్ కేంద్రాలను రూపొందించి తమకు సమాచారం ఇవ్వాలని, ఇది ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించడానికి అవసరమని పేర్కొంది. ఇదిలా ఉండగా, కొత్త పంచాయతీలు, వార్డుల ఏర్పాటు నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆదేశాలకు అనుగుణంగా పంచాయతీల వారీగా ఓటర్ల నూతన జాబితా తయారీ ప్రారంభమైంది. శాసనసభ నియోజకవర్గాల వారీగా ఓటర్ల జాబితాను పోలుస్తూ, వార్డులు, గ్రామాల్లో ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితాను పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో నమోదు చేయడం ప్రారంభించారు.

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై హైకోర్టు పలుమార్లు ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికలను సకాలంలో నిర్వహించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేసింది. ఈ హైకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల సన్నాహాలను వేగవంతం చేసింది. అదే సమయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ బిల్లులు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉండగా.. ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ ఆర్డినెన్స్ గవర్నర్ వద్దకు చేరగా.. దానిపై న్యాయ సలహా కోరారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యే అవకాశం ఉంది

**బ్యాలెట్ పేపర్లపై నోటా**

ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులెవరూ నచ్చకపోతే ఓటర్లు నోటాకు ఓటు వేసే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఇప్పటివరకు ఈవీఎంలలో మాత్రమే ఉన్న ఈ సదుపాయం ఇకపై బ్యాలెట్ పేపర్లలోనూ అందుబాటులోకి రానుంది. త్వరలో తెలంగాణలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బ్యాలెట్ పత్రాలపై నోటాను ముద్రించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బ్యాలెట్ ద్వారా నిర్వహిస్తుండగా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల్లో మనకు ఎవరూ నచ్చకపోతే.. నోటాకు ఓటు వేసే అవకాశం ఉంది. అయితే ఇప్పటి వరకు ఈవీఎంలలో మాత్రమే నోటాకు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు.

కానీ ఇకపై బ్యాలెట్ పేపర్ల మీద కూడా నోటాను ముద్రించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. త్వరలోనే తెలంగాణలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికల నుంచే బ్యాలెట్ పత్రాల్లో నోటా అందుబాటులోకి రానుంది. ఈమేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం నిర్వహించబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను బ్యాలెట్ ద్వారానే నిర్వహిస్తుండగా.. దీనిలో నోటాను ముద్రించేలా ఎన్నికలు సంఘం ఆదేశాలు జారీ చేసింది.

## జూరాల 4గేట్ల ద్వారా నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త:** జూరాల డ్యామ్‌కు వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతున్నది. జలాశయానికి 67,000క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల పూర్తి సామర్థ్యం 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 5.681టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 36,706 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 28,792క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. అదేవిధంగా బీమా లిప్టు -1కు 650 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, నెట్టెంపాడుకు 750, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడమ కాలువకు 1250 క్యూసెక్కులు, కుడి కాలువకు 645 క్యూసె క్కులు, సమాంతర కాలువకు 300 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 69,221క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
OA No. 359 OF 2025
BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
Vs
M/s. Legend Power Solutions ....Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. M/s. Legend Power Solutions
Represented by its Proprietor,
Mr. Nakka Chandraiah, H.No.6-3-905/A/1/2,
Plot No.4, 1st Floor, Kavitha Nivas, Near Yashoda Hospitals, Somajiguda, Hyderabad-500082.
2. Mr.Nakka Chandraiah, Proprietor of
M/s. Legend Power Solutions, S/o.Mr Nakka Muthaiah, 1-12-495 Part/1288, Mallikarjuna Nagar, Beside Amma Shabari Garden, Parvthapur, Hyderabad-500096. ....DEFENDANTS
Please take the summons in the above O.A.No. 359 OF 2025 filed by the Applicant for Recovery of Rs. 28,85,570.73/- (Rupees Twenty Eight Lakhs Eighty Five Thousand Five Hundred Seventy And Seventy Three Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Newspaper and posted the matter on 20/08/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 20/08/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this 16th day of July, 2025.
(By order of the Tribunal)
Sd/- Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayindia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

టెండర్ నం. GTL-EM-10-2025-26
తేది : 23.07.2025
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం: GTL-EM-10-2025-26. పనిపేరు: గుంతకల్ డివిజన్-RU-GDR సెక్షన్-ఏర్పేడు & రాచగున్నేరి స్టేషన్లు-కొత్త ఎలక్ట్రానిక్ ఇంటర్‌లాకింగ్ ఏర్పాటు-విద్యుత్ ఏర్పాట్లు. సుమారు విలువ (రూ) : 45,98,757.54/-.
ముగింపు తేదీ మరియు సమయం : 14.08.2025, 15.00గం. వద్ద.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులచే, ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
గమనిక : పాల్గొనడానికి/బిడ్ ఈ ఇ-టెండర్‌కు టెండర్‌దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి వుండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ నిర్వహణ, గుంతకల్

టెండర్ నం. GTL-EM-22-2025-26
తేది : 22.07.2025
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం: GTL-EM-22-2025-26. పనిపేరు: గుంతకల్ డివిజన్-కడప స్టేషన్ నం.1 ప్లాట్ ఫారం వద్ద 5 ఏళ్ళకు 1నం. విద్యుత్‌తో పని చేసే పాసింజర్ లిఫ్ట్ కొరకు సమగ్ర నిర్వహణ కాంట్రాక్ట్. సుమారు విలువ (రూ) : 7,44,866.61/-.
ముగింపు తేదీ మరియు సమయం : 14.08.2025, 15.00గం. వద్ద.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండర్‌దారులచే, ఉచితంగా http://www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
గమనిక : పాల్గొనడానికి/బిడ్ ఈ ఇ-టెండర్‌కు టెండర్‌దారుడు చెల్లుబాటైన DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి వుండవలెను.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ నిర్వహణ, గుంతకల్

టెండర్ ప్రకటన నం. G/E.29/Tr./ టెండర్ ప్రకటన/16/2025-26.
భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/ట్రాక్షన్/గుంతకల్ వారు క్రింది పనులకు ఇ-టెండర్‌లు కోరుతున్నారు.
టెండర్ నం: GTL-TRD-29-e TN-34-2025-26. పనిపేరు: SW-I:- గుంతకల్ డివిజన్-HX-KNLP సెక్షన్‌లో మల్టీపుల్ స్పైసెస్‌తో పాటినేడ్ కాటినరీ వైర్ యొక్క రీప్లేస్‌మెంట్. SW-II: గుంతకల్ డివిజన్: GTL డివిజన్‌లోని SP/SSP/TSS స్టేషన్‌ల వద్ద బహిరంగ భద్రతా పనులు. సుమారు విలువ (రూ) : 1,13,89,289/-. బయానా (రూ): 2,07,000/-.
టెండర్ ముగింపు తేదీ మరియు సమయం : 14.08.2025, 15.00గం. వద్ద.
గమనిక :
1. టెండర్‌దారులచే, ఉచితంగా www.ireps.gov.in నుండి టెండర్ డాక్యుమెంట్ డౌన్‌లోడెడ్ చేసుకొనవచ్చును.
టెండర్ బిడ్డింగ్ మరియు ఇతర వివరాలకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండర్ సవరణ ఏదైనా ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును.
సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, ట్రాక్షన్, గుంతకల్
A1097
తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


## ఫోన్ ట్యాపింగ్ కేసులో 28న బండి సంజయ్ వాంగ్మూలం

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి స ంజయ్ ఈ నెల 28వ తేదీన సిట్ అధికారులకు వాంగ్మూం ఇవ్వను న్నారు. ఈ మేరకు ఆయన సిట్ అధికారులకు బుధవారం నాడు సమాచారం అ ందించారు. ముందుగా నిర్ణయించిన దాని ప్రకారం గురువారం నాడు బండి సంజయ్ సిట్ అధికారులకు వాంగ్మూలం ఇవ్వాల్సి వుంది. అయితే పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా గురువారం నాడు రాలేనని, ఈ నెల 28వ తేదీన వస్తానని బండి సంజయ్ పోలీసులకు తెలిపారు. దీనికి సిట్ అధి కారులు సానుకూలంగా స్పందించారు. ఈ కేసులో ఇప్పటికే బిజెపి ఎంపిలు కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు ఈగల రాజేందర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు సిట్ అధికారులకు వాంగ్మూలం ఇవ్వడం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ విషయంలో నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావు పై బండి సంజయ్ తీవ్ర ఆరోపణలు చేయడం విదితమే. ఫోన్ ట్యాపింగ్‌కు ప్రభాకర్ రావు పూర్తి బాధ్యత వహించాలని ఆయన కోరారు. దీనిపై ఆ యన మొదటిసారి పోలీసులకు వాంగ్మూలం ఇవ్వనున్నారు.

## హైదరాబాద్‌లో మరో సైబర్ మోసం
## వృద్ధుడిని బెదిరించి రూ.35.74 లక్షల టోకరా

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో మరో భారీ సైబర్ మోసం వెలుగు చూసింది. నగరంలోని దోమల్‌గూడలో ఉంటున్న 79 ఏళ్ల విశ్రాంత అధికారికి బుధవారం ఉదయం గుర్తుతెలియని నేరగాళ్లు పోలీసు యూని ఫాంలో ఆన్‌లైన్‌లో ఫోన్‌చేసీ నీపై ముంబాయిలో మనీలాండరింగ్ కేసు నమోదయ్యిందని బెదిరించారు. ముంబాయిలోని కోలబా పోలీసుస్టేషన్ నుంచి మాట్లాడుతున్నామని వీడియో కాల్ చేశారు. ఈ కేసు నుంచి బయటపడాలంటే తాము చెప్పిన బ్యాంకు ఖాతాలకు వెంటనే 35.74 లక్షల రూపాయలు బదిలీ చేయాలని భయపెట్టారు. దీంతో ఆ వృద్ధుడు సైబర్ నేరగాళ్ల మాటలకు బెదిరిపోయి వారు కోరినంత నగదు వెంటనే బదిలీ చేశాడు. అనంతరం సైబర్ నేర గాళ్లు ఫోన్ కట్ చేయడంతో బాధితుడు తాను మోసపోయానని గ్రహించి వెం టనే సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై సైబర్ క్రైం పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేబట్టారు.

### హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్లకోసం

# రూ.6478 కోట్ల ప్రతిపాదనలు

**17 ఆర్ అండ్ బి సర్కిళ్లలో 373 రోడ్లు గుర్తింపు**

**5190 కి.మి నిడివితో రోడ్ల నిర్మాణంకు టెండర్ ప్రక్రియ**

**ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ రోడ్ల కోసం రూ.6478కోట్లు ప్రతిపాదనలు ఉత్తర్వలు వెలువడినాయని ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి నాణ్యమైన రోడ్డు,మండల కేంద్రం నుండి జిల్లా కేంద్రానికి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నామని, తెలంగాణ రాష్ట్రంలో ఎటు చూసినా ఇకనుండి మెరుగైన బీటీ రోడ్లు దర్శనమిస్తాయని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చెప్పారు. హైదరాబాద్‌లో ఆర్ అండ్‌బి అధికారులతో బుధవారం సమీక్షిస్తూ జివో ఆర్‌టి 318 ప్రకారం 17సర్కిల్స్‌లో 373 రోడ్లను అభివృద్ధి పరిచేందుకు ఇంజనీర్లు కార్యచరణ ప్రణాళికలు రూపొందించుకొని వేగం పెంచాలని సూచించారు. మంచి రోడ్లు అభివృద్ధికి చిహ్నాలుగా భావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటి మోడల్ లో పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణానికి పూనుకుందని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హ్యామ్ విధానంలో జిల్లాల వారీగా మొదటి ఫేజ్ లో 17 ప్యాకేజీల్లో 373 రోడ్లు, 5190.25 కిమీ, 6478.33 కోట్లతో టెండర్ ప్రక్రియ చేపట్టి పనులు మొదలు పెట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. హ్యామ్ విధానంలో చేపట్టాల్సిన రోడ్ల నిర్మాణానికి సంబంధించి పలు మార్లు ఫీల్డ్ విజిట్ చేసి ప్రభుత్వానికి పూర్తి స్థాయి సమగ్ర నివేదిక అందించిన ఆర్ అండ్ బి అధికారులను, మానిటరింగ్ చేసిన స్పెషల్ సిఎస్ వికాస్ రాజ్ ను మంత్రి అభినందించారు. సంక్షేమం తో పాటు అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని మరోమారు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు.

## టి-వాలెట్‌లో క్రెడిట్ కార్డు ద్వారా నగదు బదలీకి అవకాశం

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ అధికారిక డిజిటల్ వాలెట్ టి-వాలెట్ తాజాగా క్రెడిట్ కార్డు కలిగిన వినియోగదారులకు పెద్ద ఊరట కలిగించే విధంగా కొత్త సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొని వచ్చింది. ఇకపై వినియోగదారులు ఐఎంపిఎస్ (ఇమెడియేట్ పేమెంట్ సర్వీస్) ద్వారా తమ క్రెడిట్ కార్డు నుంచి నేరుగా టివాలెట్ ఖాతాల్లోకి నిధులు బదిలీ చేయొచ్చు. ఈ సందర్భంగా మంత్రి డి. శ్రీధర్ బాబు మాట్లాడుతూ క్రెడిట్ కార్డు ద్వారా టివాలెట్‌కు నిధులు బదిలీ చేయడం ద్వారా వినియోగదారులపై భారం తగ్గుతుందని అన్నారు. ఇది అందరికీ అందుబాటులో ఉండే డిజిటల్ సేవల దిశగా మరో ముందడుగు అని అన్నారు. ఈ పద్ధతిలో సేవా చార్జీలు 2 శాతానికి లోపే ఉండటం వినియోగదారులకు లాభదాయకం అని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం టి-వాలెట్ వార్షికంగా సుమారు రూ.4,400 కోట్ల విలువైన లావాదేవీలు నమోదు చేస్తుందని, గత యేడాది ఐఎంపిఎస్ ద్వారా రూ.3,366 కోట్ల విలువైన 50,47,149 లావాదేవీలు, అలాగే బిల్ చెల్లింపుల రూపంలో రూ.1,028 కోట్ల విలువైన 39,78,828 లావా దేవీలు జరిగాయని అన్నారు. 10 లక్షలకుపైగా యాప్ డౌన్‌లోడ్‌లు, 1,12,482 వినియోగ దారుల నమోదులతో టి-వాలెట్ రాష్ట్రంలోని ప్రజలకు ప్రభుత్వం, ప్రైవేట్ సేవల చెల్లింపుల కోసం సురక్షితమైన, వినియోగదా రునకు అనువైన వేదికగా కొనసాగుతుందని అన్నారు. ఈ కొత్త సదుపాయం నగదు లావాదేవీలపై ఆధారాన్ని తగ్గించేందుకు, డిజిటల్ ఫైనాన్షియల్ సేవల విస్తరణకు, ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగమని అధికారులు తెలిపారు.

## ప్రజల సొమ్ము తిన్న కెసిఆర్ కుటుంబం జైలుకు

**రాహుల్‌గాంధీ ఫోన్ మానిటర్ చేస్తున్నారని రేవంత్‌పై ప్రవీణ్ తప్పుడు ప్రచారం: ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** ప్రజల సొమ్ము తిన్న కేసీఆర్ కుటుంబం జైలు కి ఎందుకు పోవద్దని ఎమ్మెల్సీ దయాకర్‌రావు ప్రశ్నించారు. బుధవారం సిఎల్‌పిలో విలేఖరులతో మాట్లాడుతూ బిఆర్ ఎస్ పార్టీ లోనే తెలంగాణ పదం లేదు పదవుల కోసం టిఆర్ ఎస్ ,వ్యాపారం కోసం బిజినెస్ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ ను కెసిఆర్ పెట్టుకున్నాడని ఆరోపించారు. సిట్ అధికారులు ఫోన్ ట్యాపింగ్ పైన విచారణ వేగవంతం చేశారని అన్నారు. ట్యాపింగ్ లో నిజాలు భయపడుతున్నాయనే బిఆర్ఎస్ కౌంటర్ మొదలు పెట్టిందని విమర్శించారు. తాను చెప్పితే నమ్మడం లేదని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కెటిఆర్ మాట్లాడిస్తున్నాడని అన్నారు. తన ఫోన్ ట్యాప్ అవుతుందని గతంలో ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మొత్తుకున్నాడని గుర్తుచేశారు. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మానసిక స్థితి పైన నాకు అనుమానం వస్తుందని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ ఫోన్ ను మానిటర్ చేస్తున్నారని అనడంతో నే ఆర్ ఎస్ ప్రవీణ్ ఎర్రగడ్డ కేసు అనిపిస్తోందని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు జైలు పక్షులే ఎప్పుడైనా జైలుకు వెళ్లక తప్పదు అని ఆయన అన్నారు. తన ఫోన్ ట్యాప్ అయిందని కవిత కూడా అంటోందని రాహుల్ గాంధీ ఫోన్ ను మానిటర్ చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆధారాలు లేకుండా విమర్శలు చేస్తే న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాళ్ల కి చిక్కులు తప్పవు కెసిఆర్ కుటుంబం పదేళ్ల పాటు దోచుకుందని ఆయన ఆరోపించారు. వాళ్ల మాయలో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పడుతున్నాడని ఆవేదన చెందారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దోసోజు శ్రవణ్ లాంటి వాళ్ల ఆత్మ ప్రభోధానుసారం మాట్లాడాలని సూచించారు. తెలంగాణను వంచించిన కుటుంబంతో కలిసిపోయి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతారని అన్నారు. రూ.650 కోట్లు పెట్టి కేటీఆర్ బ్రాండింగ్ చేసుకుంటున్నాడని చెప్పారు. బి ఆర్ ఎస్ సోషల్ మీడియా ట్రాప్ లో మీడియా పడొద్దు కెసిఆర్ కుటుంబం అన్నం పెట్టే వారికి సున్నం పెడుతుంది. ట్యాపింగ్ పైన సిట్ ముందుకు రాని మీరు సిబిఐ విచారణ అడుగుతారా..?కెటిఆర్ మాటలు, భాష చూసి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రక్తం మరగడం లేదా ఆర్ఎస్ ప్రవీణ్ రక్తం గులాబీ రంగు లో కి మారిందని అన్నారు. రేవంత్ రెడ్డి తల్చుకుంటే కల్వకుంట్ల కుటుంబంలోని నలుగురు నాయకులు ఇప్పటికే జైలులో ఉండేవాళ్లు అని అన్నారు. నాయకుడి లేని పార్టీ గా బీఆర్ఎస్ మారిపోయేదని అన్నారు. 2011 నుంచి నా ఫోన్ టాప్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ పూర్తి అయితే కెసిఆర్ ఎంతకీ దిగజారాడో తెలుస్తుందని జోస్యంచెప్పారు. తమ ఫోన్లు ట్యాప్ అయ్యాయని మా మంత్రులు ఎవరైనా చెప్పారా? బి ఆర్ ఎస్ ట్రాప్ లో పడటానికి మా మంత్రులు అమాయకులు కాదు అని ధీమా వ్యక్తం చేశారు. తన ఫోన్ ట్యాపింగ్ అయిందని కవిత, షర్మిల చెప్పారు కెసిఆర్ కుటుంబంపైన పోరాడిన ఆర్ ఎస్ ప్రవీణ్,దాసోజు శ్రవణ్ పైన మాకు సానుభూతి ఉందని అన్నారు..ఫోన్ ట్యాపింగ్ లేక పోతే కాంగ్రెస్ కి 100 సీట్లు వచ్చేని అన్నారు. తమ మనుగడ పోతుందనే కెసిఆర్ కుటుంబం సీఎం రేవంత్ రెడ్డి పైన మూకుమ్మడి దాడి చేస్తుంది సాక్ష్యాలు లేకుండా అడ్డగోలుగా విమర్శలు చేస్తే న్యాయపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భారీగా కొకైన్ పట్టివేత: 9మంది నిందితుల అరెస్టు

**హైదరాబాద్,జూలై23, ప్రభాతవార్త:** విదేశాల్లో మాదకద్రవ్యాల విక్రయిస్తున్న వారితో సంబంధాలు పెట్టుకొని గుట్టుచప్పుడు కాకుండా ముందుగా ముంబాయ్‌కు తరలించి ఆపై హైదరాబాద్‌కు సరఫరా చేస్తున్నట్లు సిపి సివి.ఆనంద్ తెలిపారు. పటిష్టమైన నిఘాతో 9మంది నిందితులను హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదుపులోకి తీసుకొని విచారించగా వారి వద్ద ఉన్న రూ.69లక్షల విలువైన 286గ్రాముల కొకైన్, 11గ్రాముల ఎక్స్ టసీ, తుపాకీ, 12సెల్‌ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు బుధవారం నగరంలోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. హైదరాబాద్‌కు డ్రగ్స్ చేర వేస్తున్న కస్తమర్ ప్రేమ్ ఉపాధ్యాయ్ పోలీసులకు పట్టుబడడంతో అతనిని విచారించగా ముఠా గుట్టురట్టు అయింది. అయితే మరో కొంతమంది నిందిత ులను అదుపులోకి తీసుకొని లోతుగా దర్యాప్తు చేయడంతో బండారం బయటపడింది. హైదరాబాద్‌కు చెందిన రవి వర్మకు ముంబాయ్‌లో డ్రగ్స్ విక్రయించే ముఠాతో సన్నిహిత సంబంధాలున్నాయి. అక్కడి వ్యక్తియే అయి న వాహిద్‌కు విదే శాల్లో డ్రగ్స్ ముఠాతో పరిచ యాలు ఉండడంతో డబ్బు సంపాదనపై ఆశ రేక్కెత్తింది. దీంతో సచిన్ అనే మరో వ్యక్తితో కలిసి డ్రగ్స్ దందాకు తెరలేపారు. రాజస్థాన్‌కు చెందిన పవన్‌భాటీ, హేమా సింగ్‌లు కలిసి కాటేదాన్ నుంచి దందా నిర్వహిస్తున్నారు. అక్కడి నుంచి సిటిలో కస్టమర్లకు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. అయితే పోలీసులు గుర్తించి దాడులకు పాల్పడితే ఎదుర్కొనేందుకు ముందుగానే తుపాకీ, బుల్లెట్లను కొనుగోలు చేసినట్లు సివి.ఆనంద్ వివరించారు.



బుధవారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న సివి ఆనంద్

## 26 వరకు బొగత జలపాత సందర్శన నిలిపివేత

**డిఎఫ్‌వో కిషన్ జాదవ్**

**హైదరాబాద్,జులై 23,ప్రభాతవార్త :** అటవీ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బుధవారం నుంచి శనివారం వరకు (26 తేదీ వరకు) ములుగులోని బొగత జలపాతం సందర్శన నిలిపివేస్తున్నట్లు ములుగు డిఎఫ్‌వో కిషన్ జాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ముత్యందార,కొంగర, మామిడి లొద్ది, కృష్ణపురం జలపాతాలను ప్రయాణీకుల భద్రతాకారణాల దృష్ట్యా శాశ్వతంగా మూసివేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో సందర్శకులు ఇటు వైపు వెళ్లవద్దని సూచించారు. అటవీ అధికారులు హెచ్చరికలుబేఖాతరు చేసినవారిపై పోలీసు కేసును నమోదు చేస్తారని హెచ్చరించారు.

## అత్యంత సురక్షిత దేశం 'అండోరా'

**నండియో గ్లోబల్ సేఫ్టీ సూచీలో టాప్**



**న్యూఢిల్లీ,జూలై 23:** ప్రపంచం లోనే అత్యంత సురక్షితమైన దేశంగా 2025 నాటికి అండోరా నిలిచింది. ఇది మంచుతో కప్పబడి పర్వతాలతో చుట్టుముట్టిన చిన్న యూరోపియన్ దేశం. ఈ దేశం భద్రత విషయంలో అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్ వంటి సూపర్ పవర్స్‌ను కూడా వెనక్కు నెట్టి మొదటి స్థానంలో నిలిచింది. నంబియో సేఫ్టీ ఇండెక్స్ 2025 ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 147 దేశాల భద్రతా పరిస్థితుల ఆధారంగా ర్యాంకింగ్‌లు ఇచ్చారు. సేఫ్టీ ఇండెక్స్ అంటే ఒక దేశంలో లేదా నగరంలో ప్రజల భద్రత ఏ స్థాయిలో ఉందో అంచనా వేయడానికి ఉపయోగించే ఒక సూచిక ఇది నేరాల రేటు, ప్రజల అభిప్రాయాలు, పోలీసుల పని తీరుతో ముడిపడి ఉంటుంది. ఈ ఇండెక్స్‌ను చాలా వరకు నంబియో అనే గ్లోబల్ డేటాబేస్ సంస్థ రూపొందిస్తుంది. ఇది ప్రజల అభిప్రాయాలు, నివేదించిన అనుభవాలు, నేరాల రేట్లు వంటి అంశాల ఆధారంగా భద్రతా స్థితిని అంచనా వేస్తుంది. నంబియో సేఫ్టీ ఇండెక్స్ 2025 ప్రకారం, ఈ దేశాల్లో ప్రజలు తమను చాలా సురక్షితంగా భావిస్తున్నారు. టాప్ 10 సురక్షిత దేశాల్లో అండోరా 84.7 యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ 84.5 , ఖతార్- 84.2 ,తైవాన్ - 82.9 ,ఒమన్ - 81.7, ఐల్ ఆఫ్ మ్యాన్ - 79.0 హాంకాంగ్ - 78.5, అర్మేనియా -77.9, సింగపూర్ - 77.4, జపాన్ - 77.1 దేశాలున్నాయి. అలాగే అమెరికా 89వ స్థానం, స్కోర్: 50.8, యునైటెడ్ కింగ్‌డమ్ 87వ స్థానం, స్కోర్: 51.7, కంటే మెరుగైన స్థానంలో భారత్ 66వ స్థానం స్కోర్: 55.7 కలిగి ఉంది. అంటే, భద్రత పరంగా భారత్ ప్రస్తుతం అమెరికా, యుకె కంటే ముందు ఉంది. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, పాకిస్తాన్ 65వ స్థానం, స్కోర్: 56.3తో భారత్ కంటే ఒక మెట్టు ముందు ఉంది. చైనా - 15వ స్థానం (స్కోర్: 76.0) శీలంక - 59వ స్థానం స్కోర్: 57.9 భారత్ - 66వ స్థానం స్కోర్: 55.7, పాకిస్తాన్ - 65వ స్థానం స్కోర్: 56.3, బంగ్లాదేశ్ - 126వ స్థానం స్కోర్: 38.4, ఆఫ్ఘనిస్తాన్ - 144వ స్థానం స్కోర్: 24.9లోను ఉన్నాయి. అలాగే అత్యంత అభద్రత ఉన్న దేశాలు కూడా లేకపోలేదు. వాటిలో వెనిజులా - స్కోర్: 19.3 పపువా న్యూ గినియా - 19.7 హైతీ - 21.1 ఆఫ్ఘనిస్తాన్ - 24.9దక్షిణాఫ్రికా - 25.3, హోండురాస్ - 28.0, ట్రినిడాడ్ అండ్‌టొబాగో - 29.1, సిరియా - 31.9, జమైకా - 32.6, పెరూ - 32.9, భద్రత విష యంలో పెద్ద దేశాల కన్నా చిన్న దేశాలు ముందున్నాయి. అండోరా లాంటి దేశం ఈ ఏడాది ప్రపంచంలోనే అత్యంత సురక్షితమైన దేశంగా గుర్తింపు పొందడం విశేషం. భారత్ కూడా బాగా ప్రగతిలో ఉంది, కానీ చైనా, పాకిస్తాన్ లాంటి పొరుగు దేశాల కంటే మాత్రం ఇంకా మెరుగుదల అవసరం ఉంది.

### ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్..

## సుప్రీం కోర్టులో ప్రభాకర్ రావు పిటిషన్

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో ట్విస్ట్ నెలకొంది. ఈ కేసులో విచారణ పేరుతో తనను పోలీసులు పదేపదే పోలీసు స్టేషన్‌కు పిలిపిస్తూ వేధిస్తున్నారని ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఎస్ఐబి మాజీ బాస్ ప్రభాకర్ రావు బుధవారం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పోలీసులకు తనను విచారించే ఉద్దేశంకన్నా వేధించడమే పరమావధిగా వుందని ఆయన తన పిటిషన్‌లో తెలిపారు. మరో వైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావు విచారణకు ఎంతమాత్రం సహకరించడం లేదని, ఈ క్రమంలో ఆయనకు ఇచ్చిన మధ్యంతర బెయిల్‌ను వెంటనే రద్దుచేయాలని ఈ కేసును విచారిస్తున్న సిట్ అధికారులు సుప్రీం కోర్టును కోరడం తెలిసిందే. దీనిపై విచారణ సాగుతుండగానే ప్రభాకర్ రావు పోలీసుల విచారణపు తప్పుబడుతూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రభాకర్ రావు పిటిషన్‌పై ఆగస్టు నాలుగవ తేదీన విచారించేందుకు సుప్రీం కోర్టు నిర్ణయించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రభాకర్‌రావును సిట్ అధికారులు ఇప్పటి వరకు ఏడు సార్లు విచారించడం తెలిసిందే. చివరగా ఈ నెల 15వ తేదీన ఆయనను విచారించారు. ఈ కేసులో బాధి తులతో పాటు నిందితుల వాంగ్మూ లం ఆధారంగా సిట్ అధికారులు ప్రభాకర్ రావును విచారిస్తున్నారు.

## హెచ్‌సిఎ గోల్‌మాల్ కేసులో జగన్‌మోహన్ రావును మళ్లీ కస్టడీ కోరిన సిఐడి

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త:** హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఎ) గోల్‌మాల్ కేసులో అరెస్ట యిన అధ్యక్షుడు జగన్‌మోహన్ రావును సిఐడి అధికారులు మరో సారి కస్టడీకి కోరారు. ఈ మేరకు బుధవారం నాడు మేడ్చల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ స్కాంలో జగన్‌మోహన్ రావు సహా ఐదుగురు నిందితులను సిఐడి అధికారులు ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని మంగళవారం నాడు తిరిగి రిమాండుకు తర లించడం తెలిసిందే. ఇందులో జగన్‌మోహన్ రావుతో పాటు కోశాధికారి శ్రీనివాస రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్‌ను చర్లపల్లి జైలుకు శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవితను చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించడం విదితమే. అయితే ఈ కేసులో జగన్ మోహన్ రావు సిఐడి విచారణకు సహకరించలేదని, హెచ్‌సిఏ స్కాంలో అతన్ని మరింత విచారించాల్సి న అవసరం వుందని సిఐడి అధికారులు కోర్టుకు తెలిపారు. ఈ క్రమంలో అతన్ని మరో నాలుగు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని సిఐడి అధికారులు న్యాయమూర్తిని కోరారు. దీనిపై విచారణను కోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఇదే కేసులో నిందితుల బెయిల్ పిటిషన్‌పైనా విచారణ వాయిదా పడింది.


BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL -II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad
OA No. 358 OF 2025
BETWEEN:
M/s. YES Bank Ltd. ....Applicant
Vs
Mr. Mareddy Upendar Reddy ....Defendant
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Mr. Mareddy Upendar Reddy,
S/o. Mr. Mareddy Chandra Shekar Reddy
22-85/136/165, CSK Villas, Near Govt. School, Rallaguda, Shamshabad, K.V.Rangareddy, Hyderabad-501218.
ALSO AT:
Mr. Mareddy Upendar Reddy,
S/o. Mr. Mareddy Chandra Shekar Reddy,
3rd Floor, Pragati Tower, Near Rural Police Station, Near Bus Stop, Kodad, Telangana-508206.
PERMANENT ADDRESS:
Mr. Mareddy Upendar Reddy,
S/o.Mr.Mareddy Chandra Shekar Reddy,
2-71, Perkakondaram, Shaligowaram,
Near Water Tank, Nalgonda, Telangana-508210
....DEFENDANT
Please take the summons in the above O.A.No. 358 OF 2025 filed by the Applicant for Recovery of Rs. 29,92,001.51/- (Rupees Twenty Nine Lakhs Ninety Two Thousand One And Fifty One Paise Only) against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Newspaper and posted the matter on 20/08/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted; (ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application; (iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties; (iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal; (v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 20/08/2025 at 10.30 a.m. at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this 17th day of July, 2025.
(By order of the Tribunal)
Sd/- Registrar
Debts Recovery Tribunal-II, Hyderabad



తెలంగాణ ప్రభుత్వం
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, P.H, సంగారెడ్డి డివిజన్ కార్యాలయం
రేఖ సం. 14/EE PH/SRD/2025-26 టెండర్‌లు కోరుతూ ప్రకటన తేది: 23.07.2025
హుస్నాబాద్ మునిసిపాలిటీలో TUIFDC ఋణ సహాయం క్రింద హైదరాబాద్, సంగారెడ్డి డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (PH) యొక్క కార్యాలయం నుండి 0.45 కోట్ల విలువైన 01 పని నిమిత్తం అభివృద్ధి పనుల కొరకు టెండర్ ప్రకటన కోరబడుతోంది. టెండర్‌లు 24.07.2025 సా.05.00గం. నుండి 28.07.2025 సా.5.30గం. వరకు షెడ్యూల్ tender.telangana.gov.in వెబ్‌సైట్‌లో వున్నవి.
సం/-. మునిసిపల్ కమిషనర్, హుస్నాబాద్ మునిసిపాలిటీ.
DIPR.NO. 5407-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 23.07.2025



MVSR ENGINEERING COLLEGE
(An Autonomous Institution)
Nadergul, Hyderabad – 501510, www.mvsrec.edu.in
(Sponsored by Matrusri Education Society, Affiliated to Osmania University)
SPOT ADMISSIONS - TGECET - 2025
Few Seats are available in BE-2/4 (Lateral Entry)
Candidates may attend for Spot Admissions on 26.07.2025 at the college campus from 10:00 A.M. to 12:00 noon. Admissions will be made as per the guidelines of the Convenor, TGECET-2025.
For details visit college website: www.mvsrec.edu.in
Date: 24.07.2025 Sd/- Principal



hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట్, హైదరాబాద్
HMDA చట్టం 2008 యొక్క 15(4) సెక్షన్ క్రింద బహిరంగ ప్రకటన
(G.O.Ms.No. 160 MA & UD విభాగం, తేదీ : 16.07.2025)
G.O.Ms.No.33 MA&UD, తేదీ: 24.01.2013 సబ్-సెక్షన్ (1) సదరు సెక్షన్ యొక్క చే కావలసినట్లుగా దాని ప్రకారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (HMR) కొరకు MDP-2031లో సూచించిన భూమి వినియోగానికి ఈ క్రింది విధమైన మార్పు ఇందుమూలంగా ప్రభుత్వం హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ చట్టం 2008 (2008 యొక్క నం.8 చట్టం) యొక్క సెక్షన్ 15 యొక్క సబ్-సెక్షన్ (1)దే సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తోంది. సంగారెడ్డి (డి) గుమ్మడిదల (మం) బొంతపల్లి (గ్రా) వద్ద వున్న సర్వే నం. 487/పిలోని ఆ స్థలం 1871.73చ.మీ. విస్తీర్ణం మరియు నికర స్థలం ఏరియా 1,517.64చ.మీ. ఏదైతే ప్రస్తుతం 24.01.2013 తేదీ G.O.Ms.No.33 MA&UD ప్రకారం హైదరాబాద్ మెట్రోపాలిటన్ రీజియన్ (HMR) కొరకు MDP-2031నిర్దేశిత మాస్టర్ ప్లాన్‌లో నివాసిత వినియోగ జోన్ (R3) కొరకు గుర్తింపబడినదో అది ఇప్పుడు 'వైట్' కేటగిరీ క్రింద 'ఇంజనీరింగ్' యొక్క ఉత్పత్తి లైన్‌తో యూనిట్ నెలకొల్పుటానికి ఉత్పత్తి వినియోగజోన్‌గా అధికారయుతంగా నిర్దేశించబడింది. పై సంబంధిత వివరాల వెబ్‌సైట్‌లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// లో అందుబాటులో ఉన్నాయి.
సం/-. ప్లానింగ్ ఆఫీసర్ (RC), HMDA.
DIPR.NO. 5470-PP/CL/ADVT/1/2025-26 తేదీ: 23.07.2025



DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT-II)
1st Floor, Triveni Complex Abids, Hyderabad-500001
O.A. No. 330 OF 2025
BANK OF MAHARASHTRA ...Applicant
AND
RASINENI JAYA CHANDER AND ANOTHER ...Defendant(s)
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Rasineni Jaya Chander, S/o. R.Srinivasa Jaya Chander, Age: 38, Occ: Pvt Employee, Plot No.119, VRR Enclave, Lane. No.7, Dammaiguda, Keesara Mandal, Medchal-Malkajgiri Dist-500083, T.S. ...Borrower
2. Bylla Aruna, W/o. Rasineni Jaya Chander, Age: 37, Occ: Pvt Employee, Plot No.119, VRR Enclave, Lane No.7, Dammaiguda, Keesara Mandal, Medchal Malkajgiri Dist-500083, T.S. ...Co-Applicant
...Defendants
Please take the summons in the above O.A.No. 330 OF 2025 filed by the Applicant for Recovery of money of Rs.59,41,651.00Ps against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" Telugu Daily, newspaper and posted the matter to 12.08.2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on 12.08.2025 at 10.30 am at Debts Recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad-500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the Application will be heard and determined in your absence 14th Day of JULY 2025.
Sd/- (By order of the Court)
Asst Registrar Debts Recovery Tribunal - II Hyderabad.

వార్త

కలలు మన అంతర్గత కోర్కెలకు నిజమైన భాష్యాలు. వాటిని అర్థం చేసుకోవడానికి కళా నైపుణ్యం ఉండాలి.

-యావా చర్చిస్

# సైబర్ నేరాలను 'వల' వేసి పట్టాలి

**మార్కెట్ ప్లేసెస్ వేదికలు చివరికి లైబ్రరీలా డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదకద్రవ్యాలు, ఆయుధాలు దొంగిలించిన డేటా అమ్మటానికి, హ్యాకింగ్ సర్వీస్‌లకి ఎక్కువగా వాడుకుంటారు. ఇలా చీకటి (డార్క్) వెబ్ సామ్రాజ్యం ఒక వైపు, మరోవైపు ఆన్‌లైన్ సైబర్ నేరాలు. ఉత్తరాది ముఠాలు గ్రామాల్లో తిష్ట వేసి దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త హాట్ స్పాట్లుగా మహబూబ్ నగర్, చిత్తూరు జిల్లాలు ఉన్నట్లు ఎఫ్‌సిఆర్‌ఎఫ్‌లో వెల్లడైంది. చిన్నచిన్న జాగ్రత్తలతో ముప్పు తప్పుతుందంటున్నారు అధ్యయనకర్తలు. పాలకులూ కఠినచట్టాలు శిక్షలతో కట్టడి చేయాలి. ఈ సైబర్ నేరాలు, చీకటి (డార్క్)వెబ్ సామ్రాజ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ సెక్యూరిటీ పెంచి, అంతర్జాల చీకటి దందాలకు చరమగీతం పాడాలి. ప్రజలను సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన, చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది.**



మేకిరి దామోదర్

మనదేశం ఆధునిక టెక్నాలజీతో ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ, స్వార్థం కోసం కొందరు దాన్నే దుర్వినియోగ పరుస్తున్నారు. దేశ రక్షణ రహస్యాలను ప్రభుత్వ,ప్రైవేటు సంస్థల, వ్యక్తుల గోప్యతను, బ్యాంకు నిల్వలను చెరబట్టి దేశద్రోహానికి, సైబర్ నేరాలకు చీకటి(డార్క్)వెబ్ అక్రమాలకు పాల్పడుతున్నారు.'టెక్నాలజీ రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది'. దానితో ప్రాణం తీయవచ్చు, శస్త్ర చికిత్స చేసి ప్రాణం పోయవచ్చు. సాంకేతిక పరిజ్ఞాన ఫలాలు దేశ అభివృద్ధికి, సామాన్యుడి ప్రగతికి తోడ్పడినప్పుడే దానికి సార్థకత. దాన్ని దుర్వినియోగ పరిచే వారు ఎవ(ఎంతటివా)రైనా ముమ్మాటికి నేరస్తులే. ఇలామన దేశం ఉత్తరాదిలోని 10 జిల్లాల మారుమూల గ్రామాల్లో తిష్ట వేసిన ముఠాలు దేశవ్యాప్తంగా సైబర్ నేరాలకు పాల్పడుతున్నాయి. ఆన్‌లైన్ మోసాల్లో 80శాతం వీరి ప్రమేయంతోనే జరుగుతున్నట్లు తాజాగా వెల్లడైంది. ముఖ్యంగా రాజస్థాన్, హర్యానా, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్‌లలోని పది జిల్లాలు సైబర్ నేరస్థుల కేంద్రంగా ఉన్నట్టు తెలుస్తుంది. అక్కడి ముఠాలే పలు విధానాల్లో బాధితులకు వలవేసి రూ.కోట్లు కొల్లగొడుతున్నట్లు తేలింది. ఐఐటి కాన్పూర్ స్టార్టప్ 'ది ఫ్యూచర్ క్రైమ్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎఫ్ సీఆర్ఎఫ్)' సంస్థ 'ఏ డీప్ డైవ్ ఇన్ టు సైబర్ క్రైమ్ ట్రెండ్స్ ఇంపాక్టింగ్ ఇండియా' పేరిట నిర్వహించిన తాజా అధ్యయనం ఈ విషయాలను వెల్లడించింది. 2023 జరిగిన సైబర్ నేరాల ఆధారంగా ఈ పరిశీలన జరిగింది. సైబర్ నేరాల బాధితులు ఎక్కువగా ఉంటున్న మెట్రో నగరాల్లో హైదరాబాద్ రెండవ స్థానంలో ఉండటం గమనార్హం. మరోవైపు సైబర్ నేరస్తులు ఈ ఏడాది దేశవ్యాప్తంగా రూ.20 వేల కోట్లకు పైగా కొల్లగొడతారని క్లౌడ్ సెక్‌సంస్థ అంచనా వేసింది. 'రెండోస్థానంలో హైదరాబాద్, సైబర్ ముఠాలు ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లోనే టార్గెట్ చేస్తున్నట్టు గణాంకాల ద్వారా తెలుస్తోంది. అత్యధికంగా సైబర్ బాధితుల, నమోదైన 17,623 కేసులు ఉన్న మెట్రో నగరాల జాబితాలో బెంగళూరు మొదటి స్థానంలో ఉండగా,4,332 నమోదైన కేసులతో రెండవస్థానంలో హైదరాబాద్ నిలిచింది. 'ముంబాయిలో 4,169కేసులు నమోదైనాయి. అలాగే తెలంగాణలో హైదరాబాద్‌తో పాటు మహబూబ్ నగర్, ఏపీలోనిచిత్తూరు, తమిళనాడులోని చెన్నై, కోయంబత్తూర్ ప్రాంతాలు సైబర్ నేరాల బాధితులకు కొత్త హాట్‌స్పాట్ గా అవతరించినట్లు తాజా అధ్యయనం వెల్లడించింది.నేరస్తులు పెట్రేగిపోవడానికి కారణాలివే. తొందరగా బెయిల్ లభించడం, అంతరాష్ట్ర సైబర్ నేరాల కేసులన్నీ అంత సులువుగా పర్యవేక్షించలేక పోవడం.సైబర్ నేరాల్లో మైనర్లు ఎక్కువగా ఉండటం. తాజాగా ఏఐ టూల్స్ సాయంతో అత్యంత సహజంగా కనిపించేలా ఫిషింగ్ మెయిల్స్, ఫేక్ డాష్ బోర్డులు, డొమెయిన్లు సృష్టిస్తున్నారు.నియంత్రణకు దర్యాప్తు సంస్థలు ఏం చేయాలంటే న్యాయస్థానాలకు అర్థమయ్యేలా నేరాల తీవ్రతపై సమగ్ర నివేదిక రూపొందించాలి. భారీ జరిమానాలతో పాటు కఠిన శిక్షలు వేయించడం.సైబర్ నేరాల ద్వారా సంపాదించిన ఆస్తుల్ని జప్తుచేయాలి. ఓటిపి చెప్పాలని లేదా పేమెంట్ పంపాలని వచ్చే కాల్స్‌కు స్పందించకూడదు. ఎకౌంట్లకు ఆంగ్ల అక్షరాలు, అంకెలు, సింబల్స్‌తో కూడిన బలమైన పాస్‌వర్డ్‌లను రూపొందించుకోవాలి. ఏదైనా లావాదేవీ జరిగినప్పుడు తప్పనిసరిగా ఫోన్‌కు ఓటిపి వచ్చేలా2 ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ ఏ) వ్యవస్థను ఏర్పాటు



చేసుకోవాలి. ఒకవేళ ఏదైనా సైబర్ నేరం బారిన పడితే వెంటనే '1930'కు ఫిర్యాదు చేయాలి. అంతర్జాలంలో అదృశ్య విభాగమే డార్క్ వెబ్ సామ్రాజ్యం. దీనిలో తెలిసింది గోరంత, తెలియాల్సింది కొండంత. ఈ మాట అంతర్జాలానికి అతికినట్లు సరిపోతుంది. మనకు తెలిసిన వెబ్ ప్రపంచం ఒక ఎత్తయితే.. తెలియని డార్క్ వెబ్ మరోఎత్తు. ఇటీవల కేరళకు చెందిన ఒకరు ఇందులో మాదకద్రవ్యాలను అమ్ముతున్నందుగాను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ చీకటి లోకాన్ని చాలా వరకు నేరాలకే ఎందుకు వాడుతుంటారు!. ఇంతకీ డార్క్ వెబ్ అంటే ఏమిటి? అంతర్జాలంలోని అదృశ్య విభాగమే డార్క్ వెబ్. మామూలు సెర్చ్ ఇంజిన్లకు ఇది చిక్కదు. దీన్ని ఎక్సెస్ చేయాలంటే ప్రత్యేకమైన టూల్స్ లేదా బ్రౌజర్లు కావాలి. సాధారణంగా ఫైర్ ఫాక్స్, గూగుల్ యాహు వంటి ఓపెన్ వెబ్ బ్రౌజర్ల ఐపి అడ్రస్‌ల ద్వారా యూజర్ల పనులను పర్యవేక్షిస్తాయి. అదే డార్క్‌వెబ్‌లో యూజర్ల ఐడెంటిటీ తెలియదు. గోప్యంగా లేదా అజ్ఞాతంగా ఉండాలని కోరుకునే వారికి ఇది ఓ రక్షణ స్థావరాన్ని సృష్టిస్తుంది. ఈ అంతర్జాల రహస్య అదృశ్య విభాగం 90 లోనే పురుడు పోసుకుంది. అమెరికా నేవల్ రీసెర్చ్ లెబరేటరీ అప్పట్లో ద ఆనియన్ రూటింగ్ ప్రాజెక్ట్ (టోర్) ప్రాథమిక వర్షన్‌తోనే దీనికి పునాది పడింది. పేరుకు తగ్గట్టుగా ఇది ఉల్లి పొరల మాదిరిగా కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో సంకేత నిక్షిప్త సందేశాలను పొందుపరుస్తుంది.అంతర్జాలంలో ప్రసారమయ్యే ముఖ్యమైన ప్రభుత్వ సమాచారాలను రక్షించడం దీని ఉద్దేశం. దీన్ని దృష్టిలో పెట్టుకునే ఆన్‌లైన్ గోప్యతను మరింత కట్టుదిట్టం చేసే లక్ష్యంతో రోజర్ డింగెల్ డైన్ ఆయన బృందం టోర్‌ను రూపొందించింది. ఇది స్వచ్ఛంద ఆపరేటెడ్ సర్వర్ల ద్వారా ఆన్‌లైన్ ట్రాఫిక్‌ను మళ్ళిస్తుంది. డేటాను ఎన్ క్రిప్ట్ చేయడం ద్వారా యూజర్ చిరునామాను దాచి పెడుతుంది. మొదట్లో మంచి ఉద్దేశం కోసం రూపొందించినప్పటికీ, క్రమంగా అక్రమ కార్యకలాపాలకు వాడుకోవడం ఎక్కువైంది. అక్రమ సరుకులు, సైబర్ నేరాల వంటి పనులకు వాడుకోవడం పెరుగుతోంది. అక్రమ కార్యకలాపాలకు పెట్టింది పేరైన డార్క్ వెబ్ విశ్వసనీయ పనులకు ఉపయోగపడుతుంది. వేగులు, పాత్రికేయులు, ఉద్యమకారులు పీడిత పాలనలో రహస్య సమాచారాన్ని ఇచ్చుపుచ్చు కోవడానికి దీన్ని వాడుకుంటారు. సెక్యూర్ డ్రాఫ్ వంటి వేదికలు అజ్ఞాతంగా లీకులు ఇవ్వడానికి అవకాశం ఇస్తాయి. సోర్సుల వివరాలు బయటకుపొక్కనీయవు. అంతర్జాల సెన్సార్ షిప్ అధికంగా ఉండే దేశాల్లో నిషేధిత సమాచార ప్రసారానికి డార్క్ జీవధారలా పనిచేస్తుంది. తమ డేటాను కాపాడుకోవడానికి కొన్ని ఆసుపత్రులు ఇతర సంస్థలు సైతం దాన్ని వాడుకుంటున్నాయి. అయితే ఈ అజ్ఞాత ధోరణే సైబర్ నేరాలకు ఆజ్యం పోస్తుంది. నల్ల బజార్లకు ఊతమిస్తోంది. మత్తు పదార్థాలు, దొంగ నోట్లకు, మాల్వేర్ లావాదేవీలకు ఆస్కారం కల్పిస్తోంది. దొంగిలించిన ఆర్థిక సమాచారం హ్యాకింగ్ టూల్స్ అమ్మకాలూ అక్కడ వెల్లువెత్తుతుంటాయి. ప్రపంచవ్యాప్తంగా చట్టపరమైన సంస్థలు డార్క్ వెబ్ వ్యవహారాలను ఓ కంట కనిపెడుతుంటాయి. కానీ అధునాతన ఎన్ క్రిప్షన్ పద్ధతులు మూలంగా నేరగాళ్లను గమనించడం పెద్ద సమస్యగా నిలుస్తోంది. అయినప్పటికీ అధునాతన విధానాలతో పోలీసులు నేరగాళ్లను పట్టుకుంటున్నారు.కేరళ వ్యక్తి ఉదంతమే దీనికి నిదర్శనం. సాధారణంగా టోర్‌ను డౌన్లోడ్ చేసుకొని డార్క్ వెబ్‌ను ఉపయోగించుకుంటారు.ఇది నోడ్స్ అని పిలుచుకునే పలు సర్వర్ల ద్వారా కనెక్షన్లు దారి మళ్ళిస్తుంది. టోర్ వీటిని ప్రపంచవ్యాప్తంగా యాదృచ్ఛికంగా ఎంచుకుంటుంది. ప్రతి దశలోనూ డేటాను రహస్య లిపిలోకి మారుస్తుంది. అందువల్ల డార్క్ వెబ్‌లో జరిగే వ్యవహారాలను పట్టుకోవటం దాదాపు అసాధ్యమనే చెప్పుకోవచ్చు. సంప్రదాయ సెర్చ్ ఇంజిన్లసూచికల్లో ఇవి ఉండవు. టూర్ యూజర్ తరఫున వెబ్ పేజీలను పరిశోధించదు. యూజరే సొంతంగా డార్క్ వెబ్ పేజీలను వెతుక్కోవాల్సి ఉంటుంది. మార్కెట్ ప్లేసెస్ వేదికలు చివరికి లైబ్రరీలా డార్క్ వెబ్‌లో ఉంటాయి. కానీ మాదకద్రవ్యాలు, ఆయుధాలు దొంగిలించిన డేటా అమ్మటానికి, హ్యాకింగ్ సర్వీస్‌లకి ఎక్కువగా వాడుకుంటారు. ఇలా చీకటి (డార్క్) వెబ్ సామ్రాజ్యం ఒక వైపు, మరోవైపు ఆన్‌లైన్ సైబర్ నేరాలు. ఉత్తరాది ముఠాలు గ్రామాల్లో తిష్ట వేసి దేశవ్యాప్తంగా మోసాలకు పాల్పడుతున్నారు. కొత్త హాట్ స్పాట్లుగా మహబూబ్ నగర్, చిత్తూరు జిల్లాలు ఉన్నట్లు ఎఫ్‌సిఆర్‌ఎఫ్‌లో వెల్లడైంది. చిన్నచిన్న జాగ్రత్తలతో ముప్పు తప్పుతుందంటున్నారు అధ్యయనకర్తలు.పాలకులూ కఠినచట్టాలు శిక్షలతో కట్టడి చేయాలి. ఈ సైబర్ నేరాలు, చీకటి (డార్క్)వెబ్ సామ్రాజ్యాలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే సైబర్ సెక్యూరిటీ పెంచి, అంతర్జాల చీకటి దందాలకు చరమగీతం పాడాలి. ప్రజలను సాంకేతిక పరిజ్ఞానంలో అవగాహన, చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతో ఉంది. ●

# అనూహ్యమే !

ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనారోగ్య కారణాలవల్ల రాజీనామా చేశారు.పదవీ కాలం ఇంకా రెండేళ్లుండగానే అత్యున్నత రాజ్యసభ చైర్మన్ పదవికి తృణప్రాయంగా వదిలేసి మరోసారి ధన్‌ఖడ్ వార్తల్లోకెక్కారు. ఇది బాహ్య ప్రపంచానికి తెలిసిన సత్యం. రాజ్యసభ చైర్మన్‌గా ఉండి కూడా వీలైన ప్రతిసారీ న్యాయవ్యవస్థపై విమర్శలు చేసేవారు. కొలీజియం మీద ఆయనకు మంచి అభిప్రాయం ఉండేదికాదు. రాజ్యాంగంలోని ప్రధానంగా చెప్పబడే తొలి మూడు వ్యవస్థల విషయంలో ఆయనకు భిన్నభిప్రాయాలుండేవి. అయితే శాసన నిర్మిత వ్యవస్థ అన్నిటా గొప్పదని కీర్తించేవారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్‌గా నియమితులయ్యాక అక్కడ ఉన్నంతకాలం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతతో ఘర్షణ వైఖరినే అవలంబించారు. చెప్పాలంటే ఆయనే ఆ రాష్ట్రంలో ప్రతిపక్షం. రాజ్యాంగ వ్యవహారాల్లో అందరూ ఓ మార్గదర్శి సూచికగా భావించే కేశవానంద భారతి కేసు గురించిన వాఖ్యాలు న్యాయకోవిదులెవరూ అంగీకరించలేకపోయారు. అయినా ఆయనచుట్టూ పలు రకాల వ్యాఖ్యానాలు, కథనాలు, చర్చలు,విశ్లేషణలు పెనవేసుకుపోయాయి. వెనుక ఏమయిందో కానీ ధన్‌ఖడ్ రాజీనామా విషయం చాలా తేలికగా తెమిలిపోయిందని అనుకునేందుకు లేదు. అనారోగ్య కారణాలనగానే చాలా మంది నేతలు అవును, కామోసు అని సరిపెట్టుకున్నా కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేష్ మాత్రం 'ఏదో ఉండే ఉంటుందని' సందేహాలు వ్యక్తం చేయడంతో ఒక్కొక్కరు బయటకు వచ్చి ఒక్కో విషయాన్ని ఏకరువు పెడుతున్నారు. ఇంకో రెండేళ్ల పదవీకాలం ఉండగా ఏమీలేందే ధన్‌ఖడ్ తొందరపడరనే వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. దేశ రాజకీయాల్లో ఇప్పుడిదే సంచలనం. ధన్‌ఖడ్ ఎంత గుంభనంగా అయితే రాజీనామా సమర్పించారో అంతే వేగంగా రాష్ట్రపతి ఆయన రాజీనామా పత్రం ఆమోదించారు. నోట్లకట్టల కేసులో అనుమానిత జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానం కోసం 63 మంది విపక్ష ఎంపీల నుండి అందిన నోటీసులను స్వీకరించడం అనంతర అంశాలు ధన్‌ఖడ్ రాజీనామాకు దారితీసాయని అభిప్రాయం వ్యక్తమౌతోంది. నిజానికి జస్టిస్ వర్మపై అభిశంసన తీర్మానంపై 150 మంది అఖిల పక్ష ఎంపీలు సంతకం చేసినందున ముందుకే వెళ్తుందని అంతకు ముందే కేంద్ర మంత్రి రిజిజు చెప్పారు. కానీ ముందుగా విపక్ష ఎంపీల నోటీసులను స్వీకరించి అభిశంసన చర్యలపై సెక్రటరీ జనరల్ ఆదేశించడమే ఆయన తప్పిదమని అధికార పార్టీ నేతలు భావించినట్లుంది. బిజెపి తమ నేతృత్వంలోనే ఈ తతంగమంతా జరగాలని ఆ పార్టీ భావించడం వల్లనే తదుపరి అన్ని ప్రక్రియల జారీ అయ్యాయనుకుంటుండగా కొత్త మెలిక అడ్డొచ్చింది.అలా ఈ కార్యక్రమం రక్తికట్టాలని భావించినా అందుకు భిన్నంగా జరగడంతో బిజెపి నేతలే ధన్‌ఖడ్ మీద గుర్రుగా ఉన్నారు. రాజీనామాకు ముందు బిజెపి పెద్దల వ్యవహారంపై చర్చకూడా జరిగిందని బిజెపి వర్గాల సమాచారం.అధికార పక్షం నుంచి ఎలాంటి సంప్రదింపులు లేకుండానే 'వర్మ'పై అభిశంసన పత్రాల ప్రక్రియ ముందుకుసాగటం బిజెపికి రుచించ లేదు. ఇందులో ధన్‌ఖడ్ వ్యవహారశైలిని పార్టీ జీర్ణించుకోలేకపోయింది. ఈ నేపథ్యంలో బిఎసి సమావేశానికి ముఖ్యులుగా భావించే నడ్డా, రిజిజు హాజరుకాకపోవడం ధన్‌ఖడ్‌కు చీకాకు కలిగింది. అదే రాజీనామాకు కారణమని బయటకొచ్చింది. ప్రభుత్వం నిర్ణయాలతో అసహనంతోనే ఆయన రాజీనామా చేసినట్లు తాజాపరిణామాల్లో వివరాలు బయటకొచ్చాయి. ఆయనెప్పుడూ న్యాయవ్యవస్థ మీద పదునైన విమర్శనాస్త్రాలు సంధిస్తుంటారు. జస్టిస్ వర్మ కేసులో కనీసం ఎఫ్ఐఆర్‌ను కూడా నమోదు చేయలేని పరిస్థితులు వివరించారు. అంటే న్యాయవ్యవస్థలోని లోపాలను సరిదిద్దలేని పరిస్థితి పట్ల ఆయన ఆవేదన అర్థమవుతోంది. న్యాయవాద వృత్తిలోఉన్న తానుకూడా న్యాయవ్యవస్థలోని భాగమే అనుకుని చేశారని అంతా అర్థంచేసుకున్నా గతంలోని కొన్ని సందర్భాల్లో ఆయన చేసిన వ్యాఖ్యానాలను బట్టి ఆయనది నిర్మోహమాట వ్యక్తిత్వంగా భావించాలి. వర్మ అభిశంసన నోటీసు ప్రక్రియను నడిపే విషయంలో కేంద్ర ప్రభుత్వానికి కోపం వచ్చి ఉంటుందని తెలింది. కాగా ఉపరాష్ట్రపతి ఏర్పాటు చేసిన బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశానికి రాజ్యసభ పక్షనేత జె.పి.నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రికిరణ్ రిజిజుగైర్హాజరయ్యారు. అదే ధన్‌ఖడ్ ఆగ్రహాన్ని కల్పించింది. అతి ముఖ్యమైన నేతలు తన సమావేశానికి రాకపోవడం అవమానంగా భావించినట్లున్నారు. తీవ్ర అసంతృప్తి కారణంగానే రాజీనామా చేసారన్న విశ్లేషణలు ఇప్పుడు ప్రజాబాహుళ్యంలోకి చేరిపోయాయి. ఇంతేగాక ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు ప్రభుత్వం సిద్ధంగానే ఉన్నా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు ముందే అవకాశమిచ్చి తమను ఇరకాటంలో పడేసారని ప్రధాని కూడా ధన్‌ఖడ్‌పై సీరియస్‌గా ఉన్నట్లు బిజెపి వర్గాలు కూడా ధృవీకరించాయి. సభలో ఖర్గే మాట్లాడుతుండగా నడ్డా కల్పించుకుని ఇక్కడ ఖర్గే మాట్లాడింది ఏదీ రికార్డుల్లోకి వెళ్లదు. నేను మాట్లాడేదే రికార్డుల్లోకి వెళ్తుందని అనడంతోధన్‌ఖడ్ అవాక్కయినట్లు, అలా తనను అవమానించినట్లు భావించారని సమాచారం. ఆయన పదిరోజుల నాడే తాను 2027 ఆగస్టు నెలలో సరైన సమయంలో భగవత్సంకల్పం మేరకు పదవీ విరమణ చేస్తానని ధన్‌ఖడ్ చెప్పడం ఆయనలోని దృఢసంకల్పం ఏమిటో తెలిసింది. అంతలోనే ఇలా. పదిరోజులు తిరకుంగానే 'అనారోగ్య కారణాలం'లూ రాజీనామా ఎందుకు చేశారో ఎవరికి కోసం ఈ వ్యూహమో ఇప్పుడు పూర్తిగా తేటతెల్లమైంది. రాజకీయాల్లో ఏది జరిగినా ఎలా జరిగినా స్వీకరించాల్సిందే.

కళ్లు పోయినవాడు అంధుడు కాదు. తప్పులను కప్పిపుచ్చుకునేవాడే అంధుడు.



మహాత్మాగాంధీ

చీకట్లోనే నక్షత్రాలు కనబడతాయి. అలాగే కష్టాల్లోనే సత్యాలు గోచరమవుతాయి.



శంకరా చార్యులు

## ప్రజావాక్కు



### అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా!

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ఆవరణలో 2021లో అప్పటి ప్రభుత్వం సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో మంజూరు చేసినఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్‌వెజ్ మార్కెట్‌కాంప్లెక్స్ నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్ట్ పనులు ప్రారంభమైనప్పటికీ, మధ్యలోనే ఆగిపోవడంతో ప్రస్తుతం మార్కెట్ ఆవరణ మొత్తం పిచ్చి మొక్కలతో నిండిపోయి నిరుపయోగంగా మారింది. కోట్ల రూపాయల ప్రజాధనం వెచ్చించి మొదలుపెట్టిన ఈ నిర్మాణం అసంపూర్తిగా వదిలేయడంతో,ఈప్రాంతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతోందని పట్టణ వాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రస్తుతపాలకులు, అసంపూర్తిగా ఉన్న ఈ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను త్వరగా పూర్తి చేసి, ప్రజల వినియోగంలోకి తీసుకురావాలి.

- కామిడి సతీష్ రెడ్డి, జమ్మికుంట

### పి4 పథకంపై అవగాహన కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 పథకం మంచిదే కానీ, గ్రామ స్థాయిలో ప్రజలకు అసలు ఉద్దేశం సరిగా అర్థం కావడం లేదు. పంచాయతీ సెక్రటరీలు ప్రజలతో సమావేశమై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అర్హత లేని కుటుంబాలు 'బంగారు కుటుంబం'గా నమోదు అవుతుండగా,వారిని దత్తత తీసుకునే మార్గదర్శుల కొరత వల్ల నిజంగా అర్హులైన పేద కుటుంబాలకు నష్టం జరుగుతోంది. ప్రభుత్వం డబ్బులు ఇచ్చే పథకంగా ప్రజలు అర్థం చేసుకుంటుండటంతో అసలు లక్ష్యం నిర్వీర్యం అవుతోంది. ఈ విషయంలో అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

- సాలిన రామారావు, శ్రీకాకుళం జిల్లా

### దొంగకంపెనీల పేరుతో మోసం

దొంగ కంపెనీ పేర్లతో హెచ్‌వన్‌బి వీసాలు, అనేక లక్షలు తీసుకుని అక్కడ ఎమ్ఎస్‌లు చేయించి చివరికిజాబ్ దగ్గర వచ్చేసరికి చేతులు ఎత్తిజారిపోయే జనాలు. మొన్న టార్గెట్ అనే అమెరికన్ మాల్‌లో పద్నానాలుగు వందల సరుకు దొంగిలించి పట్టుబడి బేడీలు రుచి చూసిన మహాతల్లులూ అమెరికాలో తయారౌతున్నారు. ఇవే ఇలాగే కొనసాగితే అందర్నీ షిప్పుల్లో పంపడం తథ్యం.

- గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### చిన్నారులపై లైంగిక దాడులను అరికట్టాలి

సమాజంలో చిన్నారులు భవిష్యత్తు పౌరులు మాత్రమే కాదు, నేటి బాధ్యతగా కూడా భావించాలి. కానీ ఇటీవల చిన్నారులపై లైంగిక దాడుల సంఖ్య ప్రమాదకరంగా పెరుగుతోంది. యునిసెఫ్ నివేదిక ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 53శాతం బాలికలు లైంగిక వేధింపులకు గురవుతుండగా, వాటిలో 90శాతం దాడులు కుటుంబసభ్యులు లేదా పరిచయస్తులచే జరుగుతుండటం మన మానవత్వాన్ని కలవరపెడుతోంది. ఇలాంటి దాడులు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని బాగా దెబ్బతీస్తున్నాయి. బాధితులు భయంతో మౌనంగాఉంటూ జీవితాంతం ఆ గాయాలతోనే బతకాల్సిన పరిస్థితి ఎదురవుతోంది.అంతేకాదు, మత్తు పదార్థాలు,అసభ్య వీడియోలు, సోషల్ మీడియా వల్లనూ బాలబాలికలు ప్రమాదంలో పడుతున్నారు. పోక్సో చట్టం వంటి చట్టాలు ఉన్నా, అమలు లోపం వల్ల నేరగాళ్లకు శిక్షలు పడటం అరుదుగా మారింది. న్యాయవ్యవస్థ వేగంగా స్పందించాలి. సమస్య పరిష్కారానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలో మెయిన్ లైన్ కరెంటు పోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి. అసలే ఇదివానాకాలం.ఈసమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలు పోయే ప్రమాదం లేకపోలేదు. గతంలో ఎంతో మంది మృత్యువాత పడ్డారు.దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలి. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి వంగి ఉన్న కరెంటు స్థంభాలను గుర్తించి సరిచేయాలి.

-కె.సతీష్, భూపాల్ పల్లి జిల్లా

### భవిష్యత్ సోలార్ పవర్ దే

ప్రపంచంలో విద్యుత్ వినియోగం సోలార్ విండ్ పవర్‌తోనే సాధ్యమవుతుంది. ప్రస్తుతం బొగ్గు, నీరు, అణుశక్తితో విద్యుత్ ఉత్పత్తి భారంగా మారుతుంది. ఈ ఇంధనాల వాడకం వల్ల ఖర్చు అధికం కావడమే కాకుండా కాలుష్యం జరుగుతుంది. అదే సోలార్ పవర్, విండ్ పవర్ వల్ల పర్యావరణం లో ఏ మార్పు ఉండదు. కావున భవిష్యత్ విద్యుత్ ఉత్పత్తి సోలార్, విండ్ పవర్‌తోనే సాధ్యం అవుతుంది.

-డి చాంద్ బాషా, కర్నూలు

# ఆదాయపు పన్ను ఆర్థిక చైతన్యానికి పౌర బలం

రామ కిష్టయ్య సంగన భట్ల

భారత ఆర్థిక చైతన్యానికి సంకేతంగా నిలిచే జూలై 24 ఆదాయపు పన్ను దినోత్సవం. ఇది కేవలం ఓ చట్టబద్ధమైన విధానం రోజు కాదు. ఇది ప్రజల ఆర్థిక బాధ్యతను, ప్రభుత్వానికి పౌరుల భాగస్వామ్యాన్ని, నైతికతను, పారదర్శకతను గుర్తుచేసే చైతన్య దినం. భారత దేశంలో ఆదాయపు పన్ను చట్టం మూలాలు బ్రిటిష్ కాలంలోకే వెళ్తాయి. 1857 సిపాయిల తిరుగు బాటుతో ఏర్పడిన ఆర్థిక లోటును తీర్చేందుకు 1860 జూలై 24న బ్రిటన్ ఆర్థిక మంత్రి సర్ జేమ్స్ విల్సన్ పర్యవేక్షణలో ఆదాయపు పన్ను విధానం రూపొందించబడింది. గవర్నర్ జనరల్ లార్డ్ కేనింగ్ మద్దతుతో తొలిసారిగా భారత దేశంలో ఆదాయపు పన్ను అమలులోకి వచ్చింది. ఈ చరిత్రాత్మక నిర్ణయం భారత ఆర్థిక పరిపక్వతకు నాంది పలికింది. ఈ చారిత్రికతకు గౌరవ సూచకంగా భారత ఆదాయపు పన్ను శాఖ 2010 నుంచి ప్రతి సంవత్సరం జూలై 24ను ఆదాయపు పన్ను దినంగా అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా పన్ను చెల్లింపు దారుల పట్ల కృతజ్ఞత ప్రకటిస్తూ అవగాహన కార్యక్రమాలు, సాంకేతిక శిక్షణలు, విజేతల సన్మానాలు నిర్వహించబడుతున్నాయి. ప్రస్తుతం అమలులో ఉన్న ఆదాయపు పన్ను చట్టం 1961 నాటి చట్టం, ఇది 1962 ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వచ్చింది. ఈ చట్టం ప్రకారం వ్యక్తులు, కంపెనీలు, భాగస్వామ్య సంస్థలు తమ ఆదాయానికి తగిన విధంగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. పన్ను వసూళ్లను పర్యవేక్షించే ఆదాయపు పన్ను శాఖ దీనిని నిష్ఠతో అమలు చేస్తోంది.

భారత ఆర్థిక వ్యవస్థలో ఆదాయపు పన్ను కీలకమైన వనరుగా నిలుస్తోంది. దేశానికి వచ్చే మొత్తం పన్ను ఆదాయంలో సగానికి పైగా ఆదాయపు పన్నుల ద్వారానే లభిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మాత్రమే ఆదాయపు



పన్నుల ద్వారా రూ.10 లక్షల కోట్లకు పైగా ఆదాయం నమోదైంది. ఈ ఆదాయంతోనే ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, రక్షణ, గ్రామీణాభివృద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. పన్ను చెల్లించే వారికి సౌకర్యవంతంగా ఉండేలా ఆదాయపు పన్ను శాఖ అనేక సంస్కరణలను ప్రవేశ పెట్టింది. ముఖ్యంగా ఫేస్‌లెస్ అసెస్మెంట్ విధానం ద్వారా అవినీతి నివారణ, ఇఫైలింగ్ వేదిక ద్వారా సులభత, ప్రీఫిల్డ్ రిటర్న్‌లతో ప్రజలకు సమయాన్ని ఆదా చేసే మార్గం, డిజిటల్ చెల్లింపు పద్ధతుల ద్వారా పారదర్శకత పెరిగింది. అంతేకాక, ఆధునిక టెక్నాలజీని వినియోగించుకుని పన్ను చెల్లింపు దారుల అనుభవాన్ని మెరుగు పరచడం జరిగింది. పన్ను విధానంలో సామాజిక సమతుల్యతకూ ప్రాధాన్యం ఇచ్చారు. అధిక ఆదాయం కలిగిన వారు అధికపన్నుచెల్లిస్తే, తక్కువ ఆదాయం కలిగిన వారు మినహాయింపులనుపొందే విధంగా వ్యవస్థ రూపుదిద్దుకుంది. ఫలితంగా, సమాజంలోని బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరుతున్నాయి. 2023-24లో దేశవ్యాప్తంగా 8.2 కోట్లకు పైగా పన్ను చెల్లింపు దారులు నమోదయ్యారు. వారిలో 60 శాతం పాత పన్ను విధానాన్ని ఎంచుకోగా, మిగిలిన వారు కొత్త పన్ను విధానాన్ని అనుసరించారు. ఇది ఆదాయ స్థాయిలను బట్టి వ్యక్తులు ఎంచుకునే స్వేచ్ఛను సూచిస్తుంది. ఇదే ప్రజల ఆర్థిక చైతన్యానికి నిదర్శనం. పన్ను చెల్లించడాన్ని నేరుగా చట్టబద్ధ కర్తవ్యంగా కాక, దేశా, నికి చేసే సేవగా భావించాల్సిన అవసరం ఉంది. ప్రతి పౌరుడు తన ఆదాయానికి తగిన విధంగా పన్నుచెల్లిస్తే మాత్రమే సమాజంలో సమతుల్యత, అభివృద్ధి సాధ్యమవుతుంది.ఆదాయపు పన్నుదినం అంటే కేవలం పన్ను చట్టాన్ని గుర్తు చేసే రోజు కాదు. ఇది ప్రజల ఆర్థికబాధ్యతకు గుర్తుగా నిలిచే అవిశ్రాంత పిలుపు. ఈ సందర్భంగా పన్ను చెల్లించు - దేశాన్ని నిర్మించు అనే నినాదం ప్రజల మనసుల్లో నాటుకోవాలి. ధనికులు, మధ్యతరగతి వారు అనే తేడా లేకుండా నిజాయితీగా అందరూ పన్నులు చెల్లిస్తేనే సమాజం బాగు పడుతుంది. జూలై 24 దేశాభివృద్ధిలో పౌర సహకారానికి ఒక నిశ్చల గుర్తింపు. భవిష్యత్ భారత నిర్మాణానికి ప్రజల నైతిక ఆర్థిక చింతనకు నిలిచే శాశ్వత పిలుపు. ●

# నకిలీ విత్తనాలతో గోసపడుతున్న రైతులు

డా. మోటె చిరంజీవి

ప్రతిసారి నకిలీ విత్తనాలతో రైతులు మోసపోతున్నారు. దేశానికి అన్నం పెట్టేటువంటి రైతులు దళారుల చేతిలో మోసపోతు గోసపడుతున్నారు. వానాకాలం ప్రారంభమైతే చాలు దుక్కులన్నీ చదును చేసుకుని, పంటలు వేసుకోవడానికి సిద్ధంగా ఉంటాయి. ఇక వారికి కావాల్సింది నాణ్యమైనటువంటి విత్తనాలు. ఈ నాణ్యమైనటువంటి విత్తనాలకోసం వారు వారికి దగ్గరలో ఉన్నటువంటి ప్రైవేటు ఫర్టిలైజర్స్ షాపుల పైన ఆధారపడుతుంటారు. అందులో కొంతమంది నాణ్యమైన విత్తనాలను రైతులకు ఇస్తే, కొంతమంది డబ్బే ప్రధానంగా నకిలీ విత్తనాలను విక్రయిస్తూ సంపాదిస్తున్నారు. ఇటీవల కాలంలో రకరకాల పేర్లతో, రకరకాల కంపెనీలతో నకిలీ విత్తనాలు విచ్చలవిడిగా మార్కెట్లో అందుబాటులో ఉన్నాయి. ప్రతి సంవత్సరం వీటిని విక్రయించేటువంటి వారిని పోలీసులు పట్టుకొని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా చాలా ప్రాంతాలలో యేధేచ్ఛగా నకిలీ విత్తనాల దందా కొనసాగుతుంది. నకిలీ విత్తనాలు విక్రయించే వారి ఆగడాలకు అంతులేకుండా పోతుంది. వర్షాలు ప్రారంభం కావడంతో నిషేధిత బిటి 3(లూజ్) విత్తనాల విక్రయాలు గుట్టుచప్పుడు కాకుండా కొనసాగుతున్నాయి. గ్రామాలకు సంబంధించిన కొంతమంది ఓ ముఠాగా ఏర్పడి ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుండి నకిలీ బీటి 3 విత్తనాలను దిగుమతి చేసి రైతులకు కిలో రూ.3000లకు రైతులకు విక్రయిస్తున్నారు. ఇవే కాక రైతులు పెట్టేటువంటి పత్తి, వరి, మొక్కజొన్న, ఇతర పంటలకు సంబంధించిన కూరగాయల, పండ్ల పంటలకు సంబంధించిన నకిలీ విత్తనాలు మార్కెట్లలో చాలాచోట్ల పట్టుబడుతున్నాయి. నకిలీ విత్తనాలే కాకుండా నకిలీ మందులు కూడా అనేకంగా ఉన్నాయి. పంటపై పిచికారి చేసేందుకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసెట్ మందులు సైతం ముందస్తుగానే సరఫరా చేస్తులో కొంత మంది ముఠా సభ్యులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లు తెలిసినప్పటికీ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు తూతూ మంత్రంగా ఎరువుల దుకాణాల తనిఖీలు చేస్తున్నామంటూ చేతులు దులుపుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నకిలీ బీటి3 విత్తనాల అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని



మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అవి మంచి విత్తనాలను తీసుకొచ్చినటువంటి రైతులు వారి పొలాల్లో నాటి కొద్దిరోజుల తర్వాత పూత రాకపోవడం వల్ల అవి నకిలీ అని గుర్తించి అధికారులకు సమాచారం ఇస్తున్నారు. పంట వేసిన తర్వాత దానికి కొంత పెట్టుబడి కూడా పెట్టడం జరుగుతుంది. మరి ఈ నకిలీ విత్తనాలను గుర్తించడానికి రైతులకు అనేక అవగాహన కార్యక్రమాలు పెట్టినప్పటికీ, చదువు లేనటువంటి వారు వాటిని గుర్తించలేకపోతున్నారు. ముందుగా వారు కొనే ప్రతి విత్తనానికి ఫర్టిలైజర్ షాపుల యజమానితో రసీదు తప్పనిసరిగా తీసుకోవాలి. విత్తన అనుమతులు పొందిన మంచి కంపెనీల గుర్తింపు పొందిన డీలర్ల నుంచే విత్తనాలు కొనాలి. ప్రభుత్వం ద్వారా గుర్తింపు పొందినటువంటి లైసెన్స్ కలిగినటువంటి డీలర్ల దగ్గర మాత్రమే విత్తనాలు తీసుకోవాలి. స్థానికంగా ఉన్న ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానాలు, ప్రభుత్వ వ్యవసాయ పనిముట్లు విత్తనాలు విక్రయించేటువంటి వారి వద్ద మాత్రమే విత్తనాలను తీసుకోవాలి. అక్రమ వ్యాపారులకు దూరంగా ఉండాలి.విత్తనాల బ్యాగును క్షుణ్ణంగా పరిశీలించి, దాని పైన ఉండే హాలో గ్రామ్ ఉందో లేదో సరిచూసుకోవాలి. ప్రతి బ్యాగ్‌కు బార్ కోడ్ ఉంటే దాన్ని స్కాన్ చేసినట్లయితే దాని పూర్తి వివరాలు మనకి కనిపిస్తాయి. విత్తన సంచి వెనక స్టిక్కర్ ఉందో లేదో చూసుకోవాలి. ప్రైవేటు కంపెనీల విత్తన సంచుల వెనుక భాగంలో పచ్చ రంగు ట్యాగ్ అంటే రూట్ ఫుల్ లేబుల్ అని, లేదా నీలి ట్యాగ్ ఆధారంగా సర్టిఫైడ్ సీడ్ అని గుర్తించాలి. పత్తి, మిరప వంటి విత్తనాలకు పచ్చ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలి. ప్రతి ట్యాగ్ పైన లైసెన్స్ లార్డ్ నెంబర్ క్యూఆర్ కోడ్ ఉంటేనే అది నమ్మకమైన విత్తనంగా గుర్తించాలి. మరొక ముఖ్య విషయం ఏమిటంటే ప్యాకింగ్ తేదీ, చెల్లుబాటు గల తేదీలను ముద్రించబడి ఉన్నాయా లేదా అనేది చూసుకోవాలి. అలా లేని వాటిని కొనొద్దు. ఇవే కాకుండా జీవ సాంకేతికతను ఉపయోగించి జన్యు శాతం వంటి ప్రమాణాలు తప్పక మొలక శాతం 80 కంటే ఎక్కువ. జన్యు శాతం 98 కంటే ఎక్కువగా ఉండేలా చూడాలి. ఇలా చూసుకుని ఉన్నప్పుడే రైతులు నకిలి విత్తనాల నుండి ఆర్థికంగా నష్టపోకుండా ఉంటారు. లేకపోతే అధిక నష్టం వాటిల్లవచ్చు. అందుకే ప్రభుత్వం ఎల్లప్పుడు ప్రైవేటు విత్తన విక్రయ కేంద్రాల పైన దాడులు జరిపి అవి మన్నికైనవా కావా అనేటువంటిది చూసుకోవాలి. వాటి తయారీ కేంద్రాలకు వెళ్లి విత్తనాలను పరీక్ష చేయాలి. పకడ్బందీ చర్యలు తీసుకుంటేనే నకిలీ విత్తనాలను అరికట్టవచ్చు. ఆ దిశగా ప్రభుత్వం, వ్యక్తులు పనిచేయాలి. ●

మన వి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియ షురూ!

## లోక్‌సభ, రాజ్యసభ ఎలక్టోరల్ కాలేజి ఎంపీలతో సంప్రదింపులు

**న్యూఢిల్లీ,జూలై 23:** ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల ప్రక్రియను భారత ఎన్నికల సంఘం ప్రారంభించింది. అందులో భాగంగా లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలజితో సంప్రదింపులుజరిపింది. రిటర్నింగ్‌ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు చర్యలుచేపట్టింది. ఈ మేరకు సంబంధిత వర్గాలు తెలిపాయి. అయితే ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ సోమవారం రాత్రి అనారోగ్య కారణాలతో రాజీనామాచేసిన సంగతి తెలిసిందే. అయితే ధన్‌ఖడ్ రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోదించారు. రాష్ట్రపతి ఆమోదం తర్వాత హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అనంతరం ఆ విషయాన్ని రాజ్యసభలో సభాధ్యక్ష స్థానంలో ఉన్న ఘన్‌శ్యాం తివారీ ప్రకటించారు. రాజ్యసభ ఎక్స్ అఫీషియో ఛైర్మన్‌గా ఉప రాష్ట్రపతి వ్యవహరిస్తారు.

ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ఇసి మొదలుపెట్టింది. ఉభయసభల్లో అధికార, విపక్షాల బలబలాలు 2022లో బాధ్య తలు చేపట్టిన జగదీప్ ధన్‌ఖడ్ 2027 వరకు కొనసాగించాల్సి ఉంది. కానీ తన ఐదేళ్ల పదవీ కాలాన్ని మధ్యలోనే ముగించారు. ఆయన రాజీనామాతో భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం తక్షణమే ఉపరాష్ట్రపతి ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాల్సి ఉంటుంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక విధానం గురించి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 66 వివరిస్తుంది. ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఈ ఎన్నికలు జరుగుతాయి.

ఎలక్టోరల్ కాలేజీలో లోక్‌సభ, రాజ్యసభలకు ఎన్నికైన సభ్యులతోపాటు, నామినేటెడ్ సభ్యులు కూడా ఓటర్లుగా ఉంటారు. అయితే, ఎలక్టోరల్ కాలేజీలో రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల విధాన సభల సభ్యులకు ఓటుహక్కు ఉండదు. ఉపరాష్ట్రపతిని ఎలక్టోరల్ కాలేజీ సభ్యులు నైష్పత్తిక ప్రాతినిధ్య విధానంలో ఏక ఓటు బదిలీ విధానం ద్వారా రహస్య పద్ధతిలో పరోక్ష విధానంలో ఎన్నుకుంటారు.

కాగా, ఎలక్టోరల్ కాలేజీలో ఖాళీలు ఉన్నాయనే కారణంతో ఎన్నికను వాయిదా వేయడానికి ఉండదు. ఉపరాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి 5 యేళ్ల పదవిలో ఉంటారు. పదవీ కాలపరిమితి పూర్తయిన ఉపరాష్ట్రపతి, కొత్తగా ఎన్నికైన ఉపరాష్ట్రపతి బాధ్యతలు స్వీకరించే వరకు పదవిలో ఉంటారు. ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి అర్హతలను కూడానిర్దేశించింది. భారతీయ పౌరుడై ఉండాలి. 35 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. రాజ్యసభకు ఎన్నిక అయ్యేందుకు అవసరమైన అర్హతలు ఉండాలి. కేంద్ర, రాష్ట్ర, స్థానిక సంస్థల్లో ఆదాయం పొందే ప్రభుత్వ ఉద్యోగంలో ఉండకూడదు. ఒకవేళ ఉద్యోగి అయితే దానికి రాజీనామా చేయాల్సి ఉంటుంది. చట్టసభల్లో (పార్లమెంటు, రాష్ట్ర శాసనసభ) సభ్యుడై ఉండకూడదు. ఒకవేళ చట్ట సభలో సభ్యుడైతే ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన తర్వాత ఆ చట్టసభ సభ్యత్వం కోల్పోతారు.

ఎన్నిక అనివార్యం అయితే పార్టీల బలాలిలా ఉన్నాయి. మొత్తం 782 ఎంపిలనుంచి ఉపరాష్ట్రపతిని ఎన్నుకోవాలి. 542 లోక్‌సభ స్థానాలు, 240 రాజ్యసభ స్థానాల ఎంపిలు ఎన్నికల్లో పాల్గొంటారు. ఎన్డీయే బలం ప్రస్తుతం లోక్‌సభలో 293గా ఉంది. రాజ్యసభలో 134 మందివరకూ ఉన్నారు. వారిలో 10 మంది నామినేటెడ్ ఎంపిలు కూడా లేకపోలేదు. ఇక విపక్షం పరంగాచూస్తే 355 మందివరకూ ఉన్నారు. వీరు లోక్‌సభలో 249 మంది, రాజ్యసభలో 106 మందివరకూ ఉన్నారు. లోక్‌సభలో ఇతరులు 20 మంది, రాజ్యసభలో 30 మందివరకూ ఉన్నట్లు అంచనా. ఇపుడు వీరంతా కలిసి రాజ్యసభ ఛైర్మన్‌ను ఎన్నుకుం టారు. నిజానికి ఉపరాష్ట్రపతి అభ్యర్థే రాజ్యసభకు ఛైర్మన్‌గా వ్యవహరిస్తారు.




## జస్టిస్ వర్మ కేసువిచారణ నుంచి తప్పుకున్న సిజెఐ

**న్యూఢిల్లీ, జూలై 23:** ఇంట్లో నోట్ల కట్టలు దొరికిన ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ దాఖలు చేసిన పిటిషన్ విచారణ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలిగారు. ఇదే విషయాన్ని ఆయన బుధవారం వెల్లడిం టచారు. విచారణ కమిటీలో తాను ఉన్నందున దాన్ని వేరొక బెంచ్‌కు బదిలీ చేస్తామని పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మ కేసుపై కొంతకాలంగా సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. అయితే తన వాదన వినకుండానే చర్యలు తీసుకుంటున్నారని జస్టిస్ వర్మ ఇటీవల ఆరోపించారు. సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కూడాచేశారు. ఆవిషయంపై రాజ్యాంగ సమస్యలను లేవనెత్తుతుండడం వల్ల తమ పిటిషన్‌ను వీలైనంత త్వరగా విచారించాలని జస్టిస్ వర్మ తరఫున వాదిస్తున్న సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంను కోరారు.

దీంతో ఆ పిటిషన్ విచారణ నుంచే జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. విచారణ కమిటీలో తాను కూడా సభ్యుడిగా ఉన్నందున ఈ కేసును విచారించబోనని సిజెఐ స్పష్టం చేశారు.

ఈ కేసు నుంచి జస్టిస్ బీఆర్ గవాయ్ వైదొలగడంతో ఈ కేసు విచారణకు ప్రత్యేక బెంచ్ ఏర్పాటుచేయడానికి సుప్రీంకోర్టు చర్యలు తీసుకుంటోంది. అయితే అదే కేసులో ఇటీవల న్యాయవాది మాథ్యూస్ నెడుంపర జస్టిస్ వర్మను ఏకవచనంతో సంబోధించడంపై జస్టిస్ గవాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అత్యవసరంగా విచారణ జరపాలని మూడు పిటిషన్లు దాఖలు చేయడంపైనా ఆయన అసహనం వ్యక్తంచేశారు.

## జపాన్‌తో వాణిజ్య ఒప్పందం ఓకే..
### ఇకపై జపాన్ ఉత్పత్తులపై 15% సుంకం

**వాషింగ్టన్,జూలై 23:** జపాన్‌తో భారీ వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అలాగే జపాన్‌నుంచి అమెరికా దిగుమతిచేసుకునే వస్తువులపై 15శాతం సుంకాన్ని విధించనున్నట్లుపేర్కొన్నారు. ఈ వాణిజ్య ఒప్పందం ద్వారా అమెరికా 90శాతం లాభాలను పొందుతుందని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. మేం ఇప్పుడే జపాన్‌తో భారీఒప్పందాన్ని పూర్తి చేశాం. నా సూచనల మేరకు అమెరికాలో జపాన్ 550 బిలియన్ల డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. దానివల్ల 90శాతం లాభాలను పొందుతుంది. అంతేకాకుండా అమెరికా తయారు చేసే కార్లు, బియ్యం వంటి ఉత్పత్తుల విషయంలో జపాన్ మార్కెట్‌ను మా సంస్థల కోసం తెరిచేఉంటుంది. ఇలాంటి ఒప్పందం ఎప్పుడూ జరగలేదని ట్రంప్ పేర్కొన్నారు. అయితే ఇటీవల ట్రంప్ రాసిన లేఖలో జపాన్ వస్తువులపై 25శాతం సుంకం విధించినున్నట్లు చెప్పారు. కానీ తాజాఒప్పందంలో 15శాతంగా సవరణ చేశారు.

## చైనా పౌరులకు భారత్ టూరిస్టు వీసా జారీ షురూ!

**బీజింగ్,జూలై 23:** కొవిడ్, గల్వాన్ సంఘర్షణల నేపథ్యంలో నిలిపివేసిన చైనీయులకు ఇచ్చే పర్యాటక వీసాలను భారత్ తిరిగి పునరుద్ధరిస్తోంది. ఇరుదేశాల మధ్య సంబంధాలు మెరుగుపరుచుకునేలా ప్రయత్నాలు జరుగుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఫలితంగా దాదాపు ఐదేళ్ల తర్వాత చైనీయులకు భారత్ టూరిస్టు వీసాల జారీ ప్రక్రియను పునః ప్రారంభిస్తున్నట్లు చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది.

గురువారం నుంచి చైనా పౌరులకు టూరిస్టు వీసాలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. 2025 జూలై 24 నుంచి చైనా పౌరులు భారత పర్యటక వీసాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇందుకోసం ముందుగా ఆన్‌లైన్‌లో వీసా అప్లికేషన్‌ను నింపి ప్రింట్ చేసుకోవాలి. ఆ తర్వాత వెబ్‌లింక్‌తో అపాయింట్‌మెంట్ బుక్ చేసి భారత్ వీసా అప్లికేషన్ కేంద్రానికి వెళ్లాలి. ఈ సమయంలో తప్పనిసరిగా వారి పాస్‌పోర్ట్, వీసా అప్లికేషన్ ఫారమ్, ఇతర పత్రాలు సమర్పించాలి.

## రికవరీ సొమ్ముతో పరారైన ఢిల్లీ ఎస్‌ఐలు!

**న్యూఢిల్లీ, జూలై 23:** ఢిల్లీ పోలీసు విభాగంలో సబ్‌ఇన్‌స్పెక్టర్లుగా పనిచేస్తున్న అంకుర్ మాలిక్, నేహా పునియా సైబర్ నేరగాళ్ల నుంచి రికవర్ చేసిన రూ. 2 కోట్ల సొమ్ముతో పరారయ్యారు. తీవ్ర గాలింపు అనంతరం ఇండోర్‌లో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. ఆ ఘటన పోలీసు వర్గాల్లోనే కాకుండా, సాధారణ ప్రజల్లోనూ తీవ్ర చర్చకు దారితీసింది. ఢిల్లీ సైబర్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా ఉన్న అంకుర్ మాలిక్ పలు సైబర్ కేసులను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించాడు. బాధితుల నుంచి రికవరీ చేసినడబ్బునువారికి అందించకుండా ఒక పక్కా పథకం ప్రకారంవ్యవహరించాడు. నకిలీ ఫిర్యాదుదారులపేరిట బ్యాంకు ఖాతాలుతెరిచి, ఈ ఖాతాలకు రూ. 2 కోట్లను మళ్లించాడు. ఆ తర్వాత తెలివిగా ఏడు రోజుల సెలవు తీసుకుని అదృశ్యమయ్యాడు. ఆశ్చర్యకరంగా, అదే సమయంలో అతని బ్యాచ్‌కు చెందిన మహిళా ఎస్సై నేహా పునియాకూడా కనిపించకుండా పోయింది. వీరి అదృశ్యంపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టగా షాకింగ్ వివరాలు బయటపడ్డాయి. 2021లో శిక్షణ సమయంలో వీరిద్దరి మధ్య సన్నిహిత సంబంధం ఏర్పడిందని, అప్పటి నుంచే రికవరీ సొమ్ముతో పరారయ్యే పథకం రూపొందించుకున్నారని తేలింది.

## బలూచిస్థాన్‌లో పరువు హత్య!

**కరాచి, జూలై 23:** పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్‌లో ఒక మహిళ, ఆమె ప్రియుడు కులపెద్దలమండలి(జిర్గా) ఆదేశాల మేరకు దారుణ హత్యకు గురైన భయానక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో దేశం మొత్తం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ హృదయ విదారక ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహావేశాలు రేకెత్తించగా, బలూచిస్థాన్ పోలీసులు వేగంగా స్పందించి, ఆ మహిళ సోదరుడు, జిర్గా నాయకుడు సహా 13 మందిని అరెస్ట్ చేశారు. అనైతిక సంబంధం పేరిట మరణశిక్ష విధించారు. వైరల్ అయిన వీడియోలో బానో బీబీ, ఇహ్సానుల్లా అనే జంటను అనైతిక సంబంధం ఆరోపణతో ఒక ఎడారి ప్రాంతంలో కాల్చిచంపారు. ఈ హత్యలో బానో బీబీ సోదరుడుకూడా పాల్గొన్నట్టు తెలిసింది. జిర్గా నాయకుడు సర్దార్ షేర్బాజ్ సటక్‌జాయ్ ఈ హత్యకు ఆదేశించినట్టు పోలీసులు వెల్లడించారు. వీడియోలో బానో బీబీ ఖురాన్‌ను చేతిలో పట్టుకుని నాతో ఏడు అడుగులు నడవండి ఆ తర్వాత నన్ను కాల్చవచ్చుఅని బ్రాహ్వీ భాషలో చెప్పినట్టు కనిపిస్తుంది. ఆ వెంటనే, ఆమె, ఇహ్సానుల్లాను బహిరంగంగా, అత్యంత దగ్గరినుంచి కాల్చి చంపారు. ఈనెల 20న ఈవీడియో సామాజిక మాధ్యమాలకు ఎక్కడంతో పౌర హక్కుల కార్యకర్తలు, బలోచ్ గ్రూపుల నుంచి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. ఈ ఘటన పాకిస్థాన్‌లో పరువు హత్యల సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది.

## అపాయింట్‌మెంట్ లేకుండానే రాష్ట్రపతి భవన్‌కు ధన్‌ఖడ్!



**న్యూఢిల్లీ, జూలై 23:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉపరాష్ట్రపతి పదవికి జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడం తీవ్ర చర్చనీయాంశమైంది. అయితే ధన్‌ఖడ్ తన లేఖను సమర్పించేందుకు రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన సమయంలో ఎలాంటి అపాయింట్‌మెంట్ లేదన్న వార్తలు వస్తున్నాయి. అలా ఆయన ఎందుకు చేశారన్నది గందరగోళంగా మారింది. కాగా, జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి సోమవారం రాత్రి రాజీనామా చేశారు. ఆరోగ్య సమస్యల నేపథ్యంలో వైద్యుల సూచన మేరకు రాజీనామా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన ప్రకటించారు. ఆ విషయం రాత్రి 9.25 గంటలకు వెల్లడించారు. అయితే తన రాజీనామా లేఖను మెయిల్ ద్వారా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు పంపినట్లు తెలిసింది. కానీ తాజాగా ధన్‌ఖడ్ రాజీనామా వ్యవహారంలో ఆసక్తికర విషయం వెలుగు చూసింది. ధన్‌ఖడ్ నేరుగా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ముర్ముకు తన రాజీనామా లేఖను అందించినట్లు తెలుస్తోంది. ఆ సమయంలో రాష్ట్రపతి భవన్‌కు చేరుకునేందుకు ఎలాంటి అపాయింట్‌మెంట్ తీసుకోలేదని ముమ్మరప్రచారం జరిగింది. ఉపరాష్ట్రపతి ఎటువంటి సమాచారం లేకుండా రాష్ట్రపతి భవన్‌కురావడంతో అక్కడిసిబ్బంది గందరగోళ పరిస్థితికి లోనయ్యారని తెలుస్తోంది. సాధారణంగా రాష్ట్రపతిని ఎవరు కలవాలనుకున్నా ముందుగానే కార్యక్రమం షెడ్యూల్ అయ్యిఉంటుంది. కానీ ఇప్పుడు ధన్‌ఖడ్ అకస్మాత్తుగా సోమవారం రాత్రి 9 గంటలకు రాష్ట్రపతిని కలవడానికి రావడంతో ఎడిసి సైనిక కార్యదర్శి ఆ విషయాన్ని అధికారులకు వెంటనే తెలియజేశారట. అనంతరం ముర్ముతో సమావేశం జరిగిన తర్వాత రాజీనామా లేఖను ధన్‌ఖడ్ సమర్పించారని తెలుస్తోంది. ఆ తర్వాతనే రాజీనామా విషయాన్ని ప్రకటించారని సమాచారం. కాగా, జగదీప్ ధన్‌ఖడ్ చేసిన రాజీనామాను ద్రౌపదీ ముర్ము మంగళవారం ఆమోదించారు. అనంతరం హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సంతకంతో కేంద్ర హోంశాఖ గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆ విషయాన్ని రాజ్యసభలో సభాధ్యక్ష స్థానంలో ఉన్న తివారీ ప్రకటించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాజ్యసభ సమావేశం కాగానే హోంశాఖ నోటిఫికేషన్ గురించి సభ్యులకు ఘన్‌శ్యాం తివారీ వివరించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 67(ఏ) కింద ధన్‌ఖడ్ చేసిన రాజీనామా వెంటనే అమల్లోకి వస్తుందని హోంశాఖ నోటిఫికేషన్ వెల్లడించిందని తెలిపారు.

## ట్రంప్ 25 సార్లు చెప్పినా మౌనం వీడని మోడీ!
### ఎఐసిసి నేత, ఎంపి రాహుల్‌గాంధీ




**న్యూఢిల్లీ,జూలై 23:** భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణను కుదిర్చింది తానేనని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 25సార్లు చెప్పుకున్నారంటే, తెరవెనుక ఏదోజరిగిఉంటుందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ విపక్షనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదర్చడానికి ట్రంప్ ఎవరని ఆయన ప్రశ్నించారు. అది ట్రంప్ చేయాల్సిన పని కానేకాదన్నారు. దీనిపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. బుధవారం ఢిల్లీలోని పార్లమెంట్ ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై విపక్షాలు చేస్తున్న డిమాండ్‌కు ప్రధాని అంగీకరించే అవకాశమే లేదని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఒకవేళ దీనిపై ప్రధాని మోడీ ప్రకటన చేయాల్సి వస్తే, ట్రంపే భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని కుదిర్చారని చెప్పాల్సి వస్తుందని రాహుల్ వ్యాఖ్యానించారు. ఈ విషయాన్ని స్వయంగా చెప్పేందుకు మోడీ అంగీకరించరన్నారు. కానీ అదే నిజమని ఆయన పేర్కొన్నారు. ట్రంపే భారత్ పాక్‌లతో కాల్పుల విరమణ చేయించారని, ఈవిషయం యావత్ ప్రపంచానికి తెలుసన్నారు. ఇది కేవలం కాల్పుల విరమణకు సంబంధించిన అంశం కాదని, ఇంతకంటే పెద్ద సమస్యల గురించి తాము పార్లమెంటులో చర్చించాలని భావిస్తున్నామని రాహుల్ పేర్కొన్నారు.

రక్షణ రంగం, రక్షణ రంగ పరిశ్ర మలు, ఆపరేషన్ సిందూర్‌పై చర్చిస్తామని ఆయన వెల్లడించారు. ప్రస్తుతం పరిస్థితేం బాగాలేదని యావత్ ప్రపంచానికి తెలుస న్నారు. ప్రధాని మోడీ విదేశీ పర్యటననుంచి తిరిగి రాగానే, ఆపరేషన్ సిందూర్‌పై పార్లమెంటులో చర్చిస్తామని కేంద్ర ప్రభుత్వం చెప్పిందన్నారు. ఆపరేషన్ సిందూర్‌ను ఆపానని ట్రంప్ 25సార్లు చెప్పుకోగా, అది ఇంకా కొనసాగుతోందని మోడీ సర్కారు వాదిస్తోందని రాహుల్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ సిందూర్‌లో విజయం సాధించామని చెబుతూనే, దాన్ని ఇంకా కొనసాగిస్తున్నామని చెప్పడంలో అర్థం లేదని ఆయన విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ గురించి వివరించేందుకు భారత అఖిలపక్ష ఎంపీలతో కూడిన టీమ్‌లు ప్రపంచ దేశాల్లో పర్యటించిన అంశంపైనా రాహుల్ స్పందించారు. భారత విదేశాంగ విధానాన్ని మోడీ సర్కారు ధ్వంసం చేసిందని, అఖిలపక్ష ఎంపీల పర్యటనల వల్ల మన దేశాన్ని ఏ ఒక్కరూ సమర్థించలేదన్నారు.

## ఫెడ్ రిజర్వు అధ్యక్షుడిపై ట్రంప్ ధ్వజం



**వాషింగ్టన్,జూలై 23:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అమెరికా ఫెడరల్ రిజర్వ్ ఛైర్మన్ జెరోమ్ పావెల్‌పై మరోసారి ధ్వజమెత్తారు. పావెల్ ఒక మూర్ఖుడని కామెంట్ చేశారు. వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా కొనసాగించారని.. ఆయనను ఎనిమిది నెలల్లో పదవి నుంచి తప్పించనున్నట్లు పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఇప్పుడు చాలా బలంగా ఉందన్నారు. అన్నిరంగాల్లో దూసుకెళ్తూ రికార్డులు సృష్టిస్తున్నట్లు వ్యాఖ్యానించారు. పావెల్ కారణంగా జనం ఇళ్లు కొనలేకపోతున్నారని వడ్డీ రేట్లను చాలా ఎక్కువగా ఉండేలా చేస్తున్నాడని బహుశా రాజకీయ కారణాలతోనే అలా చేస్తుండవచ్చని ఆరోపించారు. వాస్తవానికి ట్రంప్ 3శాతం పాయింట్లు తక్కువగా ఉండాలని కోరుకుంటున్నారు. గతంలోనూ సెంట్రల్‌బ్యాంక్ ఛైర్మన్‌గా ఉన్న పావెల్‌ను తొలగిస్తామని పేర్కొన్నారు. అయితే, తాను పూర్తికాలం ఈ పదవిలో ఉంటానని అప్పటి వరకు వీడేది లేదని పావెల్ స్పష్టం చేశారు. ట్రంప్ ఆయనను ఎందుకు తొలగించాలనుకుంటున్నారో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. కానీ, చాలాకాలంగా వడ్డీ రేట్లను తగ్గించడం లేదని ఆరోపిస్తూ వస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం పావెల్‌ను ట్రంప్ తొలగించాలన్న నిర్ణయం తీసుకుంటే కారణాలను చట్టబద్ధంగా వివరించాల్సి ఉంటుంది. తన ఆరోపణలను నిజమేనని నిరూపించేందుకు ఆధారాలను సైతం సమర్పించాల్సి ఉంటుంది.

ఈ ఏడాది వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినందుకు ట్రంప్ ఫెడ్ ఛైర్మన్‌పై ఆగ్రహంతో ఉన్నారు. ట్రంప్ సుంకాల ఆందోళన మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గురువారం ప్రధా వడ్డీ రేట్లతో పావుశాతం తగ్గించడంతో 4.25శాతానికి చేరింది. అయితే, యుఎస్ ఫెడరల్ రిజర్వ్ చివరిసారిగా గతేడాది డిసెంబర్‌లో వడ్డీ రేట్లను తగ్గించింది. అయితే, ఇటీవల ఫెడ్ ఛైర్మన్ వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించారు. ట్రంప్ ఆర్థిక విధానాలకు సంబంధించిన ప్రభావం, ద్రవ్యోల్బణం, ఆర్థికవృద్ధిపై సుంకాల ప్రభావం స్పష్టంగా కనిపించే వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకూడదని నిర్ణయించినట్లు పలు నివేదికలు తెలిపాయి. రాజకీయ నేతల ఇష్టానుసారంగా వడ్డీ రేట్లను మార్చే కేంద్ర బ్యాంకుల కారణంగా దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుదల, ఇతర ఆర్థిక సమస్యలుంటాయని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. నివేదికల ప్రకారం.. వడ్డీ రేట్ల విషయంలో జెరోమ్ పావెల్ నిర్ణయాలతో డొనాల్డ్ ట్రంప్ సంతోషంగా లేరని, దాంతో ఆయనను తొలగించాలని భావిస్తున్నారు. అయితే, ఫెడ్ ఛైర్మన్‌ను నేరుగా తొలగించే హక్కు అధ్యక్షుడికి లేదని న్యాయ నిపుణులు చెబుతున్నారు.

## అద్దె ఇంట్లో బోగస్ ఎంబసీ
### నకిలీ రాయబారి అరెస్ట్, కార్లు, నగదు, కీలకపత్రాలు స్వాధీనం

**లక్నో,జూలై 23:** ఒక వ్యక్తి ఏకంగా అద్దె ఇంట్లో నకిలీ రాయబార కార్యాలయం నిర్వహిస్తున్నాడు. లగ్జరీ, ఫ్యాన్సీ దౌత్యకార్లతో రాయబారిగా బిల్డప్ ఇచ్చాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు షాక్ అయ్యారు. చివరకు ఆ వ్యక్తిని అరెస్ట్ చేశారు. దేశ రాజధాని ఢిల్లీ శివారు ప్రాంతమైన ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో ఈ సంఘటన జరిగింది. హర్షవర్ధన్ జైన్ అనే వ్యక్తి విలాసవంతమైన రెండంతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకున్నాడు. అమెరికా నేవీ అధికారి స్థాపించిన ఏదేశం గుర్తించని 'వెస్టార్కిటికా' రాయబార కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. తనను తాను రాయబారిగా అందరితో పరిచయం చేసుకున్నాడు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, ఇతర ప్రముఖులకు సంబంధించిన మార్ఫింగ్ ఫొటోలువినియోగిస్తూ ఆదరణ పొందు తున్నాడు. కాగా, జూలై 22న ఉత్తర ప్రదేశ్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌కు ఈ నకిలీ రాయబార కార్యాలయం గురించి తెలిసింది. దీంతో ఆ భవనంపై రైడ్ చేశారు. హర్షవర్ధన్ జైన్‌ను అరెస్ట్ చేశారు. నాలుగు లగ్జరీ కార్లు, 12 మైక్రోనేషన్ల దౌత్యపాస్‌పోర్ట్‌లు, విదేశాంగ మంత్రిత్వ శాఖ స్టాంపులున్న పత్రాలు, 34 దేశాల స్టాంపులు, రూ.44 లక్షల నగదు, విదేశీ కరెన్సీ, 18 దౌత్య నంబర్ ప్లేట్‌లను స్వాధీనం చేసుకున్నారు. హర్షవర్ధన్ జైన్‌పై పలుసెక్షన్లకింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు విదేశాల్లో పని పేరుతో జాబ్ రాకెట్టును హర్షవర్ధన్ జైన్ నడుపుతున్నాడని, మనీలాండరింగ్ నెట్‌వర్క్‌లోనూ భాగమని పోలీసులు ఆరోపించారు.

## సంక్షిప్తంగా..

### గువాహాతిలో ఐఐటి విద్యార్థుల ఆందోళన

**గువాహతి, జూలై 23:** అస్సాంలో ఉన్న గౌహతి ఐఐటిలో విద్యార్థులు ఆందోళన చేపట్టారు. పెంచిన ఫీజులను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఐఐటీ గౌహతి క్యాంపస్‌లో వందల సంఖ్యలో రీసర్చ్ స్కాలర్లు, ఎంటెక్ విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. అత్యధిక స్థాయిలో ఫీజుల్ని పెంచినట్లు ఆరోపించారు. పీహెచ్‌డీ విద్యార్థులకు ఈ ఏడాదినుంచి ఫీజుపెంచేశారు. దీంతో పాటు బిటెక్, ఎంటెక్ కోర్సులు చదువు తున్న విద్యార్థులకుకూడా ఫీజుపెంచినట్లు తెలుస్తోంది. జూలై 17న విద్యార్థులు, మేనే జ్మెంట్ మధ్య చర్చలుజరిగాయి. ఆ చర్చల్లో ఫీజు పెంచడం లేదని అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈనెల 22వ తేదీన జూలై నవంబర్‌కు చెందిన సెమిస్టర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంది. అయితే ఫీజు చెల్లించకుండా సెమిస్టర్ రిజిస్ట్రేషన్ జరగదు. కానీ రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ఐఐటి స్పష్టమైన ప్రకటన చేయలేదు. సంబంధిత శాఖలకు వెళ్లిన రీసర్చ్ స్కాలర్ విద్యార్థులకు చేదు అనుభవం ఎదురైంది.

### ఆస్ట్రేలియాలో భారతీయుడిపై వర్ణ వివక్ష దాడి

**అడిలైడ్,జూలై 23:** ఆస్ట్రేలియాలో భారతీయుడిపై అటాక్ జరిగింది. 23 ఏళ్ల విద్యార్థి చరణ్‌ప్రీత్ సింగ్‌ను కొట్టారు. సెంట్రల్ అడిలైడ్‌లో ఆదాడి ఘటన చోటుచేసుకున్నది. వర్ణవివక్ష పేరుతో అటాక్ జరిగినట్లు తెలుస్తోంది.సిటీ లైట్ డిస్‌ప్లేను చూసేందుకు భార్యతో కలిసి వెళ్లిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. జూలై 19వ తేదీన ఈ అటాక్ జరిగినట్లు తెలుస్తోంది. ప్రత్యక్ష సాక్షుల వీడియోప్రకారం అయిదుగురు వ్యక్తులు పదునైన ఆయుధాలతోవచ్చి దాడిచేశారు. ఎటువంటి వార్నింగ్ ఇవ్వకుండానే పంచ్‌లు విసిరారు. అటాక్ చేసి దుర్భాషలాడారు. రోడ్డుపై సింగ్ అపస్మారకస్థితిలో పడిపోయాడు. తీవ్ర గాయాలయ్యాయి. ఇండియన్ అని తిడుతూ.. వాళ్ల పంచ్‌లు విసిరినట్లు సింగ్ తెలిపాడు. దాడి చేస్తున్న దృశ్యాలను సింగ్ భార్య షూట్ చేసింది. కారు రిజిస్ట్రేషన్ నెంబర్‌ను వీడియో తీసింది. ఈ కేసును పోలీసులు విచారిస్తున్నారు.

### సాధారణ పౌరుడిలా పబ్లిక్‌ట్రామ్‌లో సౌదీ యువరాజు

**దుబాయి,జూలై 23:** కట్టుదిట్టమైన,శక్తివంతమైన భద్రతమధ్య ప్రయాణాలు సాగించే దుబాయి యువరాజు సాధారణ పౌరుడిలా పబ్లిక్‌ట్రామ్‌లోప్రయాణించారు. సహజంగా పాలకులు ఏదైనా ప్రాంత సందర్శనకు వెళ్లాలన్నా అధికారులు పది రోజులు ముందుగానే ఏర్పాట్లు చేస్తుంటారు. ఆ ప్రాంతంలో భద్రతను కట్టుదిట్టం చేస్తుంటారు. అయితే, దుబాయ్ పాలకుడు అందుకు విరుద్ధంగా పబ్లిక్ ట్రామ్‌లో ప్రయాణించిన స్థానికులను ఆశ్చర్యానికి గురిచేశారు. దుబాయ్ పాలకుడు షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ మక్తుమ్ తాజాగా పబ్లిక్ ట్రామ్‌లో ప్రయాణించారు. ట్రామ్ స్టేషన్ సందర్శనకు వచ్చిన ఆయన అధికారులతో మాట్లాడారు. అనంతరం రద్దీగా ఉన్న ట్రామ్‌లో సామాన్యుడిగా ప్రయాణించారు. అందులో ఉన్న ప్రయాణికులు పాలకుడిని చూసి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురయ్యారు.

### మినీ బస్సు, రవాణా ట్రక్కు ఢీ, 17 మంది మృతి

**హారారే,జూలై 23:** మినీ బస్సు, రవాణా ట్రక్కు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో 17 మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. సమచారం అందుకున్న అధికారులు, వెంటనే సహాయక చర్యలు ప్రారంభించారు. జింబాబ్వేలోని జోహన్నెస్‌బర్గ్ ఈ ఘోరప్రమాదం జరిగింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఈశాన్య జింబాబ్వేలోని రాజధాని హారారేకు ఆగ్నేయంగా 25 కి.మీ దూరంలో చితుంగ్విజా సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ట్రక్కు డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన తర్వాత ట్రక్కు ఎదురుగా ఉన్న లేన్‌లోకి దూసుకెళ్లి ఢీకొట్టాడు. ఆ తర్వాత రోడ్డుపై నడుస్తున్న ఇద్దరు వ్యక్తులను ఢీకొన్నట్లు పోలీస్ ప్రతినిధి పాల్ న్యాతి తెలిపారు. దీంతో కొంతమంది పాదచారులతో సహా 17 మంది బాధితులు ఘటనాస్థలిలోనే మరణించారని చెప్పారు. మినీబస్సులోని 17మంది ప్రయాణికుల్లో పదిహేనుమంది మరణించారని పేర్కొన్నారు.

### వైద్యుడి కోసం వచ్చి రిసెప్షనిస్టుపై దాడి

**ముంబయి,జూలై 23:** మహారాష్ట్రలోని ఆసుపత్రిలో ఒక వ్యక్తి వైద్యుడి కోసం వచ్చిన వ్యక్తి రిసెప్షనిస్టుపై దాడిచేసారు. అక్కడున్న రిసెప్షనిస్ట్ డాక్టర్ మీటింగ్‌లో ఉన్నారు కాసేపు వెయిట్ చేయండి అని అతనితో చెప్పింది. దీంతో ఆగ్రహించిన సదరు వ్యక్తి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఆమె జుట్టు పట్టుకొని లాగి దుర్భాషలాడాడు. హాస్పిటల్ సిబ్బందితో సమాచారం అదుకున్న పోలీసులు ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా, భారత న్యాయ సంహితాలోని పలు సెక్షన్ల ప్రకారం మహిళలపై దాడి, అసభ్యకరమైన పదజాలం, మహిళ వినయాన్ని అవమానించడం వంటి అభియోగాలతో నిందితుడిపై కేసు నమోదు చేశామని ఒక పోలీసు అధికారి తెలిపారు.

# రేవంత్ పబ్లిక్ మోడ్ సిఎం

## కెసిఆర్ ఫ్లైట్ మోడ్ ప్రతిపక్షనేత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్



**హైదరాబాద్, జూలై23,ప్రభాతవార్త:** బిసి రిజర్వేషన్ల చట్టబద్ధం చేయడానికి ఢిల్లీకి వెళుతున్న ముఖ్య మంత్రిని ఎమ్మెల్సీ కవిత ఢిల్లీకి 49వ సారీ, 50వ సారీ అంటూ లెక్కలేస్తూ ఫ్లయిట్ మోడ్ సిఎం అని సంభోదించడం తగదని నిజానికి రేవంత్‌రెడ్డి పబ్లిక్ మోడ్ సిఎం అని, మీ తండ్రి మాత్రమే నాడు అధికారంలో ఉండి నేడు ప్రతిపక్షంలో ఉండి కూడా ఫ్లైట్‌మోడ్‌లో ఉంటూ ప్రజలకు దూరంగా ఉంటారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ విమర్శించారు. గాంధీభవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ రిజర్వేషన్ ఆర్డినెన్స్ కేబినెట్ ఆమోదించి గవర్నర్‌కు పంపించి బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న వేళ బిసిలకు సంబంధించిన42శాతం రిజర్వేషన్ 9వ షెడ్యూల్ లో పెట్టించేందుకు జాతీయస్థాయిలో మద్దతు కూడా గట్టి కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్తుంటే 49వసారి, 50వ సారి ఢిల్లీ వెళుతున్నారని కవిత కామెంట్ చేయడం అణగారిన వర్గాలను అవమానం చేయడమే అని ఆయన అన్నారు. కల్వకుంట్ల కవిత కన్ఫ్యూజన్ లో ఉన్నారని సానుభూతి తెలిపారు. ఫ్లైట్ మోడ్ వ్యాఖ్యలు ప్రతిపక్షనేత మీద చేయబోయి పొరపాటున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మీద చేసినట్టు ఉందని ఆమె కల్వకుంట్ల కవిత కాదు కన్ఫ్యూజన్ కవిత అని అన్నారు.

# సామాజిక న్యాయం కోసం భాగీదారీ సమ్మేళనం

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** భాగీదారీ న్యాయ సమ్మేళనం విజయవంతం కోసం తెలంగాణ కాంగ్రెస్ నేతలు న్యూఢిల్లీలో చమటోడ్చుతున్నారు. టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ జిల్లా,రాష్ట్రస్థాయి ప్రతినిధులుగా నమోదు చేయించుకొని అత్యధిక సంఖ్యలో రాష్ట్రం నుంచి హాజరుకావడానికి వీలుగా అవకాశాలు కల్పించారు.శుక్రవారం ఉదయం పదిగంటలకు న్యూఢిల్లీ టాల్కటోరా ఇండోర్ స్టేడియంలో జరగబోయే సమ్మేళనానికి డెలిగేట్స్‌కు మాత్రమే ప్రవేశం ఉంటుంది. భారతదేశంలోని సుప్రీంకోర్టు న్యాయవస్థ,సివిల్‌సర్వీస్ మీడియా సంస్థలు కార్పొరేట్ రంగంలో ఒబిసి ప్రాతినిధ్యం కోసం బాగీదారీ న్యాయ సమ్మేళనం కాంగ్రెస్ అగ్రనేత సామాజిక న్యాయం కోసం పోరాటం చేసే యోధుడు రాహుల్‌గాంధీ సదస్సును నిర్వహిస్తున్నారు. మహాత్మాగాంధీ, జ్యోతి భాపూలే, నేతాజి బాబాసాహెబ్ అంబెద్కర్ కలలను సాకారం చేసేందుకు ఒబిసిలకు న్యాయమైన అవకాశాల కల్పనకు ఈ సదస్సు నిర్వహిస్తుండటంతో అనేక మంది వెను కబడిన తరగతుల నేతలు డెలిగేట్స్ తెలంగాణనుంచి నమోదు చేసుకొని వెళ్ళారు. చారిత్రాత్మక ఘట్టంకు ఒక కొత్త అధ్యయనం నాంది పలికే ఈ సమ్మేళనంకు ఆహ్వాన పత్రాలను ప్రముఖులకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు అందిస్తున్నారు. బుధవారం న్యూఢిల్లీలోని టాల్కటోరా ఇండోర్ స్టేడియం ఈనెల 25న కాంగ్రెస్ ఒబిసి విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న భగీదారి న్యాయ్ సమ్మేళన్ పాల్గొనాలని ఒబిసి సెల్ ఛైర్మన్ డాక్టర్ అనిల్ జైహింద్ యాదవ్, సీనియర్ కాంగ్రెస్‌నేత, ఒబిసి ఎంపీలఫోరం మాజీ కన్వీనర్ వి.హనుమంతరావు ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సచిన్ పైలట్‌ను కలసి ఆహ్వానించినారు.



సెమినార్‌లో అభివాదం చేస్తున్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్‌రావు, మల్లు రవి, పాకాల సత్యనారాయణ, విహెచ్ తదితరులు

# జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు కల్పించాలి

## జాతీయ ఒబిసి సెమినార్‌లో అఖిలపక్ష ఎంపిల డిమాండ్

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జనాభా దామాషా ప్రకారం బిసి రిజర్వేషన్లు పెంచడంతో పాటు, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేయాలని పలువురు అఖిలపక్ష ఎంపిలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ గురజాడ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్రప్రదేశ్ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు బోను దుర్గా నరేష్ యాదవ్ అధ్యక్షతన, జాతీయ బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణల ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ నిర్వహించడం జరిగింది. దీనికి ఐదుగురు ఎంపీలు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి, బీదమస్తాన్ రావు తెలుగుదేశం రాజ్యసభ సభ్యులు, బిజెపిఎంపీ పాకాల సత్యనారాయణ,మాజీ ఎంపీ వి హనుమంతరావు బిపి మండల్ మనవడు సూరజ్ మండల్,విసి కరుణానిధి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ ఈసెమినార్‌కు దేశవ్యాప్తంగాఉన్న 36 బీసీ సంఘాలు, 28 బిసి కుల సంఘాలు 32 ఉద్యోగ సంఘాలతోపాటు తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక తమిళనాడు, యూపీ ఢిల్లీ నుండి పలువురు ప్రతినిధులు హాజరైనట్లు తెలిపారు.

ఈసమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఢిల్లీ ఇంచార్జ్ కర్రి వేణు మాధవ్ వ్యాఖ్యాతగా వ్యవహరించగా తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి నందగోపాల్, బోస్ శారద ,జగదీశ్వరరావు, మురళి,కృష్ణమాచారి, శ్రీనివాస్, వెంకటరమణ, రేణు, శరత్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రకులాల పార్టీల ఆధిపత్యాన్ని ఎదిరించండి

## బిసి వ్యతిరేక పార్టీల నుంచి బయటకు రండి: టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** అగ్ర కులాల పార్టీల ఆధిపత్యాన్ని ఎదిరించండి, కాంగ్రెస్ పార్టీతో జతకట్టండి అంటూ టిపిసిసి చీఫ్ బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఒక ప్రకనటలో పిలుపునిచ్చారు. బిసి వ్యతిరేక పార్టీలు అయిన బిఆర్ఎస్, బిజెపిల నుంచి రాజీనామాలు చేసి బయటకు రండి అంటూ ఆయన కోరారు. బిసిలకు వ్యతిరేక పార్టీలు బిజెపి బిఆర్ఎస్ లు అని ఆయన తెలిపారు.ఆర్డినెన్స్ కు రాష్ట్రంలో బిఆర్ఎస్ మోకాలడ్డు పెడుతోంది. బిల్లుకు కేంద్రంలో బిజెపి ససేమిరా అంటోందని అన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లంటే బిజెపి రుచించడం లేదా అని ప్రశ్నించారు. రాజ్యంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చడం ఎలా అసాధ్యమవుతోందని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో ప్రతిపక్షపార్టీల ఎమ్మెల్యేలు ఎందుకు ఒప్పుకున్నారని నిలదీశారు. బిల్లు ఢిల్లీకి రాగానే ఎందుకు మాట మార్చుతున్నరని అనుమానం వ్యక్తంచేశారు. .కేంద్ర బిజెపి మాటలను బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి నోటితో పలికస్తూ పలాయనం అయిందని ఎద్దేవా చేశారు.బిసిబిల్లు కోసం పార్లమెంట్ స్తంబింప చేస్తామని, ఒబిసి సదస్సుల్లో రాహూల్ బిసి గొంతుకై నిలువబోతున్నడని తెలిపారు.ఉన్న రిజర్వేషన్లను తగ్గించి, అసెంబ్లీలో వాకౌట్లు చేసిన చరిత్ర బిఆర్ఎస్‌దని ఆయన అన్నారు.

# బిసి హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించాలి

## బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్‌గౌడ్

### బిసి కమిషన్ చైర్మన్‌ను కలిసి వినతి పత్రం అందించిన బిజెపి నేతలు

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని బిసి గురుకులాలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ అన్నారు. బుధవారం బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని గురుకులాలలో ఫుడ్ పాయిజన్ ఘటనలు, పాములు, తేళ్ల వంటి విషపు పురుగుల వల్ల మరణించిన ఘటనలతో పాటు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. మరికొన్ని చోట్ల విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఈ విషయాలపై గతంలో కూడా మేము అనేకసార్లు ప్రభుత్వానికి వినతిపత్రాలు సమర్పించాం. కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని ఒత్తిడి చేశామన్నారు. అయినా రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదు.ఈ సంవత్సరం ప్రారంభంలోనే మేము అధికారులను కలిసి మరోసారి విజ్ఞప్తి చేశాం. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడే పరిస్థితి మళ్లీ ఏర్పడకూడదని చెప్పాం. కానీ ఈ 10 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ బిసి గురుకులాలలో దాదాపు 10మంది విద్యార్థులు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వారిలో ఏడుగురు ఇప్పటికే మృతి చెందగా, ఇద్దరు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఒక విద్యార్థికి రెండు కాళ్లు, నడుము విరిగిపోయిన పరిస్థితి విషమంగా ఉంది. రాష్ట్రంలోని దాదాపు 70 బిసి గురుకులాలలో తగిన నీటి సౌకర్యం లేదని, వేలాది మంది విద్యార్థులు ఉన్న చోట్ల కనీస వసతులు లేవు అన్నారు. ఈ పరిస్థితులను బిసి కమిషన్ గమనించి, ప్రత్యక్షంగా పరిశీలించి, వెంటనే రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని మేము విజ్ఞప్తి చేశాం. ఈ విద్యార్థుల జీవితాలను కాపాడేందుకు బిసి కమిషన్ ముందుండి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తగిన చర్యలు తీసుకునేలా చూడాలని కోరామన్నారు. దీనికి బిసి కమిషన్ చైర్మన్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

# ఐదు గ్రామాలకు త్వరలో నక్షా మ్యాప్‌లు

## ఆ గ్రామాల్లో సర్వేమ్యాప్, భూధార్ అమలుకు యోచన: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



బుధవారం సచివాలయంలో అధికారులతో కలిసి సమీక్షి నిర్వహిస్తున్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,జూలై 23,ప్రభాతవార్త:** దశాబ్దాలుగా రాష్ట్రంలో నక్షా లేని 413 గ్రామాలకు గాను ఐదు గ్రామాలలో ప్రయోగాత్మకంగా చేపట్టిన రీసర్వేను విజయవంతంగా పూర్తిచేశామని వీలైనంత త్వరితగతిన 5 గ్రామాల్లో సర్వే బౌండరీస్ యాక్ట్ ప్రకారం నక్షా మ్యాప్‌నకు తుదిరూపునిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో రీసర్వేపై సిఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి వి.లోకేష్ కుమార్, సర్వే ల్యాండ్‌సెటిల్‌మెంట్ కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాం కాలం నుంచి 413 గ్రామాలకు నక్షాలు లేవని గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఈ గ్రామాలను గాలికి వదిలేసిందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దీనికి పరిష్కారం చూపాలన్నలక్ష్యంతో ప్రయోగాత్మకంగా మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం సలార్ నగర్, జగిత్యాల్ జిల్లా భీర్పూర్ మండలం కొమ్మనాపల్లి ( కొత్తది) ,ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం ములుగుమడ, ములుగు జిల్లా వెంకటాపురం మండలం నూగురు, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి మండలం షాహిద్ నగర్ గ్రామాల్లో డ్రోన్, ఏరియల్ మరియు ప్యూర్ గ్రౌండ్ ట్రూతింగ్ రోవర్ పద్ధతుల్లో సర్వే నిర్వహించామని తెలిపారు. నిబంధనల ప్రకారం భూ యజమానులకు నోటీసుల జారీ చేయడం, గ్రామ సభలు నిర్వహించి యజమానుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకొని ప్రతి ఒక్కరి భూములకు సర్వే హద్దులను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ 5 గ్రామాల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన గ్రామాల్లో కూడా రీసర్వే నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రజల మనోభావాలు, ఆలోచనలకు అనుగుణంగా వారు సంతృప్తి చెందే విధంగా నక్షామ్యాప్ ఉండాలని అధికారులకు సూచించారు.ప్రభుత్వం ఏం చేసినా అంతిమంగా సామాన్య ప్రజలు, రైతుల సంతోషమే ప్రధానమన్నారు.భూములు అమ్మకం, కొనుగోలు సందర్భంలో హద్దులతో కూడిన సర్వే మ్యాప్ ను ఖచ్చితంగా జత పరచాలని అలాగే దేశంలో ప్రతి పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో భూములకు కూడా భూదార్ నెంబర్ కేటాయించాలని భూభారతి చట్టంలో స్పష్టం చేయడం జరిగిందని ఈ ఐదు గ్రామాలలో ఈ రెండు అంశాలను అమలు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ఈ ఐదు గ్రామాలలో ఐదు గుంటలకు పైగా ఉన్నభూములకు కొత్తగా సర్వేనెంబర్లు ఇవ్వాలని, అలాగే రెవెన్యూ, ఫారెస్ట్, దేవాదాయ, వక్ఫ్ భూములు ఉంటే వాటి వివరాలను కూడా రికార్డులలో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ప్రసన్న లక్ష్మీ,5 గ్రామాలకు చెందిన ఆర్డీవోలు, తహశీల్దార్లు, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్లు, సర్వే నిర్వహించిన ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

### బిజెపిలో చేరిన మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజవర్గం నాయకులు



**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాబోయే రోజుల్లో నాయకలు, కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్‌రావు అన్నారు. బుధవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు. యూపిఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు జరిగిన అనేక ఘటనలు చూశామని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతుందన్నారు. అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయని అన్నారు. రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు అని, కేంద్రం సరఫరా చేసిన యూరియా 12.02 లక్షల మెట్రిక్ టన్నులు అన్నారు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా అన్నారు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే అని అన్నారు. కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్‌కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే కారణం అన్నారు. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిరక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం అన్నారు. యూరియా బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉందని, అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో అపోహలు సృష్టిస్తుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్‌గా పేరుగాంచిందని, అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారని అన్నారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు, వార్డు మెంబర్ స్థాయి నుంచి జెడ్‌పిటిసి స్థాయివరకు సిద్ధంగా ఉండాలన్నారు. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి డిమాండ్ చేస్తుందన్నారు. అయినా దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బిజెపిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు. రాష్ట్రంలో బిజెపికి మంచి వాతావరణం ఉందన్నారు. నాయకులు, కార్యకర్తలు మధ్య ఎలాంటి మనస్పర్థలు లేకుండా కలిసిమెలిసి పని చేసి బిజెపిని గెలిపించాలి. బిజెపి మనకు తల్లిలాంటి పార్టీ అన్నారు. అలాంటి పార్టీకి ఎవరూ కూడా ద్రోహం చేయరాదన్నారు. మహబూబ్ నగర్ ఎంపి స్థానంతో పాటు మున్సిపాలిటీలు, నారాయణ పేట మున్సిపాలిటీ, మక్తల్ చైర్మన్ స్థాయిలలో బిజెపి విజయాలు సాధించిందన్నారు. రానున్న రోజుల్లో బిజెపి రాష్ట్రంలో మరింత బలమైన వాతావరణం ఉందని, అందుకే కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారంతో ప్రజలను మభ్యపెడుతుందన్నారు. గతంలో నేను ఎమ్మెల్సీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించాను. ఆ సమయంలో మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజలు నాపై విశేష ఆదరణ చూపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కసరత్తు

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రెండు రోజుల్లో ఐదు జిల్లాల్లో పర్యటనలు

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బిజెపి శ్రేణులనుసమాయత్తం చేయడం లక్ష్యంగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు జిల్లాల్లో పర్యటించనున్నారు. జూలై 26, 27 తేదీల్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో విస్తృత పర్యటన నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల పర్యటనలో రాష్ట్ర అధ్యక్షులు బిజెపి శ్రేణులతో కార్యకర్తల సమ్మేళనాలు నిర్వహించి, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నారు. ఈ పర్యటనలో మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ, రాష్ట్ర నాయకులు, ఆయా జిల్లాల అధ్యక్షులు పాల్గొంటారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా ముఖాముఖి సమావేశాలు జరిపి, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందుల గురించి స్వయంగా అడిగి తెలుసుకోనున్నారు. పర్యటన షెడ్యూల్ జూలై 26వ తేదిన మహబూబ్ నగర్, నారాయణపేట జిల్లాలు, జూలై 27వ తేదిన గద్వాల, వనపర్తి, నాగర్‌క ర్నూల్ జిల్లాల్లో పర్యటన కొనసాగనుందని బిజెపి తెలంగాణ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# రాష్ట్రానికి, కేంద్రానికి మధ్య వారధిగా ఉంటా

## తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు

**హైదరాబాద్ (నాంపల్లి), జూలై 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్ష పదవిని స్వీకరించిన తర్వాత తొలి రాజకీయేతర సభలో పాల్గొన్న ఎన్.రామచందర్‌రావు బుధవారం సాయంత్రం ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఎఫ్‌టిసిసిఐ నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ పరిశ్రమల సమస్యలను కేంద్రానికి చేరచేసే ఒక వారధిగా పనిచేస్తానని భరోసా నిచ్చారు. తెలంగాణలో సమగ్ర పారిశ్రామిక అభివృద్ధికి రోడ్‌మ్యాప్ అనే అంశంపై ఎంఎస్‌ఎంఈ రంగంపై దృష్టిపెడుతూ ఈ ఇంటరాక్టివ్ సమావేశం జరిగింది. బిజెపిని కార్పొరేట్‌లకు అనుకూల ప్రభుత్వమని అంటారు కానీ పరిశ్రమలు లేకుండా దేశాన్ని నడిపించగలమా అని ప్రశ్నించారు. చిన్నా పెద్దా పరిశ్రమలే ఉపాధి, ఆర్థికాభివృద్ధికి మూలస్తంభాలని, వీటివల్లే ఆదాయ వనరులు, ఉత్పత్తి, పన్నులు, సంపద పెరుగుతుందని పేర్కొన్నారు. విదేశాల్లో ఎన్‌ఆర్‌ఐలు ఎంతగొప్పగా ఎదుగుతున్నారో అదేస్థాయిలో భారతదేశంలో కూడా ఎదగాలంటే పాలసీలు మరింత అనుకూలంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ఎఫ్‌టిసిసిఐ అధ్యక్షుడు ఆర్.రవికుమార్ పరిశ్రమలతో రాజకీయ పార్టీలకు నిరంతర సంభాషణ అవసరమన్నారు. ఎఫ్‌టిసిసిఐ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాస్ అభివృద్ధి హైదరాబాద్ చుట్టుపక్కల 5 జిల్లాలకే పరిమితమైందని, రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా సంపన్న జిల్లాకాగా ఆదిలాబాద్ అత్యంత వెనుకబడిన జిల్లాగా ఉన్న అసమానతలు ఉండకూడదన్నారు. స్థానికంగా ఉత్పత్తులను ప్రోత్సహించాలని, మహిళల ఉపాధి ఒక్కకెంకనుండి పెరగాలని, స్కిల్ డెవలప్‌మెంట్ పట్ల మళ్లీ పరిశీలన అవసరమని అభిప్రాయపడ్డారు. అనంతరం పరిశ్రమల ప్రతినిధులు తమ అభిప్రాయాలు వెల్లడించారు.



# నిండుకుండలా శ్రీశైలం డ్యామ్

## రెండు గేట్ల ద్వారా సాగర్‌కు నీటి విడుదల

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూలై 23, ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా డ్యాం జలకళను సంతరించుకున్నది. దీంతో రెండోసారి ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 39,746 క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 36,975 క్యూసెక్కుల వరద జలాశయానికి చేరుకుంటున్నది. డ్యాంనుంచి 76,739క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి. రెండు గేట్లు 10అడుగుల మేర ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులకుగానూ 883.70అడుగులకు చేరగా, 215.8070 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 208.2841 టీఎంసీలకు చేరింది. పవర్‌హౌజ్‌కు 66,827 క్యూసెక్కులు విడుదల చేయగా కుడి,ఎడమ జల విద్యుత్ కేంద్రాల వద్ద విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతున్నది.

# ఎమ్మెల్యే పిఎ హరిబాబు అరెస్టు

## డబుల్ బెడ్ ఇళ్లు ఇప్పిస్తానని రూ.83 లక్షలు వసూలు



కుత్బుల్లాపూర్ ఎంఎల్ఏ పి.ఎ.బొమ్మిడిశెట్టి హరిబాబును అరెస్టు చేస్తున్న జీడిమెట్ల పోలీసులు

**కుత్బుల్లాపూర్, జూలై 23 ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు కె.పి.వివేకానంద్ వద్ద పి.ఎగా పనిచేసిన వ్యక్తి డబుల్‌బెడ్‌రూమ్‌లు మంజూరీ చేయిస్తామని చెబుతూ లంచావతారమెత్తి అడ్డంగా దొరికిపోయి కటకటాల పాలైన సంఘటన తీవ్ర వివాదాస్పదంగా మారింది. అయితే తమవద్ద పిఎగా పనిచేసి ఇలాంటి ఆరోపణలు వచ్చిన సంవత్సరం క్రితమే విధులనుండి తొలగించామంటూ ఏకంగా ఎంఎల్ఎ కె.పి.వివేకానంద్ మీడియాకు ప్రెస్‌నోట్ విడుదల చేయడం కొసమెరుపు. బాలానగర్ సహాయ పోలీసు కమిషనర్ నరేశ్‌రెడ్డి తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కుత్బుల్లాపూర్ శాసన సభ్యులు కె.పి.వివేకానంద్ వద్ద పి.ఎ.గాపని చేస్తున్న బొమ్మిడిశెట్టి హరిబాబు కంప్యూటర్ ఆపరేటర్‌గానూ, పింఛన్లు, డబుల్‌బెడ్‌రూమ్‌ల దరఖాస్తులతోపాటు ఎంఎల్‌ఓకు వచ్చే వివిధ ఫిర్యాదులపై ఉన్నతాధికారులకు దరఖాస్తులను బట్వాడా చేస్తుంటాడు. అయితే గత సంవత్సరం తనవద్ద లక్ష రూపాయలు నగదు డబుల్‌బెడ్‌రూమ్‌లను మంజూరీ చేయిస్తానని గిరినగర్ సంక్షేమ సంఘానికి చెందిన తైలంరమేష్ వద్ద వసూలు చేశాడు. డబుల్‌బెడ్‌రూమ్ తనకు ఎంతకూ మంజూరీ కాకపోవడంతో బాదితుడు పలుమార్లు వత్తిడితెచ్చినా ఫలితంలేకపోవడంతో జూలై 14న జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించాడు.

ఈమేరకు జీడిమెట్ల సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డంమల్లేశ్ ఆధ్వర్యంలో కేసు నమోదుచేసుకుని విచారించగా సదరు ఫిర్యాదు దారుడినుండేకాక చాలమందివద్ద డబుల్‌బెడ్‌రూమ్‌లను ఇప్పిస్తామని చెప్పి వసూళ్ల చేశాడన్న ఆరోపణలు వచ్చాయి. దీనితో బాలానగర్ సమయ పోలీసు కమిషనర్ నరేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో విచారణ జరపగా మొత్తం 84 మందివద్ద ఒక్కొక్కరివద్ద లక్ష రూపాలయ నుండి ఆపై మొత్తంలో వసూళ్లకు పాల్పడ్డట్లు ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. మొత్తం ఎనమిది మందివద్ద ఎంఎల్ఏ పి.ఎ. సుమారు లక్ష రూపాయల చొప్పున అందించినట్లు తెలిపారు. డబుల్‌బెడ్‌రూమ్‌ల పేరుతో వసూలు చేసిన రు.లు.84లక్షల వ్యయంతో కుత్బుల్లా పూర్ గ్రామ సమీపంలోని భూమ్‌రెడ్డినగర్‌లో ఇంటిని నిర్మిస్తున్నట్లు తమ విచారణలో తెలిసిందని బాలానగర్ ఏసిపి నరేశ్‌రెడ్డి వివరించారు.

# రాష్ట్రంలో మేలు రకాల చేపలపై పరిశోధనలు

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** చేపల సాగులో పెట్టుబడులను తగ్గించి అధిక దిగుబడులను ఇచ్చే మేలురకం చేపల రకాలను అభివృద్ధి చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పాలేరు మత్స్య పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు తక్కువ కాలంలో మేలైన దిగుబడి వచ్చే రకాలపై పరిశోధనలు చేస్తున్నారు. చెరువుల్లో పెంచుతున్న చేపలకు రోగాలు రావడం, వాటి ఎదుగుదలలో లోపం వంటి సమస్య లతో దిగుబడులు తగ్గి మత్స్యకారులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యను ఎదుర్కొనేం దుకు జన్యుపరంగా అభివృద్ధి చేసిన జీఐఐ కట్ల (బొచ్చ), జీఐఎఫ్‌టీ తిలాపియా, అమూర్ కామన్‌కార్ప్ (బంగారు తీగ), జయంతి రోహో (రవ్వ),జీఐఐ స్కాంపి ప్రత్యామ్నాయ జాతులైన రూప్‌చంద్, పెరల్ స్పాట్, మంచినీటి పండు గప్ప, రెట తిలాపియా రకాలపై పాలేరులో శాస్త్రవేత్తలు నిరంతరం పరిశోధనలు జరుపుతున్నారు. ఈ చేపలు ఇక్కడి వాతావరణానికి తట్టుకుంటాయా లేదా వ్యాధి నిరోధకశక్తి, మేత విధానం, పోషకాలు, అధిక దిగుబడులు వంటి వివిధ రకాలపై పరిశోధనలు చేస్తున్నారు.

# కొత్తగా నిజామాబాద్‌లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఆయిల్ పామ్ విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించిన సర్కారు రాష్ట్రంలో మరో పామాయిల్ పరిశ్రమను ఏర్పాటు చేసేందకు చర్యలు చేపట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే ఆరు ప్రాంతాల్లో ఈ పరిశ్రమల నిర్మాణాలు పురోగతిలో ఉండగా, కొత్తగా నిజామాబాద్ జిల్లాలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

చెరుకు సాగుకు చిరునామాగా ఉండే ఉమ్మడి నిజామాబాద్ జిల్లాతో పాటు, మెదక్ జిల్లా రైతులను ఆయిల్ పామ్ సాగువైపు మళ్లించడమే లక్ష్యంగా ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు ఇప్పటికే సిద్ధం చేసింది. దీన్ని తొలుత నిర్మల్ జిల్లాలో ఏర్పాటుచేయాలని ప్రతిపాదనలు రాగా, అక్కడ ఉద్యానశాఖ అధికారులు సర్వే నిర్వహించారు. కానీ అక్కడ ఫ్యాక్టరీ మనుగడ సాధించటం కష్టమని తేలడంతో వెనక్కితగ్గారు.

# అణు విద్యుత్ 100 గిగా వాట్లకు పెంపు

**థర్మల్ ప్లాంట్లు అణు యూనిట్లుగా మార్పు**

**దేశ వ్యాప్తంగా 10 ప్లాంట్లు ఎంపిక**

**అణు విద్యుత్ సభ్యులతో కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను అధిగమించడంతో పాటు, మిగులును సాధించే దిశగా కేంద్రం చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఉన్న 8.8 గిగావాట్ల నుండి 2047 నాటికి 100 గిగావాట్ల అణు విద్యుత్ సామర్థ్యాన్ని చేరుకోవాలనే కేంద్రం యొక్క ప్రతిష్టాత్మక లక్ష్యంలో భాగంగా కాలపరిమితికి దగ్గరగా ఉన్న పాత థర్మల్ విద్యుత్ ప్లాంట్లను అణు విద్యుత్ యూనిట్లుగా మార్పు చేయాలనని కీలక నిర్ణయం తీసుకుంది. 2032 నాటికి మొదట 22 గిగావాట్ల అణు విద్యుత్‌సామర్థ్యాన్ని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇంధన మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం దేశంలో మొత్తం స్థాపిత విద్యుత్ సామర్థ్యం ఇప్పుడు 484.82 గిగావాట్లుగా ఉంది. వీటిలో 184.62 గిగావాట్ల పునరుత్పాదక శక్తి, 49.38 గిగావాట్ల పెద్ద జల విద్యుత్, 8.78 గిగావాట్ల సామర్థ్యం కలిగిన అణు విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు ఉండగా, బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువు వంటి శిలాజ ఆధారిత ఉష్ణ విద్యుత్‌కు సంబంధించి 242.04 గిగావాట్ల సామర్థ్యం కలిగిన యూనిట్లు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2047 నాటికి దేశంలో 10 పాత థర్మల్ ప్లాంట్లను అణు విద్యుత్ యూనిట్లుగా మార్చనుంది. విద్యుత్ యూనిట్లలో తిరిగి ఉపయోగించేందుకు వివిధ ప్రాంతాల్లోని 10 పాత లేదా రిటైర్డ్ థర్మల్ విద్యుత్ కేంద్రాలను గుర్తించింది. తనిఖీ తనిఖీ చేసి ప్రాథమికంగా అణు విద్యుత్ కేంద్రాల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలపై భారత అణు విద్యుత్ సంస్థ సభ్యులతో కూడిన సైట్ ఎంపిక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ గుర్తించిన ఆయా ప్రదేశాలను తనిఖీల తర్వాత తుది నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ప్రక్రియలో మొదటి అడుగు. అణు విద్యుత్ ప్లాంట్ల ఎంపిక థర్మల్ యూనిట్ల ఏర్పాటు కంటే చాలా కఠినమైనదని, కాబట్టి ప్రక్రియకు సమయం పడుతుందని పేర్కొన్నాయి. ప్రాథమికంగా స్థల ఎంపిక ప్రక్రియ ప్లాంట్ల భూకంప తీవ్రత, నీటి లభ్యత మరియు సమీపంలోని నివాస స్థలంపై ఆధారపడి ఉంటుంది. అయితే తుది నిర్ణయం తీసుకునే ముందు అణు విద్యుత్ ప్లాంట్ చుట్టూ కనీసం 1 కిలోమీటర్ల పరిధికి లోడిన మండలాలను గుర్తించడం, ప్రజా నివాసాలకు నిషేధం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుందని అధికారవర్గాలు తెలిపాయి. విద్యుత్ మంత్రిత్వ శాఖ మార్గదర్శక థర్మల్ యూనిట్లలో చిన్న మాడ్యులర్ రియాక్టర్లను ఏర్పాటు చేయడంతో సహా, పరిమాణం మరియు వనరుల లభ్యత ఆధారంగా, అణు విద్యుత్ ఉత్పత్తి యొక్క వివిధ పద్ధతులను అంచనా వేస్తోంది. ఇప్పటికే దీనికి సంబంధించి గుజరాత్‌లోని వాన్‌కోరీ థర్మల్ పవర్ ప్లాంట్‌ను కూడా ఒక బృందం సందర్శించింది. ఈ సైట్‌లో ఒక్కొక్కటి 210 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఏడు యూనిట్లు ఉన్నాయి. మిగిలిన పాత థర్మల్ యూనిట్ల ప్రాంతాలను అణు విద్యుత్ కమిటీ పరిశీలించి తుది నిర్ణయం తీసుకోనున్నట్లు కేంద్ర ఇంధన మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

## ఢిల్లీలో సైబర్ పోలీసుల చేతివాటం
## జప్తు చేసిన రూ. 2 కోట్లతో ఎస్ఐలు పరార్

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** చట్టాన్ని పరిరక్షించాల్సిన వారే నేరానికి పాల్పడితే...? నిందితుల నుంచి జప్తు చేసి బాధితులకు అందజేయాల్సిన సొమ్మును కాజేసి దొంగతో ఉడాయిస్తే...? వినడానికి కూడా ఇది ఆసక్తిగా ఉన్నా దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఘటన జరిగింది. సైబర్ నేరాల విభాగంలో ఆరతిరెన ఒ పురుష ఎస్ఐతో పాటు ఆయనకు డిప్యూటీగా వున్న మహిళా ఎస్ఐ ఏకంగా రెండు కోట్ల రూపాయలతో ఉడాయించిన వైనం ఢిల్లీ పోలీసు విభాగంలో కలకలం రేపింది. అయితే వీరిని మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో అరెస్టు చేశారు. వివరాలు ఇలావున్నాయి. ఢిల్లీ సైబర్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐగా వున్న అంకుర్ మాలిక్ సైబర్ నేరాల పరిష్కారంలో దిట్టగా పేరొందాడు. అనేక మంది సైబర్ నేరగాళ్లను ఇతను అరెస్టు చేయడంతో పాటు బాధితులు పోగొట్టుకున్న సొమ్మును తిరిగి వెనక్కురప్పించి వారికి అందజేయడంలో కీలక పాత్ర వహించాడు. అయితే కొం తకాలంగా మాలిక్ సైబర్ నేరగాళ్ల నుంచి జప్తు చేసిన సొమ్మును బాధితులకు అందించే క్రమంలో చేతివాటం ప్రదర్శించ సాగాడు. ఈ విషయం ఎవ రికీ తెలియకుండా, కనీసం అనుమానం రాకుండా జాగ్రత్తలు తీసుకున్నాడు. ఈ క్రమంలో నకిలీ ఫిర్యాదుదారులను సృష్టించి వారి పేరిట బ్యాంకు ఖాతాలు తెరిచాడు. సైబర్ నేరగాళ్ల నుంచి తాను జప్తు చేసిన రెండు కోట్ల రూపాయలను మాలిక్ ఈ ఖాతాలకు మళ్లించాడు. అయితే వారం రోజుల నుంచి మాలిక్ ఉన్నట్లుండి డ్యూటీకి రావడం మానేశాడు. మాలిక్‌తో పాటు అతని బ్యాచ్‌మెట్ అయిన మహిళా ఎస్ఐ నేహా పునియా కూడా డ్యూటీలకు డుమ్మా కొట్టింది. దీనిపై ఢిల్లీ పోలీసులు ఆరా తీయగా సైబర్ నేరగాళ్ల నుంచి మాలిక్ జప్తు చేసిన రెండు కోట్ల రూపాయల గోల్‌మాల్ బయటపడింది. కాగా తాను కాజేసిన డబ్బులతో మాలిక్ తన సహచర ఎస్ఐ నేహా పునియాతో కలిసి గోవా, మనాలి, కాశ్మీర్ వంటి ప్రాంతాలలో పర్యటించాడు. వీరి ఆచూకీ కోసం గాలించగా చివరకు ఇండోర్‌లో వున్నట్లు తేలడంతో అక్కడ ఇద్దరిని అరెస్టు చేశారు. వీరి వద్ద నుంచి కోటి రూపాయలకు పైగా విలువచేసే బంగారు నగలు, 12 లక్షల రూపాయల నగదు, 11సెల్‌ఫోన్లను జప్తు చేశారు. నిందితులను కోర్టులో హాజరు పరిచి రిమాండుకు తరలించారు. ఈ ఘటనఢిల్లీలో తీవ్రసంచలనం రేపింది.

## మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలు: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం బ్యూరో, జూలై 23 ప్రభాతవార్త:** మహిళల చిరు నవ్వులే ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వాదాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలను చేసి ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఖమ్మం నగరం కొత్త బస్టాండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం పట్ల మహిళల అభిప్రాయాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనిత, జ్యోతి అనే మహిళలు, శ్వేత అనే విద్యార్థిని తమ కుటుంబానికి ఉచిత బస్సు ప్రయాణం పథకం వల్ల నెలకు 3 వేల రూపాయల వరకు ఆదా అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్, అర్బన్ తహసిల్దార్ సైదులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమితిభద్రతా మండలిలో మరోసారి పాక్‌కు భంగపాటు..



**న్యూయార్క్, జూలై 23:** అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్‌కు మరోసారి గట్టి భంగపాటు ఎదురైంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశాలు తీవ్రమైన మూల్యం చెల్లించక తప్పదని భారత్ హెచ్చరించింది. మతోన్మాదంలో మునిగిపోయి ఐఎంఎఫ్ నుంచి వరుస అప్పులు తీసుకుంటోందని దుయ్యబట్టింది. సమిఇ భద్రతా మండలిలో పాకిస్థాన్ అధ్యక్షతన వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవటం ద్వారా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలను ప్రోత్సహించాలనే అంశంపై జరిగిన సదస్సులో జమ్ముకశ్మీర్, సింధు నదీ జలాల అంశాన్ని పాకిస్థాన్ ప్రస్తావించగా భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ గట్టిగా తిప్పికొట్టారు. కశ్మీర్ వివాదాస్పద భూభాగం అనే విషయం ప్రపంచం మొత్తానికి తెలుసని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశంలో పాక్ విదేశాంగశాఖ మంత్రి ఇషాక్ దార్ వ్యాఖ్యానించారు. అలాగే సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడం సరికాదన్నారు. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ తీవ్రంగా స్పందించారు. పాక్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. అంతర్జాతీయ సమాజానికి ఆమోదయోగ్యం కాని పద్ధతులు పాటిస్తూ ధర్మోపదేశాలు చేయడం తగదని దాయాది దేశానికి దీటుగా బదులిచ్చారు. భారత్ పరిణతి చెందిన ప్రజాస్వామ్యం, అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ, సమ్మిళిత సమాజం వైపునకు దూసుకెళ్తోంది. మరోవైపు పాకిస్థాన్ ఉన్మాదం, ఉగ్రవాదంలో మునిగిపోయింది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) నుంచి వరుసగా అప్పులు తెచ్చుకుంటోంది. సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం ద్వారా పొరుగువారి స్ఫూర్తిని, అంతర్జాతీయ సంబంధాలను ఉల్లంఘించే దేశాలకు తీవ్రమైన జరిమానాలు వేయాలి. అంతర్జాతీయ సమాజానికి ఆమోదయోగ్యం కాని విధానాలను పాటిస్తూ, యూఎన్ కౌన్సిల్ సభ్యుడు ఇషాక్ దార్ ధర్మోపదేశం చేయడం తగదని ఐక్యరాజ్యసమితిలోని భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదానికి ప్రోత్సాహం నిలిపేసే వరకు 1960 నాటి సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించినట్లు చెప్పారు. పాక్, పీఓకేలోని ఉగ్రవాద శిబిరాలను లక్ష్యంగా చేసుకుని ఆపరేషన్ సిందూర్‌ను భారత్ చేపట్టిందని హరీశ్ వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడినవారు, దానికి ఆర్థిక సహాయం చేసినవారు, స్పాన్సర్లను జవాబుదారీగా ఉంచి వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ అభ్యర్థన మేరకే భారత్ సైనిక కార్యకలాపాలను నిలిపివేసిందన్నారు. పాకిస్తాన్ ప్రతినిధి చేసిన వ్యాఖ్యలకు నేను స్పందించాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితి ఏర్పాటై 80ఏళ్లు పూర్తవుతున్న తరుణంలో యూఎన్ చార్టర్ లో పొందుపరచిన బహుపాక్షికత, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవ డం ఎంతవరకు సాకారం అయ్యాయో ఆలోచించుకోవాలి. ఐక్యరాజ్యసమితి ఏర్పడిన తర్వాత మొదటి నాలుగు దశాబ్దాలు వలసరాజ్యాల నిర్మూలన, శీతల యుద్ధాన్ని చూసింది. దేశాల మధ్య వివాదాలు, సంఘర్షణలను అడ్డుకోవడంలో యూఎన్ పాత్ర కీలకం. వాస్తవానికి 1988లో యూఎన్ శాంతి పరిరక్షక దళాలకు నోబెల్ బహుమతి లభించింది. ఇటీవల కాలంలో సంఘర్షణలు, యుద్ధాల స్వభావం మారిపోయింది. సరిహద్దుల వెలుపల నిధులు, ఆయుధాల అక్రమ రవాణా, ఉగ్రవాదుల శిక్షణ, రాడికల్ భావజాల వ్యాప్తి, ఆధునిక డిజిటల్, కమ్యూనికేషన్ టెక్నాలజీల ద్వారా యుద్ధాలు జరుగుతున్నాయి. వివాదాలను శాంతియు తంగా పరిష్కరించుకోవడానికి ఇరు పార్టీలు ఒప్పుకోవాలని పర్వతనేని హరీశ్ వెల్లడించారు. అలాగే సమిఇ భద్రతా మండలిలో జరిగిన సమావేశంలో యూఎస్ ప్రతినిధి దోరతి షియా కీలక వ్యాఖ్యలు చేశారు. గత మూడు నెలల్లోనే ఇజ్రాయెల్ ఇరాన్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, రువాండా, భారత్ పాకిస్తాన్ మధ్య నెలకొన్న ఘర్షణలను అమెరికా మధ్యవర్తిత్వం వహించి తగ్గించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నాయకత్వంలో పలు దేశాల మధ్య ఉద్రిక్తలను తగ్గించామన్నారు.

## ఆల్‌ఖైదా ఉగ్రవాదులు నలుగురు అరెస్టు



**అహ్మదాబాద్, జూలై 23:** అల్ ఖైదా ఉగ్రవాద సంస్థ భారత్‌లో భారీ దాడులకు ప్లాన్ చేసింది. అయితే అల్ ఖైదా కుట్రను గుజరాత్ కు చెందిన ఏటీఎస్ పోలీసులు భగ్నం చేశారు. అల్ ఖైదాతో సంబంధం ఉన్న నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. వారిలో ఇద్దరిని గుజరాత్‌లో అరెస్ట్ చేయగా ఒకరిని ఢిల్లీలో, మరొకరిని నోయిడాలో అదుపులోకి తీసుకున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్థాన్‌లోని పలు ఉగ్రస్థావరాలను నేలమట్టం చేసింది. అల్ ఖైదాకు సంబంధించిన ఉగ్రవాద శిబిరాలపై కూడా భారత ఆర్మీ దాడులకు పాల్పడింది. ఆ సంస్థకు చెందిన పలువురు ప్రముఖులను మట్టుబెట్టింది. దాంతో అప్పట్లోనే అల్ ఖైదా భారత్‌కు వార్నింగ్ ఇచ్చింది. ఈ క్రమంలో ఇండియన్ ఇంటెలిజెన్స్ అధికారులు అప్రమత్తయ్యారు. దేశంలో ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెంచారు. ఫలితంగా ఇప్పటికే పలు ఉగ్రకుట్రలు భగ్నం అయ్యాయి. తాజాగా మరో నలుగురు ఉగ్రవాదులను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడ్డ నలుగురు ఉగ్రవాదులను మహమ్మద్ ఫైక్, మహమ్మద్ ఫర్దీన్, సెఫుల్లా కురేషి, జీషన్ అలీగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వారిని అధికారులు విచారిస్తున్నారు.

## తదుపరి సీఎం ఎవరన్న సర్వేలో తేజస్వి టాప్..!

**వెనకబడిన నితీశ్, మూడోస్థానంలో ప్రశాంత్‌కిశోర్**



**పాట్నా, జూలై 23:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు తరుముకొస్తున్న వేళ రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడి)కి ఓ సర్వే తీపి కబురు చెప్పింది. బీహార్ తదుపరి సీఎంగా ఎవరైతే బాగుంటుందనే విషయంలో తేజస్వియాదవ్ వైపే ఆ రాష్ట్ర ప్రజలు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారని, ఆ తరువాత స్థానంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఉన్నారని ఆ సర్వే పేర్కొంది. మూడో స్థానంలో జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకు ప్రశాంత్ కిషోర్ ఉన్నట్టు వెల్లడించింది. ఓట్ వైబ్ ఈ సర్వే నిర్వహించింది. సర్వే ఫలితాల ప్రకారం, సీఎం విషయంలో తేజస్వికి 32.1శాతం ప్రజలు అనుకూలంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. 25 శాతం ప్రజలు నితీష్ వైపు, 12.4 శాతం ప్రజలు ప్రశాంత్ కిషోర్ వైపు మొగ్గుచూపారు. ప్రశాంత్ కిషోర్ తరువాత నాలుగో స్థానంలో లోక్ జనశక్తి పార్టీ సుప్రీం చిరాగ్ పాశ్వాన్ నిలిచారు. ఆయన వైపు 9.4 శాతం ప్రజలు మొగ్గుచూపారు. యువకుల్లో తేజస్వికి మంచి పాపులారిటీ ఉన్నట్టు సర్వే తెలిపింది. ఆయన ముఖ్యమంత్రి అయితే బాగుంటుందని 25-34 సంవత్సరాల మధ్య ఉన్న 40 శాతం మంది యువకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. 22 మంది నితీష్ వైపు మొగ్గుచూపారు. అయితే, 55 ఏళ్లు పైబడిన 32.4 శాతం మంది ముఖ్యమంత్రిగా నితీష్ కొనసాగాలని కోరుకోగా, ఈ ఏజ్ గ్రూప్‌కు చెందిన 19.4 శాతం మంది తేజస్విని కోరుకున్నారు. సుదీర్ఘకాలంగా సీఎంగా ఉన్న నితీష్‌కు ఆదరణ తగ్గుతోందనే ప్రచారం కొద్దికాలంగా జరుగుతున్న క్రమంలో తాజా సర్వే వెలువడింది. అయితే బీజేపీ మాత్రం నితీష్ సారథ్యంలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు వెళ్తామని చెబుతోంది. నితీష్ తరచు పార్టీలు మారుస్తుంటారనే అభిప్రాయం ఉన్నప్పటికీ ఇక అలాంటిదేమీ జరగదని, తాను ఇక ఎన్నటికీ ఎన్డీయేలోనే ఉంటానని నితీష్ పలుమార్లు ప్రకటించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ ఇంకా ప్రకటించనప్పటికీ షెడ్యూల్ ప్రకారం అక్టోబర్‌నవంబర్ మాసాల్లో ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

## ఆన్‌లైన్ గేమ్‌లకు యువకుడు బలి

**మనోవేదనతో తాత మృతి**

**నారాయణపేట జిల్లా నర్వ మండలంలో ఘటన**



వెంకటేష్(ఫైల్)

**మహబూబ్‌నగర్ బ్యూరో, నర్వ, జూలై 23 ప్రభాతవార్త :** లూడో గేమ్ ఊబిలో చిక్కుకొని ఓ యువకుడు మృతి చెందగా అతడి మృతిని తట్టుకోలేక మనోవేదనతో అతడి తాత మృతి చెందిన సంఘటన నారాయణపేట జిల్లా నర్వ మండలం రాయికోడ్ గ్రామంలో వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వెంకటేష్ (23) అనే యువకుడు నాలుగు సంవత్సరాల క్రితం హైదరాబాద్ వెళ్లి రోస్ట్ కేఫ్‌లో తోటమాలిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో యువకుడు ఆన్లైన్ గేమ్స్ ఆడడం మొదలుపెట్టాడు. ఆన్ లైన్‌లోని ఓ యాప్‌లో లూడో గేమ్ ఆడి రూ.5 లక్షలు నష్టపోవడంతో ఎవరికీ చెప్పుకోవాలి, ఏమి చేయాలో తెలియని అయోమయ స్థితిలో ఉండిపోయాడు. ఈక్రమంలో తల్లిదండ్రులకు చెప్పాలో తెలియక శనివారం తీవ్ర మనోవేదన చెంది విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందాడు. ఈమేరకు పోలీ సులు కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం మృతదే హాన్ని వారి తల్లి తండ్రులకు అప్పగించారు. అతని స్వగ్రామం రాయికోడ్ లో సోమవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. వెంకటేష్ చనిపోయి ఐదు రోజులు కావడంతో కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సభ్యులు, బంధువుల తో పాటు యువకుని తల్లిదండ్రులు తాత పోతుల బాలప్ప (78) ఆచారం ప్రకారం మక్తల్ సంతకు వెళ్లి బుధవారం ఇంటికి తిరిగి వచ్చారు. అప్పటికే మనువడు మరణాన్ని జీర్ణించుకోని బాలప్ప మనో వేదనతో బుధవారం సాయంత్రం ఇంట్లోనే కుప్పకూలిపో యాడు. వైద్యులను పిలిపించి పరీక్షించగా అతను అప్పటికే మృతి చెందినట్లుగా గుర్తించారు. ఐదు రోజుల తేడాతో మన వడు. తాతా మృతి చెందడంతో వారి కుటుంబంలో రోదనలు మిన్నంటాయి.

## వసతి గృహాల్లో నాణ్యమైన బియ్యం అందిస్తాం

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**హైదరాబాద్, జులై 23, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ వసతి గృహాల్లో పౌర సరఫరాల శాఖతో సమన్వయం చేసి, నాణ్యమైన , ఫైన్ రకం బియ్యం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన ఎంసిహెచ్‌ఆర్‌డిలో సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలలో పని చేస్తున్న జోనల్ అధికారులు, ప్రిన్సిపాళ్ళతో ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతి గృహాల్లో ఇక నుండి అల్యూమినియం పాత్రలకు బదులుగా స్టీల్ పాత్రలలో వండాలనీ ఆయన ఆదేశించారు. ప్రతి హాస్టల్‌కు15 రోజులకొకసారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి వైద్య బృందం వచ్చి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామ మన్నారు.

## ప్రాణాలు హరిస్తున్న గడ్డి మందుపై నిషేధం విధించాలి

**లోక్‌సభలో కేంద్రాన్ని కోరిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై23:** తెలంగాణ రాష్ట్రంలో పారాక్వాట్ తాగి ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పంటల సాగులో కలుపు నివారణకు వినియోగించే అత్యంత విషపూరితమైన పారాక్వాట్ అనే గడ్డి మందును కొందరు క్షణికావేశంలో తాగి ప్రాణాలు కోల్పోతున్నారని, కేంద్ర ప్రభుత్వం దీనిని నిషేధించాలని ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి లోక్ సభలో కోరారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా బుధవారం 377 నిబంధన కింద ఈ అంశాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వైద్య చికిత్సలో విరుగుడు లేక తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ప్రాణాలు కోల్పోతున్న రైతులు, వ్యవసాయ కూలీలు, యువకుల సంఖ్య ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పారాక్వాట్ పై 60కి పైగా దేశాలు నిషేధం విధించాయని ఆయన తెలిపారు. దీని వినియోగంతో పర్యావరణానికి కూడా ముప్పు పొంచి ఉందని, గోధుమలు, పప్పు ధాన్యాలు వంటి ప్రధాన పంటల్లో ఈ గడ్డి మందు అవశేషాలు గుర్తించారని, ప్రజల ఆరోగ్యానికి కూడా హాని పొంచి ఉందని రఘురాం రెడ్డి లోక్ సభలో పేర్కొన్నారు. పారాక్వాట్ కు ప్రత్యామ్నాయ మందును అందుబాటులోకి తెచ్చి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఈ సందర్భంగా కేంద్ర రసాయనాలు, ఎరువులశాఖ మంత్రి జగత్ ప్రకాష్ నడ్డాను కోరారు. గడ్డిమందు నిషేధంపై కేంద్రం తీసుకునే నిర్ణయాత్మక చర్య మన వ్యవసాయాన్ని, సమాజ గౌరవాన్ని నిలబెడతాయని సూచించారు.

## ఈతకొలనుల్లా మారిన ఢిల్లీరోడ్లు

**న్యూఢిల్లీ, జూలై 23:** దేశ రాజధానిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు రోడ్లు జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో ఒక వ్యక్తి, కొందరు పిల్లలు ఈతకొట్టారు. ఢిల్లీలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వంపై ఆప్ నేతలు మండిపడ్డారు. ఢిల్లీలో బుధవారం కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. వర్షం నీటితో రోడ్లు నిండిపోయాయి. కాగా, పశ్చిమ వినోద్ నగర్‌లోని రోడ్డులో నడుం లోతుకుపైగా వర్షం నీరు నిలిచింది. దీంతో ఒక వ్యక్తి ఆ నీటిలో ఈతకొట్టాడు. కొందరు పిల్లలు కూడా ఆ నీటిలో ఆడారు. పట్పర్‌గంజ్‌లోని జాతీయ రహదారి 24లో గాలి టబ్‌లో ఒక మహిళ విహరించింది. మేం పశ్చిమ వినోద్ నగర్‌లో ఉన్నాం. ఇక్కడ నీరు నిలిచిపోలేదని మా ఎమ్మెల్యే చెబుతున్నారు. నేను ఈత కొట్టి మీకు చూపిస్తా అని ఒక వ్యక్తి స్థానిక బిజెపి ఎమ్మెల్యేపై మండిపడ్డాడు. మరోవైపు ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ఎమ్మెల్యే అతిషి, ఆ పార్టీ నేతలతోపాటు కాంగ్రెస్‌నేతలు కూడా ఈ వీడియో క్లిప్స్‌ను సోషల్ మీడియాలో షేర్ చేశారు. సిఎం రేఖా గుప్తా నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని వారు దుయ్యబట్టారు. ఢిల్లీలో చాలా స్విమ్మింగ్ పూల్స్ ప్రారంభించినందుకు సీఎం రేఖా గుప్తాకు అభినందనలని విమర్శించారు. గత ప్రభుత్వం రోడ్ల ఆధునీకరణను విస్మరించిందని, నాలుగునెలలే అయినా మా ప్రభుత్వం సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్నదంటూ బిజెపి నేతలు కౌంటర్ ఇచ్చారు. మరోపక్క హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి.

## శక్తివంతమైన పాస్‌పోర్టుల జాబితాలో మెరుగుపడుతున్న భారత్

**న్యూఢిల్లీ, జూలై 23:** ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్‌స్థానం గతేడాదితో పోలిస్తే కాస్త మెరుగుపడింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈసారి మూడు స్థానాలు మెరుగుపడి 77వ స్థానానికి చేరింది. అయితే, వీసా రహితంగా ప్రయాణించగల దేశాల సంఖ్య మాత్రం 62 నుంచి 59కి తగ్గింది. మలేసియా, ఇండోనేసియా, మాల్దీవులు, థాయ్‌లాండ్ వంటి దేశాలు వీసా లేకుండా ప్రవేశాన్ని అనుమతిస్తుండగా, శ్రీలంక, మకావు, మయన్మార్ వంటి కొన్ని దేశాలు భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితాలో సింగపూర్ పాస్‌పోర్టు అగ్రస్థానంలో నిలిచింది. గతేడాది ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, సింగపూర్, స్పెయిన్ సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. అయితే, ఈ సారి సింగపూర్ మాత్రమే టాప్ ర్యాంక్ సాధించింది.

ఈ దేశ పాస్‌పోర్టుతో 193 దేశాలకు వీసా అవసరం లేకుండానే ప్రయాణించొచ్చు. ఇక ఈ జాబితాలో జపాన్, దక్షిణ కొరియా దేశాలు రెండోస్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 190 దేశాలను చుట్టిరావొచ్చు. డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, స్పెయిన్‌లు మూడో స్థానంలో ఉన్నాయి. ఈ దేశాల పాస్‌పోర్టులతో 189 దేశాల్లో వీసా లేకుండానే ప్రయాణాలు సాగించొచ్చు. ఆస్ట్రియా, బెల్జియం, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, స్వీడన్ సంయుక్తంగా 4వ స్థానంలో నిలిచాయి. న్యూజిలాండ్, గ్రీస్, స్విట్జర్లాండ్ 5వ స్థానంలో ఉన్నాయి. ఈ జాబితాలో అఫ్గానిస్థాన్ చిట్ట చివరి స్థానంలో నిలిచింది. ఆదేశ పాస్‌పోర్టుతో కేవలం 25 దేశాలకు మాత్రమే వీసా ఫ్రీ ఎంట్రీ ఉంటుంది.

## వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్‌ను ప్రోత్సాహించాలన్నది మోడి ఆలోచన: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 23 ప్రభాతవార్త:** వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులపై విద్యుత్ భారం పడకుండా ఉంటుందన్నది ప్రధానమంత్రి నరేంద్రమోడి ఆలోచన అని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి మోడి ఆలోచనల మేరకు కేంద్ర ప్రభుత్వం పిఎంకుసుమ్ పథకాన్ని తీసుకొచ్చిదన్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి డిసెంట్రలైజ్డ్ గ్రిడ్ అనుసంధానిత సౌర విద్యుత్ ప్లాంట్ల కోసం అదనంగా 450 మెగావాట్ల సామర్థ్యాన్ని ఆమోదించడంతో పాటుగా, రాష్ట్రానికి 20,000 సోలార్ అగ్రికల్చర్ పంప్‌సెట్లను కేటాయించడం పట్ల కేంద్ర రెన్యూవబుల్ ఎనర్జీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి ధన్యవాదములు తెలిపారు. తెలంగాణలో సౌరవిద్యుత్ ఉత్పత్తికి విస్తృతమైన అవకాశాలున్న నేపథ్యంలో తెలంగాణకు ఇదొక సువర్ణావకాశంగా మారనుందని, కేంద్ర ప్రభుత్వం నిరంతరం తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్న ప్పటికీ, పిఎం కుసుమ్ పథకాన్ని తెలంగాణలో అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందన్నారు. ఈ పథకం 2026లో ముగియనున్నందున, కనీసం ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని తెలంగాణ ప్రయోజనాలను కాపాడే విషయంలో ముందుకు రావాలని, రాష్ట్ర రైతులకు పథకం ప్రయోజనాలను అందజేయాలని కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల వేళ వరాలు
## 25న రాష్ట్ర కేబినెట్ సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై23:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల గడువు సమీపిస్తున్న వేళ వరాలు ప్రకటించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది కుటుంబాలకు ఊరట కలిగించే అంశంపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకోనుంది. తెలంగాణలో మహిళలకు ఆర్థిక భరోసా అందించే లక్ష్యంతో ప్రభుత్వం కొత్త స్కీమ్‌పై దృష్టి పెట్టింది. ఈ నెల 25న సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో కేబినెట్ సమావేశం జరుగనుంది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేబినెట్ భేటీలో మహాలక్ష్మి పథకంలో భాగంగా 18 ఏళ్లు దాటిన యువతులు, మహిళలకు నెలకు రూ.2,500 అందించే ప్రతిపాదనకు ఆమోదం లభించే అవకాశం ఉందని తెలుస్తోంది.

## కర్ణాటక బేకరీల్లో టీ, కాఫీలు ఇకపై బంద్..

**జీఎస్టీ అధికారులు నోటీసులతో వేధిస్తున్నారని నిరసన**

**బెంగళూరు, జూలై 23:** కర్ణాటకలో చిరువ్యాపారులు జీఎస్టీ అధికారులు తమను వేధిస్తున్నారంటూ వినూత్న నిరసన తెలిపారు. రాష్ట్రంలోని బేకరీల్లో టీ, కాఫీ, పాల విక్రయాలు నిలిపివేయాలనినిర్ణయించారు. జీఎస్టీ అధికారులు చిరువ్యాపారులైన మాకు నోటీసులు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేసారు. బుధవారం బ్లాక్ బ్యాండ్‌లు ధరించారు. ఏబేకరీలో కూడా పాలవిక్రయాలుజరపలేదని తెలిపారు. నిరసనకు గుర్తుగా బ్లాక్ టీమాత్రమే అమ్ముతున్నట్లు కార్మిక హక్కుల కార్యకర్త రవిశెట్టి చెప్పారు. మిగిలిన వ్యాపార కార్యకలాపాలు యధావిధిగా కొనసాగుతున్నాయి. బేకరీ చిరుదుకాణాల కౌంటర్లలోనే నిరసనల ప్రభావం కనిపిస్తున్నది. తమ అసమ్మతిని తెలియజేసేలా ట్రేడర్లు బ్లాక్‌టీ, బ్లాక్ కాఫీని మాత్రమే విక్రయిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ విభాగం నోటీసులు వెనక్కి తీఉకోకపోతే తమ ఆందోళనలు ఉధృతంచేస్తామన్నారు. ఈక్రమంలో చిరువ్యాపారులతో చర్చించేందుకు సీఎం సిద్ధరామయ్య తన ఇంట్లోనే సమావేశం ఏర్పాటుచేసారు. యుపిఐ డిజిటల్‌చెల్లింపుల ఆధారంగా జీఎస్టీ విభాగం ఈ నోటీసులు జారీచేస్తోంది. ఆన్‌లైన్‌పేమెంట్ల విలువ రూ.20 లక్షలు, రూ.40 లక్షలు దాటిన వ్యాపారులకు అధికారులు నోటీసులు ఇస్తున్నారు. నాలుగేళ్లలో 1.63 కోట్ల విలువైన లావాదేవీలు జరిగాయని, రూ.29 లక్షల జీఎస్టీ కట్టాలని తనకు నోటీసు వచ్చిందని ఒక కూరగాయల వ్యాపారి వాపోయారు.

## ఆగస్టు 2న పిఎం కిసాన్ 20వ విడత నిధుల విడుదల

**హైదరాబాద్, జూలై 23, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద అగస్టు 2వ తేదీన అన్నదాతల ఖాతాల్లో పెట్టుబడి సాయం జమకానుంది. ఈ మేరకు దీనికి సంబంధించి 20వ విడత సహాయ నిధుల విడుదల తేదీ దాదాపు ఖరారైంది. దేశంలోని రైతులకు అందించే పీఎం కిసాన్ యోజన ఆగస్టు 2న అన్నదాతల అకౌంట్లో జమ కానున్నాయి. ప్రధానమంత్రి మోడీ వారణాసి పర్యటన ఆగస్టు 2న ఉండగా అదే రోజు అక్కడ జరిగే బహిరంగ సభలో ఈ నిధులను విడుదల చేయ నున్నట్టు కేంద్రవ్యవసాయమంత్రిత్వ శాఖ వెల్లడించింది.

## పలువురు ఐఏఎస్ అధికారుల బదలీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జూలై23:** పాలనాపరమైన వ్యవహారాల విషయంలో తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. 2015 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయేషా మస్రత్ ఖానం ప్రస్తుతం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలో జాయింట్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తాజాగా ఆమెకు సివిల్ సప్లయ్ శాఖ జాయింట్ సెక్రటరీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ, ఇప్పటివరకు ఆ బాధ్యతలు చూసిన ముజమ్మిల్ ఖాన్ (2017 బ్యాచ్)ను తప్పించారు. 2016 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి జెండగే హనుమంత్ కొండిబాను టూరిజం డైరెక్టర్ పదవి నుంచి బదిలీ చేసి సివిల్ సప్లయ్ డైరెక్టర్‌గా నియమించారు. దాంతో పాటు జెండగే హనుమంత్ ను హైదరాబాద్‌కి చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతల్లో కూడా నియమించారు. ముజమ్మిల్ ఖాన్‌ను ఆ బాధ్యతల నుంచి తప్పించారు. ముజమ్మిల్ ఖాన్‌ను జిఏడికి రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ మార్పులు చేస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు బుధవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, 2023 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్‌లు ఇచ్చారు. ఆయా జిల్లాలకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ.. బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఎన్. ఉమాహారతి, నిర్మల్ జిల్లా భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, నిజామాబాద్ జిల్లా, ఆర్మూర్ సబ్ కలెక్టర్‌గా అభిజ్ఞన్ మాల్వియా నియమితులయ్యారు. ఖమ్మం జిల్లా కల్లూరు సబ్ కలెక్టర్‌గా అజయ్ యాదవ్, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా భద్రాచలం సబ్ కలెక్టర్‌గా మృణాల్ శ్రేష్టా, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా ఐఈఎస్ఎస్‌డి మనోజ్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.

# శూర్పణఖ అరాచకం



ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా రాణించిన రకుల్.. ప్రస్తుతం బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టింది. బాలీవుడ్‌లో వరుస ప్రాజెక్టులతో బిజీ ఉంది ఈ ముద్దుగుమ్మ రామాయణంలో శూర్పణఖ పాత్రలో కనిపించబోతోంది. సినిమాలతో బిజీగా ఉన్నప్పటికీ.. సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు తన ఫ్యాషన్ లుక్స్‌తో అభిమానులను ఆకట్టుకుంటోంది.
తాజాగా బ్లాక్ బాడీ హగ్గింగ్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్స్ నెట్టింట అందాల సునామీ సృష్టిస్తున్నాయి. అద్భుతమైన చర్మ సౌందర్య, నాజూకు ఆకృతితో నెటిజన్లను ఫిదా చేస్తోంది. సినిమాలతో పాటు ఫిట్ నెస్ పై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తుంది ఈ బ్యూటీ. ఎల్లప్పుడూ జిమ్‌లో కసరత్తులు చేస్తూ కనిపిస్తోంది.

# తెర

## ఎవరూ తగ్గేదేలే

### సైమా అవార్డుల వేటలో అగ్ర తారల సినిమాలు





ఈ ఏడాది సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్ సందడి మొదలైంది. సెప్టెంబర్ 5, 6 తేదీల్లో దుబాయ్ వేదికగా సైమా ఉత్సవం అట్టహాసంగా జరగనుంది. ఈ మేరకుతాజాగా నామినేషన్ల జాబితా విడుదలైంది. 2024లో దక్షి ణాదిలో విడుదలైన అద్భుతమైన చిత్రాలు, అద్భుతమైన ప్రదర్శనలకు గాను ఈ అవార్డులను అందించనున్నారు. 2024లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన దక్షి ణాది చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు ఈ అవార్డులను అందజేయనున్నారు. ఈ ఏడాది నామినేషన్లలో కొన్ని సినిమాలు సత్తా చాటగా, స్టార్ హీరోలు, హీరోయిన్లు, దర్శకులు, సాంకేతిక నిపుణులు పలు విభాగాల్లో నామినేట్ అయ్యారు. తెలుగు సినిమా పరిశ్రమ నుంచి అల్లు అర్జున్ పుష్ప 2 అత్యధిక నామినేషన్లతో టాప్‌లో నిలిచింది. ఏకంగా 11 విభాగాల్లో ఈ చిత్రం నామినేటై అవార్డుల రేసులో ముందంజలో ఉంది. ఇది భారీ విజయాన్ని మరోసారి నిరూపించింది. కల్కి 2898 ఏడీ, హనుమాన్ చిత్రాలు చెరో 10 కేటగిరీల్లో నామినేషన్ దక్కించుకొని రెండవ స్థానంలో ఉన్నాయి. తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ చిత్రాలు కూడా ఏమాత్రం తగ్గడం లేదు. పలు సినిమాలు 5 పైగా నామినేషన్లతో దూసుకుపోతున్నాయి. కోలీవుడ్ నుంచి శివ కార్తికేయన్ సాయిపల్లవి జంటగా నటించిన అమరన్ ఏకంగా 13 నామినేషన్లతో అందరి దృష్టిని ఆకర్షించింది. లబ్బర్ పందు 8 విభాగాల్లో, వాజై 7 విభాగాల్లో నామినేట్ అయ్యాయి. కన్నడ చిత్ర పరిశ్రమ నుంచి భీమా, కృష్ణ ప్రణయ సఖి చిత్రాలు చెరో 9 విభాగాల్లో నామినేషన్లు పొందాయి. ఇబ్బని తబ్బిడ ఇలియాలి 7 విభాగాల్లో నామినేట్ అయ్యింది. మలయాళం చిత్రాలకు సంబంధించిన వివరాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.

## షూటింగ్‌లో తీవ్ర గాయాలు



యంగ్ హీరో అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న చిత్రం డెకాయిట్. షానిల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తుంది. ఈ సినిమాలో బాలీవుడ్ నటుడు అనురాగ్ కశ్యప్ విలన్ గా కనిపిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా సెట్‌లో ప్రమాదం జరిగిందని సమాచారం. యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరిస్తుండగా ప్రమాదవశాత్తు అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కిందపడినట్లు తెలుస్తోంది. చేతులకు, కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, వెంటనే షూటింగ్‌ను నిలిపివేయకుండా.. గాయాలతోనైనా చేస్తామని చెప్పి ఇద్దరూ సీన్‌ను ఫినిష్ చేసినట్లు సమాచారం. ఆ తరువాత వారిని హాస్పిటల్ కు తరలించారని తెలుస్తోంది. మైనర్ ప్రమాదం కావడంతో చిత్ర బృందం కూడా ఊపిరి పీల్చుకుందట. ఈ విషయం తెలియడంతో మృణాల్, శేష్ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రమాదంపై మేకర్స్ ఏదైనా క్లారిటీ ఇస్తారేమో చూడాలి.

## బామ్మ అస్థికలతో కాశీకి

ప్రముఖ గాయకుడు, సంగీత దర్శకుడు హనుమాన్ ఫేం అనుదీప్ దేవ్ తన సంగీతంలో తాజాగా కాశీ నేపథ్యంలో భక్తి రసాత్మక పాటను రూపొందించాడు. కైలాస వాస శివ అంటూ సాగే వీడియో అల్బమ్‌ను తన యూ ట్యూబ్ ఛానలలో విడుదల చేశారు. కిట్టు విస్సాప్రగడ ఈ పాటకు సాహిత్యం అందిచగా విజయ్ ప్రకాశ్ ఆలపించాడు. అనుదీప్ దేవ్, రమణ భార్గవ ఈ పాటలో నటించగా నాగ్ అర్జున్ రెడ్డి దర్శకత్వం వహించాడు. తన బామ్మ చివరి కోరిక మేరకు తన అస్థికలను తీసుకుని మొదటిసారిగా కాశీకి వెళ్లిన మనవడికి అక్కడ ఎదురైన పరిస్థితులు, తనకు కలిగిన అనుభూతిని చక్కగా విజువలైజ్ చేశారు. విడుదలైన ఈ పాట మంచి స్పందనను రాబట్టుకుంటోంది.

## కరుప్పు ఫైర్



సూర్య పవర్‌ఫుల్ అవతార్‌లో అదిరిపోయే లుక్‌తో కనిపించారు. ఆయన ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్న కరుప్పు ఫస్ట్ లుక్ టీజర్ సూర్య బర్త్‌డే సందర్భంగా రిలీజ్ అయింది. టీజర్ ఓ మాస్ పండుగలా ఉంటుంది. ఆ ఇంటెన్సిటీ, ఆ స్క్రీన్ ప్రెజెన్స్ అంచనాలుకు మించి వుంది. 1 నిమిషం 38 సెకన్ల టీజర్‌లో మాస్ మోమెంట్స్, ఫైర్ విజువల్స్, పవర్ ఫుల్ బీజీఎం అన్నీ అద్భుతంగా వున్నాయి. ఆర్జే బాలాజీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, ఆయనకు మాస్ జానర్‌లో చేసిన తొలి ప్రాజెక్ట్. సోషల్ కథలతో గుర్తింపు తెచ్చుకున్న బాలాజీ ఇప్పుడు సూర్యతో కలిసి ఒక స్ట్రాంగ్, కమర్షియల్ సినిమాని తీసుకొచ్చారని టీజర్ చూస్తే అర్థమోతోంది. జీకే విష్ణు సినిమాటోగ్రఫీ చాలా గ్రాండ్‌గా ఉంది. ప్రతి సీన్ లో గ్రాండ్ నెస్ కనిపిస్తోంది. సాయి అభ్యంకర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు జోష్ తీసుకొచ్చింది. సాయి ప్రస్తుతం యంగ్ మ్యూజిక్ సెన్సేషన్‌గా ఎదుగుతున్నాడు, ఈ మూవీ అతని కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ కానుంది. అరుణ్ వెంజరాముడు ప్రొడక్షన్ డిజైన్ విజువల్స్‌కి మంచి డెప్త్ వచ్చేసింది. ఎడిటింగ్ లో కలైవాణన్ కట్‌లూ పర్ఫెక్ట్, పేస్ తగ్గకుండా స్టైల్ చూపించారు. యాక్షన్ కొరియోగ్రఫీ అదిరిపోయింది. అన్బరివ్, విక్రమ్ మోర్ కలిసి పర్ఫెక్ట్ మాస్ సీక్వెన్స్‌లు అందించారు. త్రిష లుక్‌ని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు, థియేట్రికల్ ట్రైలర్ కోసం హోల్డ్ చేసారు. ఇతర క్యాస్టింగ్ కూడా చాలా బలంగా ఉంది. ఇంద్రన్స్, స్వసిక, అనఘ మాయ రవి, శివధా, నట్టి, సుప్రీత్ రెడ్డి ఇలా ఒక్కొక్కరు బలమైన పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమాని ఫెస్టివల్ రిలీజ్‌కి ప్లాన్ చేస్తున్నారు. ఈ టీజర్ చూసాక కరుప్పు మాస్‌కి ఓ గిఫ్ట్‌లా రాబోతుందని అర్థమోతోంది. పండగ సెలబ్రేషన్ ఇప్పుడే మొదలైంది.

## అనిల్ దర్శకత్వంలో బింబిసార సీక్వెల్



పటాస్ తర్వాత హిట్ లేని కళ్యాణ్ రామ్‌కు ఏడేళ్ళ తర్వాత ఆ ఆకలి తీర్చిన సినిమా బింబిసార. కొత్త దర్శకుడు వశిష్ట తెరకెక్కించిన ఈ చిత్రం 2022లో విడుదలై సంచలన విజయం సాధించింది. జానపదం, ఫాంటసీ రెండూ మిక్స్ చేసి ఈ చిత్రాన్ని తెరకెక్కించాడు దర్శకుడు. ఆ నమ్మకంతోనే వశిష్టకు విశ్వంభర ఆఫర్ ఇచ్చారు చిరంజీవి. బింబిసార విడుదలైనపుడే పార్ట్ 2 ఉందని చెప్పారు కళ్యాణ్ రామ్. నిజానికి 2024 లోపే ఈ సినిమా వస్తుందన్నారాయన. వశిష్ట కూడా అప్పుడదే అన్నారు. కానీ టైమ్ మారుతున్న కొద్దీ సీక్వెల్ గురించి అంతా మరిచిపోయారు. కళ్యాణ్ రామ్ కూడా వేరే సినిమాలతో బిజీ అయిపోయారు. బింబిసార తర్వాత డెవిల్, అమిగోస్, అర్జున్ సన్నాఫ్ వైజయంతి లాంటి సినిమాలు చేసారు. బింబిసార వచ్చి మూడేళ్లైపోయినా మరో హిట్ కొట్టలేకపోయారు కళ్యాణ్ రామ్. దాంతో ఈ సీక్వెల్‌పై చర్చ మరోసారి మొదలైంది. అసలు బింబిసార 2 ఎప్పుడొస్తుందని అడుగుతున్నారు కళ్యాణ్ రామ్ ఫ్యాన్స్. దీనికి దర్శకుడు వశిష్ట నుంచి క్లారిటీ వచ్చేసింది.. అనిల్ పదూరి సీక్వెల్‌ను తెరకెక్కిస్తారని.. కథ కూడా సిద్ధమైపోయిందని చెప్పారు ఈ దర్శకుడు. బింబిసార 2 నుంచి తానెందుకు తప్పుకున్నాను అనే విషయాన్ని చెప్పారు దర్శకుడు వశిష్ట. పార్ట్ 2కు అనీల్ పదూరి దర్శకుడు. సీక్వెల్‌కు తనకంటే బెటర్ ఐడియాతో అనిల్ వచ్చారు కాబట్టి తనతో పాటు కళ్యాణ్ రామ్ కూడా దీనికి ఆయనే బెస్ట్ అని ఫిక్స్ అయ్యామని తెలిపారు. తాను కూడా విశ్వంభరపై ఫుల్ ఫోకస్ పెట్టానన్నారు వశిష్ట.

## నేను కొడితే హిట్టే



మాట్లాడుతున్న సీనియర్ హీరోయిన్ రాశి

యదార్థ సంఘటనలతో, సమాజంలో జరిగిన వాస్తవ కథను తెరపై ఆసక్తికరంగా చూపిస్తే ఆ చిత్రాలు తప్పకుండా ప్రేక్షకాదరణ పొందుతాయి. ఇప్పుడు ఈ కోవలోనే యదార్థ సంఘటనలతో రూపొందిన ఓ వైవిధ్యమైన గ్రామీణ ప్రేమకథగా ఉసురే ఆగస్టు 1న థియేటర్స్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. టీజయ్ అరుణాసలం, జననీ కునశీలన్ హీరో, హీరోయిన్స్‌గా రూపొందుతోన్న ఈ చిత్రానికి నవీన్ డి.గోపాల్ దర్శకుడు. శ్రీకృష్ణ ప్రొడక్షన్స్ సమర్పణలో బకియా లక్ష్మీ ౖ టాకీస్ పతాకంపై మౌళి ఎం.రాధాకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మి స్తున్నారు. నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని ఆగస్టు 1న విడుదల చేస్తున్నారు మేకర్స్. సీనియర్ హీరోయిన్ రాశి ఈ చిత్రంలో ముఖ్యపాత్రలో నటిస్తున్నారు. కాగా ఇటీవల విడుదలైన ఈ చిత్రం ట్రైలర్‌కు మంచి స్పందన వస్తోంది. కాగా ఈ చిత్రం పాటల విడుదల కార్యక్రమం హైద రాబాద్‌లో జరిగింది. ఈ సందర్భంగా దర్శకుడు నవీన్ డి. గోపాల్ మాట్లాడుతూ నిర్మాత ఎక్కడా కాంప్రమైజ్‌కాకుండా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఆయనపై నాకు ఎంతో నమ్మకం ఉంది. ఇటీవల చెన్నయ్‌లో ఈ సినిమా ట్రైలర్‌ను లెజెండరీ నటుడు కమల్‌హాసన్‌కి చూపించాను. ఆయనకు ట్రైలర్ ఎంతో బాగా నచ్చింది. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుందని అభినం దించారు. మా సినిమాకు తగిన నటీనటులు కుదిరారు. ఈ సినిమాను చిత్తూరులోని ఓ గ్రామంలో చిత్రీకరించాం. ఓ అచ్చ తెలుగు సినిమా చూసిన ఫీలింగ్ ఉంటుంది. ఎంతో సహజంగా చిత్రీకరణ చేశాం అన్నారు. నిర్మాత మౌళి ఎం. రాధాకృష్ణ మాట్లాడుతూ ఉసిరే దర్శకుడు నాకు కజిన్. పన్నెండేళ్ల క్రితం ఓ షార్ట్ ఫిలిం చేస్తానని నాతో చెప్పాడు. ఆ తరువాత ఈ సినిమా చేశాం. ఇదొక రియల్ ఇన్‌సిడెంట్.. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న ఓ బర్నింగ్ ఇష్యూని ఈ చిత్రంలో చర్చించాం. ప్రతి ఒక్కరి హృదయానికి హత్తుకునే లవ్‌స్టోరీ ఇది అన్నారు. సీనియర్ హీరోయిన్ రాశి మాట్లా డుతూ ఈ చిత్రంలో నా పాత్ర ఎలా ఉంటుందో ట్రైలర్ చూ శారు. ఈ చిత్రంలో నేను హీరోని కొట్టాను.. హీరోయిన్‌ని కొట్టాను.. ప్రేయసిరావే చిత్రంలో హీరో శ్రీకాంత్‌ని కొట్టాను.. ఈ సినిమా హిట్ అయ్యింది. నాకున్న సెంటిమెంట్ ప్రకారం ఉసిరే కూడా హిట్.. ఎందుకంటే నేను ఎవరిని కొడితే వాళ్ల సినిమా హిట్.. యదార్థ సంఘటనలతో ఈ సినిమా రూపొందింది. దర్శకుడు మంచి విజన్‌తో ఈ సినిమా తెరకెక్కించాడు. ఈ సినిమా కంటెంట్ బాగుంటుంది. నిర్మాత సినిమాను చాలా రిచ్‌గా నిర్మించాడు. నా కూతురుగా నటించిన జననికి హీరోయిన్‌గా మంచి భవిష్యత్ ఉంది. హీరో కూడా ఎంతో నేచురల్‌గా కనిపిస్తాడు. సినిమాలో మంచి ట్విస్ట్ ఉంది. నా పాత్ర చూసి అందరూ ఆశ్చర్యపోతారు. అందరూ ప్రాణం పెట్టి కష్టపడి చేశారు. నాకు కూడా ఈ సినిమా మంచి విజయాన్ని ఇస్తుందని ఆశిస్తున్నాను అన్నారు. సమావేశంలో హీరోయిన్ జనని, హీరో

## కేరళ నుంచి తిరుగు ప్రయాణం



అనిల్ రావిపూడి దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న సినిమాకి ఇంకా అధికారిక టైటిల్ ఖరారు కాలేదు. దీనికి మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో షూటింగ్ జరుగుతోంది. అయితే, ఈ సినిమాకు మన శంకరవరప్రసాద్ అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా వార్తలు వచ్చాయి. తాజాగా దర్శకుడు అనిల్ రావిపూడి కూడా ఇదే టైటిల్ అని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ చేశారు. ముచ్చటగా మూడో షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు అనిల్ రావిపూడి ఎక్స్ వేదికగా తెలిపారు. మన శంకరవం ప్రసాద్ గారు ముచ్చ టగా మూడో షెడ్యూల్‌ని కేరళలో పూర్తి చేసుకుని వచ్చారు.. అని ఓ వీడియోను షేర్ చేశారు. అయితే ఇందులో ప్రత్యేకంగా మన శంకర వరప్రసాద్ పేరుకు కోట్స్ పెట్టడంతో మూవీ టైటిల్ ఇదే అని చిరు అభిమానులు అనుకుంటున్నారు. చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా ఆగస్టు 22న సినిమా టైటిల్‌ను, ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసే అవకాశం ఉందని సమాచారం. ఇందులో చిరంజీవి సరసన నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, కేథరీన్ థెరిస్సా కూడా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్‌తో ఒక అతిథి పాత్ర చేయిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ సినిమాను 2026 సంక్రాంతికి విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సినిమాలో 70 కామెడీ, 30 ఎమోషనల్ డ్రామా ఉంటుందని దర్శకుడు అనిల్ రావిపూడి వెల్లడించారు.

### అవినీతి వ్యవస్థపై

## భద్రకాళి కన్నెర్ర



తెలుగు ప్రేక్షకులను అలరించిన మార్గన్ విజయం తర్వాత విజయ్ ఆంటోనీ మరో పవర్ ఫుల్ ప్రాజెక్ట్‌తో భద్రకాళి వస్తున్నారు. విజయ్ ఆంటోనీకి ల్యాండ్‌మార్క్ మూవీగా నిలిచే ఈ చిత్రానికి అరుణ్ ప్రభు దర్శకత్వం వహించగా, సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్‌పై రామాంజనేయులు జవ్వాజీ నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌ను విజయ్ ఆంటోనీ ఫిల్మ్ కార్పొరేషన్, మీరా విజయ్ ఆంటోనీ సమర్పిస్తున్నారు. రగ్గడ్ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న భద్రకాళి కోపం, తిరుగుబాటు, కరప్ట్ వ్యవస్థను తుడిచిపెట్టేయాలనే ఫైర్‌తో నిండిన కథతో రూపొందుతుంది. ఇంటెన్స్ కథనం, హైఆక్టేన్ యాక్షన్‌తో ఈ చిత్రం సెప్టెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగులో మార్గన్ సినిమాను విజయం దిశగా నడిపించిన ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను కూడా తెలుగులో రిలీజ్ చేస్తుంది. రానా దగ్గుబాటి స్పిరిట్ మీడియా సపోర్ట్ కూడా ఉండడంతో ప్రాజెక్ట్‌పై మంచి బజ్ ఉంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో విజయ్ ఆంటోనీ నేలపై కూర్చుని, రెండు చేతులతో పిస్టల్ పట్టుకుని ఫెరోషియస్ లుక్ లో కనిపించారు. తని ముఖంలో కనిపించే ఆ కోపం ఎవరినైనా ఢీకొట్టేలా ఉంది. బ్యాక్ డ్రాప్ లో ఎర్రచంద్రుడు, పురాతన గోపురాలు, చారిత్రక నిర్మాణాల సిల్హౌట్‌లతో +పోస్టర్ ఆసక్తిని పెంచింది. ఈ సినిమాలో వాగై చంద్రశేఖర్, సునీల్ కృష్ణపాని, సెల్ మురుగన్, తృప్తి రవీంద్ర, కిరణ్, రినీ బాట్, రియా జితు, మాస్టర్ కేశవ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. టాప్ టెక్నికల్ టీం ఈ సినిమాకి పని చేస్తున్నారు. షెల్లీ కాలిస్ట్ డీవోపీ, విజయ్ ఆంటోనీ స్వయంగా మ్యూజిక్ అందిస్తున్నారు. రేమండ్ డెరిక్ ఎడిటర్. రాజశేఖర్ ఫైట్ మాస్టర్. శ్రీరమన్ ఆర్ట్ డైరెక్టర్. తెలుగులో డైలాగ్స్‌ని రాజశేఖర్ రెడ్డి రాశారు. ఇప్పుడు రిలీజ్ డేట్ ఫిక్స్ కావడంతో మేకర్స్ హై ఓల్టేజ్ ప్రమోషన్స్ ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రెస్ మీట్‌లో హీరో విజయ్ ఆంటోని మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నా గత చిత్రం మార్గన్ కి అద్భుతమైన విజయాన్ని అందించిన తెలుగు ప్రేక్షకులందరికీ కృతజ్ఞతలు. సురేష్ బాబు గారికి ధన్యవాదాలు. భద్రకాళి సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. అరుణ్ ప్రభు నాకు చాలా ఇష్టమైన దర్శకుడు. వెరీ టాలెంటెడ్. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత చాలామంది ఆయన్ని గొప్పగా అభిమానిస్తారు. ఆయన ప్రొడక్షన్ మీద కూడా చాలా కంట్రోల్ ఉన్న డైరెక్టర్. ఏదైతే మేము ముందు బడ్జెట్ అనుకున్నాము ఆ బడ్జెట్ ప్రకారమే ఈ సినిమాని కంప్లీట్ చేశారు. ఆయనకి అన్ని విషయాల మీద సంపూర్ణమైన అవగాహన ఉంది. రామ్ గారు ఈ సినిమాతో కొలాబరేట్ అవ్వడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నా తొలి సినిమా రిలీజ్ చేశారు. చాలా సపోర్టివ్ పర్సన్. మా కొలాబరేషన్ కంటిన్యూ అవుతుందని కోరుకుంటున్నాను. ధనుంజయ గారు అద్భుతమైన ప్రొడ్యూసర్. ఏ సమస్య ఉన్న నేను ఆయనకే చెప్తుంటాను. అన్ని విషయాల్లో చాలా సపోర్ట్ గా ఉంటారు. హీరోయిన్ తృప్తి చాలా మంచి నటి. ఈ సినిమాల్లో చాలా సెటిల్ గా పెర్ఫార్మ్ చేసింది. తప్పకుండా తనకి చాలా మంచి ఫ్యూచర్ ఉంటుంది. సురేష్ బాబు గారు లేకపోతే మేమెంత నమ్మకంగా గా ఉండే వాళ్ళం కాదు. ఆయన రిలీజ్ చేయడమే కాదు ప్రోడక్ట్ మీద ప్రతి విషయంలో చాలా కేరింగ్ తీసుకుంటారు. సురేష్ బాబు గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సినిమాకి పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఇది నా 25వ చిత్రం. వెరీ న్యూ పొలిటికల్ జానర్. ఇప్పటివరకు ఇలాంటి సినిమా రాలేదు. గతంలో వచ్చిన పొలిటికల్ సినిమాలన్నిటికీ ఇది చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. డైరెక్టర్ అరుణ్ ప్రభు మాట్లాడుతూ.. నా తొలి సినిమా అరువి రిలీజ్ అయినప్పుడు తొలి ప్రశంస నాకు తెలుగు ఇండస్ట్రీ నుంచే వచ్చింది. రానా , విజయ్ దేవరకొండ, త్రివిక్రమ్‌నా వర్క్‌ని అప్రిషియేట్ చేశారు. భద్రకాళి నా ఫస్ట్ తెలుగు రిలీజ్. ఇది పొలిటికల్ ఎంటర్టైనర్. అన్ని వర్గాల ప్రేక్షకులకు ఈ సినిమా రిలేటబుల్‌గా ఉంటుంది. తప్పకుండా మీ అందరికీ ఈ సినిమా నచ్చుతుంది. ప్రొడ్యూసర్ రామాంజనేయులు మాట్లాడుతూ.. వినోదంతో సామాజికంగా ప్రాధాన్యత ఉన్న ఎలిమెంట్స్ ని తీసుకుని ప్రేక్షకుడు ఆలోచించే విధంగా ఈ సినిమాని తీర్చిదిద్దడం జరిగింది. బిచ్చగాడు ఫేం విజయ్ ఆంటోని అంటారు. ఈ సినిమా రిలీజ్ అయిన తర్వాత భద్రకాళి విజయ్ అంటోని అని పిలుస్తారని నమ్మకం ఉంది. ఏషియన్ సురేష్ ప్రొడక్షన్స్ లో మార్గాన్ సినిమాని రిలీజ్ చేసి చాలా సక్సెస్ ని అందుకున్నా. ఇది ఒక లక్కీ టీంగా భావిస్తున్నాను. ఈ సినిమా కూడా రిలీజ్ అయ్యి పెద్ద విజయం సాధిస్తుందని భావిస్తున్నాను అన్నారు.

## ముంబై ఫిల్మ్ ఫెస్టివల్ రద్దు

భారతీయ సినీ పరిశ్రమలో ఓ అరుదైన సంఘటన జరిగింది. భారతదేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ చిత్రోత్సవంగా గుర్తింపు పొందిన, సుమారు మూడు దశాబ్దాలుగా విజయవంతంగా నిర్వహిస్తూ వస్తోన్న మామి ముంబై ఫిల్మ్ ఫెస్టివల్ ఈ సంవత్సరం జరగదని నిర్వాహకులు అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఫెస్టివల్ డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగర్పూర్ సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేశారు. ఆ పోస్టులో.. 2025 ఎడిషన్ రద్దు చేస్తున్నాం. త్వరలో కొత్త టీమ్ చేరబోతుందని, వారి నేతృత్వంలో ఈ ఫెస్టివల్‌ను మరింత అద్భుతంగా మార్చడానికి కృషి చేస్తున్నాం. ఇండియా నుంచే కాక ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే అనేక ఇండిపెండెంట్, ప్రాంతీయ, క్లాసిక్ సినిమాలకు ఈ ఫెస్టివల్ కేంద్రంగా అగ్రస్థానంలో నిలబడేలా ప్రయత్నిస్తామని అన్నారు. తిరిగి..ఫెస్టివల్ 2026లో ఉంటుందని, కొత్త తేదీలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. కాగా.. 2025 ఫెస్టివల్ రద్దు కావడంపై అనేక మంది సినీ లవర్స్ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు. సినీ, ఆర్థిక రాజధానిగా పేరొందిన ముంబైకి తన స్వంత ఫిల్మ్ ఫెస్టివల్ కూడా నిర్వహించలేక పోవడం విచిత్రంగా ఉందని అంటున్నారు. కేన్స్, రెడ్ కార్పెట్ అంటూ విదేశాల ఫెస్టివల్స్‌కు పరుగులు పెట్టినవారు ఇప్పుడు తమసొంత ఫిలిం ఫెస్టివల్‌ను గాలికొదిలేశారంటూ విమర్శలు వస్తున్నాయి. ఇదిలాఉంటే.. 1997లో ముంబై అకాడమీ ఆఫ్ మూవింగ్ ఇమేజ్ ఈ ఫెస్టివల్‌ను ప్రారంభించగా ఆమీర్ ఖాన్ వంటి స్టార్‌లు ఆర్థికంగా సాయం చేశారు.

## రఫ్ అండ్ టఫ్ గా..



హనుమాన్ సినిమాతో దేశవ్యాప్తంగా అలరించిన సూపర్ హీరో తేజ సజ్జా, ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మాణంలో, కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వం వహించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ మిరాయ్‌తో వస్తున్నారు. ఈ సినిమా టీజర్ దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది. గ్రాండ్ విజువల్స్, అద్భుతమైన కథ, ఫాంటసీ యూనివర్స్‌తో మిరాయ్ సూపర్ హీరో జానర్‌ని రీడిఫైన్ చేయబోతుందని ప్రామిస్ చేస్తోంది. జూలై 26న విడుదలయ్యే ఫస్ట్ సింగిల్ వైబ్ ఉందితో ఈ మూవీ మ్యూజిక్ ప్రమోషన్‌లు ప్రారంభం కానున్నాయి. టైటిల్, పోస్టర్ చూస్తుంటే కచ్చితంగా ఓ హై ఎనర్జీ టెక్నో బీట్ సాంగ్‌ని అర్థమోతోంది. లీడ్ పెయిర్ తేజ సజ్జా – రితికా నాయక్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంది. తేజ సజ్జా స్టైలిష్ అవుట్‌ఫిట్‌లో, రఫ్ అండ్ టఫ్ గా, హీరోయిక్ ఆరాతో అదిరిపోయే లుక్‌లో కనిపించారు.

# ప్రభావవంతమైన బిజినెస్ ఉమెన్



సొంతంగా వ్యాపారాలు ప్రారంభించి, వాటిని లాభాల బాట పట్టించడంలో ముందుంటున్నారు. మహిళలు కొందరు. ఇక మరికొందరు ఆయా సంస్థల్లో ఉద్యోగులుగా చేరి.. తమదైన వ్యాపార దక్షతతో, ప్రతిభాపాటవాలతో ఉన్నత హోదాను అందుకుంటున్నారు. ప్రియా నాయర్ రెండో కోవకు చెందుతారు. ప్రముఖ కన్స్యూమర్ ఉత్పత్తుల బ్రాండ్ అయిన హిందుస్థాన్ యునిలీవర్ సంస్థలో గత 30 ఏళ్లుగా దేశంలో విధులు నిర్వహిస్తున్న ఆమె.. తాజాగా ఈ సంస్థ సీఈవో ఎండీగా నియమితులయ్యారు. 92 ఏళ్ల చరిత్ర ఉన్న ఈ సంస్థకు మహిళ పగ్గాలు చేపట్టడం ఇదే తొలిసారి కావడం విశేషం! ఈ నేపథ్యంలో ప్రియ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం..! హిందుస్థాన్ యునిలీవర్.. దేశంలోనే పేరుమోసిన కన్స్యూమర్ ఉత్పత్తుల సంస్థ ఇది. సుమారు 82 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఈ సంస్థ.. ఆహారం, పానీయాలు, క్లీనింగ్ ఉత్పత్తులు, వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులు తయారుచేస్తోంది. అయితే ఇప్పటిదాకా పురుషుల చేతుల్లోనే ఉన్న ఈ సంస్థ పగ్గాలు త్వరలోనే ప్రియ అందుకోనుంది. ఆగస్టు 1 నుంచి ఈ కంపెనీ సీఈవో ఎండీగా బాధ్యతలు చేపట్టనున్నారామె. ఈ ఘనత సాధించనున్న తొలి మహిళగా చరిత్రకెక్కమన్నారు. నాయకురాలిగా నడిపించింది...! ఒక సంస్థలో ఉద్యోగిగా చేరి.. అదే కంపెనీ పగ్గాలు చేపట్టే వారు ఎవరైనా ఉంటారు. వీరిలో ప్రియ ఒకరు. ముంబయిలో పుట్టి పెరిగిన ఆమె.. చిన్న వయసు నుంచే వ్యాపార రంగంలోకి రావాలని కలలు కన్నారు. ఈ విధంగానే తన చదువును కొనసాగించండి. పుణే సింబయాసిస్ ఇన్ డిగ్రీ ఆఫ్‌లోని బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మార్కెటింగ్‌లో ఎంబీఏ చేశారు. చదువు పూర్తికాగానే 1995లో 'హిందూస్థాన్ యునిలీవర్' సంస్థలో చేరిన ప్రియ.. 'హోమ్‌బ్యూటీపర్సనల్ కేర్' ఉత్పత్తులకు చెందిన సేల్స్ మార్కెటింగ్ విభాగాల్లో విధులు నిర్వర్తించారు. తనదైన వ్యాపార వ్యూహాలతో ఆయా ఉత్పత్తుల అమ్మకాల్ని పెంచిన ఆమెకు.. సంస్థ 2012లో తమ మేనేజ్‌మెంట్ బోర్డులో చోటిచ్చింది. ఈ విధంగానే 'బ్యూటీపర్సనల్ కేర్' నాయకత్వం వహించే బాధ్యతల్ని అప్పగించింది. ఆపై 'హోమ్ కేర్' దక్షిణాసియా వైద్య ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందిన ప్రియ.. అనతికాలంలోనే 'బ్యూటీపర్సనల్ కేర్' దక్షిణాసియా ఇంజన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత రెండేళ్ల పాటు 'బ్యూటీ అండ్ వెల్బేయింగ్' ఆర్గనైజేషన్ గ్లోబల్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్‌గా ఉన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్ నుంచి ఎగ్జిక్యూటివ్ కోర్సును కూడా చేశారు. తనకు ఆ సత్తా ఉంది. గత 30 ఏళ్లుగా హిందుస్థాన్ యునిలీవర్తో ముమేకమై.. వివిధ హోదాల్లో నాయకత్వ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రియ.. వ్యాపార పోర్ట్‌ఫోలియోలు రూపొందించడం, వ్యాపార విస్తరణ, బ్రాండ్ ఈ క్విటీ నిర్వహణ.. వంటి వాటిలో కీలకంగా వ్యవహరించారు. ఇలా తనదైన దక్షతతో సంస్థను లాభాల దిశగా నడిపిస్తున్న ఈ బిజినెస్ లేడీ సీఈవోగా సంస్థను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుందని యాజ మాన్యం విశ్వసించింది. అందుకే ఈ సంస్థ ఇకపై ఆమె చేతికి పగ్గాలు ప్రకటించింది. ప్రస్తుతం ఈ కంపెనీ సీఈవో ఎండీగా వ్యవహరించిన రోహిత్ జావా జులై 31న విధుల నుంచి తప్పుకోనుండడంతో.. ఈ నిధులను భర్తీ చేయ నున్నారు.. ఆగస్టు 1 నుంచి ఐదేళ్ల పాటు ఈ పదవిలో కొనసాగ నున్నారు. 'గత 30 ఏళ్లుగా ప్రియకు సంస్థలో అద్భుతమైన ట్రాక్ రికార్డు ఉంది.. అంతేకాదు.. ఆమెకు భారత మార్కెట్‌పై లోతైన అవగాహన ఉంది. ఆమె ప్రతిభాసామర్థ్యాలు సంస్థను అత్యున్నత స్థాయికి తీసుకెళ్లాయని కచ్చితంగా చెప్పగలను.. అంటూ ప్రియను ఆకాశానికెత్తేశారు సంస్థ చైర్మన్ నితిన్. ఇలా తనదైన వ్యాపార దక్షతతో దేశంలోనే 'అత్యంత ప్రభావవంతమైన బిజినెస్ ఉమన్'గా పేరు తెచ్చుకున్న ప్రియ. ప్రస్తుతం లండన్‌లో ఉంటున్నారు. మన్మోహన్ అనే వ్యాపారవేత్తను పెళ్లాడారామె. ఈ జంటకు ఓ కూతురు ఉంది.

# కేంద్రాన్ని మెప్పించిన సర్పంచ్



**భారత నాణ్యత మండలి దేశంలోని సర్పంచులు అందరి వేదికపైకి తీసుకొచ్చేందుకు సర్పంచ్ సంవాద్ పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను ప్రవేశపెట్టింది. ఆది నిర్వహించే పోటీల్లో గెలిచారు. చేబ్రోలు గ్రామ సర్పంచ్ రాంచే లక్ష్మీ మ సునీత. ఆమె తన ఆలోచనలతో కేంద్రాన్ని మెప్పించి దేశంలోనే మొదటి స్థానంలో నిలిచారు. ఆ వివరాలు తెలుసుకుందాం..**


ఏలూరు నిర్మాణం చేబ్రోలు గ్రామం మాది నాన్న వెంకట్రావు టైలర్, అమ్మ చెల్లమ్మ గృహిణి. ఇదే గ్రామానికి చెందిన రాజారావుకిచ్చి ఇంటర్ చదువుతుండగానే పెళ్లి చేశారు. చదువు అంటే ఇష్టంతో వివాహమైన 15ఏళ్ల తర్వాత దూరవిద్యలో బీఏ పూర్తి చేశాను. పుట్టినిల్లు, మెట్టినిల్లు ఒక చోట ఉండటం వల్ల నేనుచేసుకున్న అదృష్టం. చిన్నప్పటి నుంచి మా ఊరుకి ఏదైనా చేయాలనిపించేది. సాధారణంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు పదవులు చేపడితే భర్తలే పెత్తనం చెలాయిస్తారు అనే నానుడి ఉంది. దీన్ని నేను మార్చాలనుకున్నా, ఊరుని బాగుచేయాలి. సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో 2021లోసర్పంచ్ పోటీ చేసి గెలిచాను. మొదట్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ వినియోగంతో ప్రచారం చేశాను. అది ప్రజల్లో బాగా చైతన్యాన్ని తీసుకొచ్చింది. దీంతో మా ఊరిని జిల్లా స్థాయి శిక్షణ కేంద్రం(సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్)గా ఎంపిక చేశారు.



ప్రభుత్వం ఇందులో భాగంగానే జూన్‌లో స్వచ్ఛత, తాగునీటిపై పోటీలు జరిగాయి. చెత్త నుంచి సంపద తయారీ, మెరుగైన పారిశుధ్యం, ప్లాస్టిక్ వినియోగంపై ప్రజలకు అవగాహన, తాజాగా 'సర్పంచ్ సంవాద్' పోటీల్లో జాతీయ స్థాయిలో మొదటి స్థానం గెలుపొందాను. భారత నాణ్యత మండలి (క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో దేశంలోని సర్పంచులను ఒక వేదిక పైకి తీసుకురావడానికి 'సర్పంచ్ సంవాదం' పేరుతో మొబైల్ అప్లికేషన్‌ను కేంద్రం ప్రవేశపెట్టింది. మెరుగైన, గ్రామాభివృద్ధి, సమన్వయం, సాంకేతికత, సమస్యల పరిష్కార మార్గాలను సృష్టించడం ముఖ్య ఉద్దేశం.. ప్రతినెలా ఆన్‌లైన్ విధానంలో పోటీలు నిర్వహించింది. కేంద్ర జలజీవన్ మిషన్ నిధులతో తాగునీరు సరఫరా మొదలైన అంశాలను 80 సెకన్ల నిడివితో వీడియోని చేసి యాప్‌లో షేర్ చేశాను. మొదటి ప్రయత్నంలోనే మొదటి స్థానం పొందడం ఆనందంగా ఉంది.

**అయిదేళ్లు.. అయిదు థీమ్స్‌తో...**


ఈ ఫలితం అంత సులువుగా రాలేదు. 2021లో బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఒక్కో థీమ్‌తో గ్రామంలోని మహిళలను ప్రోత్సహించాను. తొలిఏడాది వివిధ రంగాల్లో పనిచేసే మహిళల్ని సత్కరించాను. రెండో సంవత్సరం కిశోర బాలికలకు అవగాహన, మూడో ఏడాది భర్త మరణించిన తర్వాత కుటుంబాలను నెట్టుకొస్తున్న భార్యలకు సన్మానం స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ మహిళల రుణాలతో కుటుంబానికి బాసటగా నిలుస్తున్న స్వయం సహాయక సంఘాలనూ సత్కరించాం. 2025లో ఇల్లాలి ఆరోగ్యం ఇంటికి రక్ష కార్యక్రమం నిర్వహించి గృహిణులు శారీరకంగా, మానసికంగా ఎంత దృఢంగా ఉండాలో అవగాహన కల్పించాం. ఇల్లాలు బాగుంటేనే గ్రామం బాగుంటుంది.




# ఆకర్షణీయమైన మ్యాచింగ్ పోట్లీ

ఫ్యాషన్ అంటే దుస్తులు మాత్రమే కాదు.. వాటికి నప్పే యాక్సెసరీలు కూడా! వాటిల్లో బ్యాగులది ప్రత్యేక స్థానం. ఆఫీసుకో, కాలేజీకో వెళ్లేందుకు సౌకర్యాన్ని బట్టి ఏదో ఒకటి ఎంచుకోవచ్చు. కానీ, పెళ్లిళ్లు, వేడుకలు.. వంటివాటికి హాజరయ్యేటప్పుడు మాత్రం అవి మన స్టైల్‌స్టేట్‌మెంట్‌నీ ప్రతిబింబించాలి. అంటే మెడలో మెరిసే నెక్లస్, ధగధగలాడిపోయే డ్రెస్సుకి తగ్గట్టే బ్యాగూ ఆడంబరంగా మెరిసిపోవాలి. అప్పుడే అందరి చూపూ మన మీద నుంచి మరలిపోదు. మీ అవసరం గుర్తించే తయారీదారులు. ఎంబ్లిష్డ్ పోట్లీ బ్యాగులను తెచ్చేశారు. ఇవి మీ దుస్తులు, నగల ఎంపికతో కలగలిసిపోయి కొత్తందాన్ని తెచ్చిపెడతాయి. ముఖ్యంగా మీ డ్రెస్‌కి మ్యాచ్ అయ్యే రంగూ, డిజైన్, ఫ్యాబ్రిక్..వంటివాటితో చేసిన జర్దోసీ ఎంబ్రాయిడరీ అదిరిపోతుంది. అయితే, ఇలా ఈ పోట్లీ, బ్యాగునే కాదు. వెడల్పుగా, విభిన్న ఆకృతుల్లో ఉండేలా దాని హ్యాండిల్స్‌ని తీర్చిదిద్దుతున్నారు. దీంతో వీటిని చేతులకు వేలాడదీసినా, పట్టుకున్నా కూడా.. మీ అలంకరణలో ఇమిడిపోతుంది. మంచి లుక్‌నీ తెచ్చిపెడుతుంది.









# తేలిగ్గా బ్రెడ్ బర్ఫీ



బర్ఫీ తినాలనిపిస్తే బయటకు వెళ్లాల్సిన అవసరం లేదు. తేలిగ్గా, రుచిగా ఇంట్లోనే దీనికోసం ప్రత్యేకంగా సరుకులు తెప్పించాల్సిన అవసరం కూడా లేదు.. ఇవన్నీ ఇంట్లో ఉంటే.. కనుక.. సులభంగా, వేగంగా ఈ రెసిపీ ట్రై చేయండి మరి!


**కావలసినవి:** బ్రెడ్ స్లైసులు 6, చిక్కటి పాలు అర లీటర్, చక్కెర 150 గ్రాములు, నెం++ 4 చెంచాలు, యాలకుల పొడి అర చెంచా, డ్రై ఫ్రూట్స్ పలుకులు గార్నిష్ చేసేందుకు

**తయారీ:** బ్రెడ్ స్లైసుల్ని ముక్కలుగా తుంచి మిక్సీలో వేసి పొడి చేసుకోండి. మందపాటి పాత్ర పాలను వేడిచేయండి. అవి మరిగి, సగం అయ్యాక బ్రెడ్‌పడి, యాలకుల పొడి వేసి కలియబెట్టి జర్బీ మంచి వాసన వస్తుండగా.. చక్కెర జతచేయండి. చక్కెర కరిగిపోయి, మిశ్రమం హలాగా కనిపిస్తుండగా, నెయ్యి వేసి ఉండలు కట్టకుండా, అడుగంటకుండా కలియబెడుతూ ఉడికించండి. నాలుగైదు నిమిషాల తర్వాత సెగ తీసేయండి. పళ్లెంలో నెయ్యి రాసి.. ఈ మిశ్రమాన్ని సమంగా సర్ది, డ్రై ఫ్రూట్స్ పలుకులు చల్లండి. చల్లారాక.. ముక్కలుగా కట్ చేసి.. చేశారంటే వహ్వా అనేస్తారంతా.

**చెలి చిట్కా**

చలి గాలికి పగిలిన పెదాలకు గులాబీపువ్వురేకలను మెత్తగా గుజ్జుచేసి మిల్క్‌క్రీమ్‌తో కలిపి ఆ మిశ్రమాన్ని రాత్రి పడుకునేముందు పెదాలకు రాయాలి.

# వ్యథ ఆరోగ్యంతోనే లక్ష్య సిద్ధి



**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

**ప్రశ్న :** నేను ఉన్నత లక్ష్యంతో పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్నాను. ఇంకో నెల రోజుల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. అలయితే చదవడానికి ఏకాగ్రత కుదరం లేదు. చదివింది బుర్రకెక్కడం లేదు. దీనితో లక్ష్యం సాధించలేనెమో అన్న బెంగపట్టుకున్నది. నా వయస్సు 30 ఏళ్ళు. పదేళ్ళ క్రితం పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు ఉన్నారు. నేను నా భర్త ఇద్దరం పేదకుటుంబంలో పుట్టాం. ప్రభుత్వ విద్యా సంస్థల్లో డిగ్రీవరకు చదువుకున్నాము. ఇద్దరం కలిసి చిన్న టిఫిన్ సెంటర్ ప్రారంభించాము. ఇద్దరం కష్టపడి పని చేయడం వల్ల వ్యాపారం లాభదాయకంగా ఉంది. అయితే మా వారు మూడేళ్లక్రితం మరొక మహిళతో సంబంధం పెట్టుకున్నారు. విషయం తెలిసి గొడవ పడ్డాను. అయితే ఆయనలో మార్పు రాలేదు. నన్ను వదులుకునేందుకైనా సిద్ధమే అన్న పరిస్థితులు కనిపించాయి. దీంతో పిల్లలకోసం ఆయనతో సర్దుకుని బ్రతకడం నేర్చుకున్నాను. అయితే మనసుపడే ఆవేదనను కట్టడి చేయలేక పోయాను. దీనితో మానసిక ఒత్తిడి ఆందోళన, డిప్రెషన్ బారిన పడ్డాను. పరిస్థితి కొంత తీవ్రం కావడంతో మావారే నన్ను సైకియాట్రిస్టు వద్దకు తీసుకెళ్ళారు. ఆయన సలహాలు చెప్పి మందులు ఇచ్చారు. ఏడాది తరవాత మానసిక సమస్యల నుంచి బయటపడ్డాను. మరికొద్ది రోజుల తరువాత పచ్చకామెర్ల బారినపడ్డాను. దీనివల్ల చాలా బరువు తగ్గాను. నీరసం, అలసట, వికారం, వాంతులు, కడుపునొప్పి లాంటి సమస్యలు తలెత్తాయి. దీనికి తోడు రక్తస్రావం సమస్య వచ్చింది. మళ్ళీ డాక్టర్ల వద్దకు వైద్యం చేయించుకున్నాను. ఆరోగ్యం చాల మెరుగైనప్పటికి శరీరం పూర్తి సామర్థ్యం పొందలేదు. దీనితో నాలో కొత్త ఆలోచనలు ప్రారంభం అయ్యాయి. ఏదైనా ఉద్యోగం సంపాదించి స్వంతకాళ్లపై నిలబడాలని భావించాను. దీనికోసం పోటీ పరీక్షలకు సిద్ధం అయ్యాను. అయితే ప్రతికూల భావాలు, ఏకాగ్రత లేమి నా పాలిట శాపంగా పరిణమించాయి. లక్ష్యం ఎంత బలంగా ఉన్నా, ఎక్కువ సమయం చదవలేక పోతున్నాను. మిత్రుల సలహాతో ధ్యానం చేయడం ప్రారంభించాను. అది కూడ నిలకడగా, సక్రమంగా చేయలేకపోతున్నాను. ఈ పరిస్థితుల నుంచి బయటపడే మార్గం చెప్పండి. **- ఒక సోదరి, గుంటూరు.**



**జవాబు:** అమ్మా మీ పరిస్థితులు, లక్ష్యం, అవరోధాలు అర్థం చేసుకున్నాను. లక్ష్యం గొప్పదైనా శారీరక, మానసిక ఆరోగ్యం బాగా లేకుంటే సాధించలేము. మనం ఎంచుకునే లక్ష్యానికి తగిన శక్తి, సామర్థ్యం, వనరులు, అర్హతలు, తెలివితేటలు, నైపుణ్యాలు సమకూర్చు కోవాలి. టైర్లలో గాలిలేని వాహనాన్ని అనుకున్న సమయానికి గమ్యం చేర్చలేము. అలాగే తగినంత ఇంధనం లేకుండా బండినడపలేము. ఇలా చాలా ఉదాహరణలు చెప్పవచ్చు. మనలో చాలా మంది దప్పిక వేసినప్పుడు బావి తవ్వాలని భావిస్తుంటారు. అలా కాకుండా జీవనశైలి, కుటుంబ పరిస్థితులు, పరిసరాల ప్రభావం, ఆరోగ్యం పట్ల నిరంతరం జాగ్రత్తగా ఉండాలి. మీరు స్వంతంగా టిఫన్ సెంటర్ పెట్టి ఎదగాలని చేసిన ప్రయత్నం మంచిదే. చిన్న టీ, టిఫిన్ సెంటర్‌లు పెట్టుకుని స్టార్ హోటల్ యజమానులు అయినవారు ఉన్నారు. అలాగే అప్పుల పాలై చితికి పోయినవారు ఉన్నారు. ఎదుగు బొదుగు లేని జీవితాలు గడిపేవారు ఉన్నారు. మీ భర్త దారి తప్పుతున్నప్పుడే గమనించి సరిదిద్దుకోవాల్సి ఉంది. వీలుకానప్పుడు మనసును స్థిరపరచుకుని, జాగ్రత్తగా వ్యవహారించి ఉండే మంచింది. అలా కాకుండ సర్దుకుని, మనసున కట్టడి చేయలేక మానసిక, శారీరక సమస్యలకు గురయ్యారు. ఇప్పుడున్న పరిస్థితులలో నెలలో జరిగే పోటీ పరీక్షలో మంచి మార్కులు తేవడం కష్టం. ముందు నిపుణులను కలిసి ఆరోగ్యం, శక్తి, సామర్థ్యం సమకూర్చుకోండి. ఈ పరీక్షలు కాకుంటే మరొక పరీక్ష పాస్ కావడానికి కృషి చేయండి.

# ఆనందంగా తినేయండి !

**ఎవరైనా కోప్పడినా, అసంతృప్తి ఎదురైనా. అంతెందుకు హార్మోనులు పెట్టే చికాకు.. ఇలా మన మూడ్ ఆఫ్ చేయడానికి ఎన్నెన్ని కారణాలో! అవన్నీ పక్కకు పోయి మనసు ఆనందంతో నిండి పోవాలా? ఇంట్లో దొరికే వీటికి ఆ శక్తి ఉందట.. ప్రయత్నించండి.**



- వేయించినవైనా, ఉడకబెట్టినవైనా కాలక్షేపానికి శనగలకు మించినవి ఏముంటాయి చెప్పండి? ఈసారి మనసు బాలేనప్పుడూ తినండి. వీటిల్లోని సెలెనియం, జింక్, మెగ్నీషియం ఒత్తిడి, ఆందోళనకు చెక్ పెట్టడమే కాదు, మెదడులోని నరాలపై సానుకూల ప్రభావం చూపి మనసును ప్రశాంతంగా మారుస్తాయట.
- బాదం, వాల్‌నట్స్, గుమ్మడి గింజలు ట్రిప్టోఫాన్, ఆరోగ్యకరమైన కొవ్వులుంటాయి. ఇవీ మనసును శాంతపరిచేవే. అన్నీ కలిపి గుప్పెడు తినేస్తే సరి. ఓట్స్ కూడా ఈ మాయ చేయగలవు.
- . వేడి పాలు, ఓగ్లాసు మజ్జిగ, పోని కప్పు పెరుగు.. ఏది అందుబాటులో ఉన్నా లాగించేయండి. డెయిరీ ఉత్పత్తుల్లో ఉండే బీటా కాస్మోమార్ఫిన్లు సైరటోనిక్ అదేనండీ అందాన్నిచ్చే హార్మోను విడుదలకు సాయపడతాయట.

# హెచ్చరిక



ఆధ్యాత్మికం

**ఒకసారి సాయిబాబా సామంత్‌కు** ఈ ఐదు రూపాయలు తిరిగి తీసుకో, జాగ్రత్త, పోతుంది అది అని హెచ్చరించారు. సామంత్ సాయి హెచ్చరికను గుర్తించాడు. ఒకసారి అతను కోటు తొడుక్కుని భోజనశాలకు వెళ్ళాడు. కోటును విడిచి భోజనం చేయవలసి వచ్చింది. ఆ కోటు జేబులో ఐదు రూపాయలున్నాయన్న విషయాన్ని మరచిపోయాడు సామంత్. భోజనం చేసిన తరువత కోటు తొడుక్కుని వెళ్ళిపోయాడు. తీరా కోటు జేబులో చేయిపెట్టి చూస్తే, ఐదు రూపాయలు తగలలేదు. అంటే ఎవరో దొంగిలించారని ఆయన గ్రహించాడు. సాయిబాబా అలా హెచ్చరించినా ప్రత్యేక శ్రద్ధ పెట్టకపోవటం ఎంత దురదృష్టమో కదా! సాయిబాబా మహా సమాధి చెందారు. శ్రీమతి సరోజని దేవరాజులు కలకత్తాలో నివసిస్తున్న సాయి భక్తురాలు, ఒకసారి ఆమెకు మే నెలలో (1986) కల వచ్చింది. ఆమె పూజించు సాయి విగ్రహము నుండి ఒక వృద్ధుడు వచ్చి ఆమె ప్రక్కన కూర్చొని 'జూన్ 5వ తేది, జూన్ 10వ తేది' అని రెండుసార్లు అన్నాడు. స్వప్నం అంతరించింది. మొదట ఆమె అది సాయినాథుని హెచ్చరికగా గుర్తించింది. ప్రత్యేకముగా ఆ తేదీని ఆమె గుర్తించి, తగు జాగ్రత్తలు తీసుకొనుట మరచినది. గురువారం నాడు ఆమె సాయి మందిరమునకు వెళ్లింది. ఉదయం నుండి ఏమి తినలేదు. ఆరతి పూర్తయ్యేసరికి పదిన్నర అయింది. ఆమె ఇక ఇంటికి పోయి కాళీమాత పూజను చేయవలెనుని తొందరపడి, తన కారు డ్రైవరును పిలచినది. అతడు 11 గంటలకు వచ్చినాడు. త్రాగి యున్నాడు. కారును మెల్లగా తోలమని చెప్పినను వినిపించుకొనక, వేగముగా రోడ్డు మధ్యకు తీసుకుని వచ్చినాడు. ఎదురుగా వచ్చు బస్సు ఢీ కొని, కారు ముందు భాగము పూర్తిగా పాడైనది. డ్రైవరు, సరోజని బ్రతికి బయటపడినారు. ప్రాణాపాయము తప్పినది ఆమె ఆలోచించి చూడగా ఆ రోజు జూన్ 5వ తారీఖు. సాయి మరీ, మరీ హెచ్చరించిన రోజు. ఆమె సాయినాథుని హెచ్చరికను గుర్తించిన ఆ ప్రమాదము కూడా తప్పి యుండెడిదని అనుకొనినది. సాయి హెచ్చరిస్తుంటాడు. మనసు ఆ హెచ్చరికను గమనింపనీయదు.

**- యం.పి.సాయినాథ్**

# టెస్టుల్లో సిక్సర్ల మోత

## భయపడుతున్న బౌలర్లు.. టాప్ 6లో రిషబ్ అగ్రస్థానం



**న్యూఢిల్లీ:** టెస్ట్ క్రికెట్ ను సైతం వన్డే, టీ20 క్రికెట్ లా ఆడేస్తూ సిక్సర్ల మోత మోగిస్తున్నారు. టెస్ట్ క్రికెట్ 2025 లో ఇప్పటివరకు పలువురు ప్లేయర్లు అద్భుతమైన ఆటతో సిక్సర్ల వర్షం కురిపిస్తున్నారు. టెస్టు క్రికెట్ ను టీ20ల ఆడుతూ బౌలర్లకు చెమటలు పట్టిస్తున్నారు. ఇప్పటి వరకు ఈ ఏడాది టెస్ట్ క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు బాదిన టాప్ 6 ఆటగాళ్ల జాబితాలో రిషబ్ పంత్ టాప్‌లో ఉన్నాడు. భారత వికెట్ కీపర్ బ్యాట్స్ మెన్ పంత్ ఈ సంవత్సరం టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 20 సిక్సర్లు బాదాడు. మరో రెండు సిక్సర్లు బాదితే అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్‌గా రికార్డు సృష్టించను న్నాడు. మంచి ఫామ్‌లోఉన్న అతడు ఇంగ్లాండ్‌తో మాంచేస్టర్‌లో జరిగే టెస్టులో ఈ రికార్డును బద్దలు కొట్టే ఛాన్స్ ఉంది. ఇంగ్లాండ్ ఐదు టెస్టుల సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ ఇప్పటి వరకు 12 సిక్సర్లు బాదాడు. ఇక ఇంగ్లాండ్ వికెట్ కీపర్‌బ్యాట్స్‌మన్ జేమీస్మిత్ అద్భుతంగా రాణిస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతను టెస్ట్‌లో మెరుగైన ప్రదర్శనతో బౌండరీల మోత మోగిస్తున్నాడు. ఇప్పటి వరకు 11సిక్సర్లుబాది ఇంగ్లాండ్‌కు కీలక ఆటగాడిగా నిలిచాడు. భారత్ సిరీస్‌లో అతని కంటిన్యూ హిట్టింగ్ ఆ జట్టుకు బలంగా మారింది. వెస్టిండీస్ ఫాస్ట్ బౌలర్ షమర్ జోసెఫ్ ప్రధాన బౌలర్ అయినప్పటికీ బ్యాటింగ్‌చేసేఛాన్స్ వస్తే బౌండరీలతో అదరగొడతాడు. ఈ ఏడాది టెస్ట్‌లో 6 ఇన్నింగ్స్‌లలో 9 సిక్సర్లు బాదిన అతడు టెస్ట్ ఫార్మాట్‌లో రఫ్ హిట్టింగ్ సామర్థ్యాన్ని మరోసారి నిరూపించాడు. బౌలర్ అయివుండి బ్యాట్‌తోనూ రఫ్ఫాడిస్తున్నాడు. దక్షిణాఫ్రికా యువ క్రికెటర్ సంచలనం లువాన్ డ్రేప్రిటోరియస్ అద్భుతమైన ఆటను ప్రదర్శిస్తున్నాడు. ఈ ఏడాదిలో ఇప్పటివరకు కేవలం మూడు టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లోనే 7 సిక్సర్లు బాదాడు. జింబాబ్వేతో జరిగిన డెబ్యూట్ మ్యాచ్‌లోనే సెంచరీ కొట్టి సంచలనం రేపాడు. ఇంగ్లాండ్ బ్యాట్స్‌మన్ హ్యారీ బ్రూక్ ఈ ఏడాది టెస్ట్‌ల్లో ఇప్పటి వరకు 7 సిక్సర్లు బాదాడు. ఇండియాతో జరిగిన రెండోటెస్ట్‌లో సెంచరీకొట్టాడు. అతని బ్యాటింగ్ శైలి, పెద్ద షాట్లు ఆడుతూ తడబడకుండా పరుగులు రాబట్టడంతో గుర్తింపు పొందాడు.

# రెండో టి20లోనూ వెస్టిండీస్‌కు పరాభవం

## 8 వికెట్లు తేడాతో ఆస్ట్రేలియా జయభేరి




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియాతో రెండో టీ20 మ్యాచ్‌లోనూ వెస్టిండీస్‌కు పరాభవమే ఎదురైంది. జమైకా వేదికగా బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆతిథ్య జట్టుపై ఆస్ట్రేలియా 8 వికెట్లు తేడాతో జయభేరి మోగించింది. సబీనా పార్కు మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిసిన ఆస్ట్రేలియా తొలుత వెస్టిండీస్‌ను బ్యాటింగ్‌కు అహ్వానించింది. ఓపెనర్లలో బ్రాండన్ కింగ్ హాఫ్ సెంచరీ (36 బంతుల్లో 51) రాణించగా, కెప్టెన్ షాయీ హోప్ (9)తో పాటు, వన్‌డౌన్ బ్యాటర్ షిమ్రన్ హెట్‌మెయిర్ (14) ఫెలయ్యాడు. రోస్టన్ ఛేజ్ (16), రోవ్‌మన్ పావెల్ (12), షెర్ఫానే రూథర్‌ఫర్డ్ (0) కూడా పూర్తిగా విఫమయ్యారు. ఈ పరిస్థితుల్లో విధ్వంసకర వీరుడు ఆండ్రీ రసెల్ సునామీ ఇన్నింగ్స్‌తో అదరగొట్టాడు. కేవలం 15 బంతుల్లోనే 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 36 పరుగులు సాధించాడు. అలాగే గుడకేశ్ మోటీ 18 పరుగులు చేసి నాటౌట్‌గా ఉన్నాడు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లు పూర్తయ్యే సరికి వెస్టిండీస్ 8 వికెట్లు నష్టానికి 172 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడం జంపా 3 వికెట్లు, నాథన్ ఎల్లిస్, గ్లెన్ మాక్స్‌వెల్ 2 చొప్పున, డ్వార్షుయిస్ ఒక వికెట్లు పడగొట్టారు. ఇక లక్ష్య ఛేదనకు దిగిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే షాక్‌లు తగిలాయి. జేసన్ హోల్డర్ బౌలింగ్‌లో మాక్సీ (12), అల్జారీ జోసెఫ్ బౌలింగ్‌లో కెప్టెన్ మిచెల్ మార్ష్ (21) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. ఓపెనర్ల వైఫల్యం నేపథ్యంలో ఇన్నింగ్స్ చక్కదిద్దే బాధ్యత తీసుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ జోష్ ఇంగ్లిస్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. కేవలం 33 బంతుల్లో 7 ఫక్షర్లు, 5 సిక్సర్ల సాయంతో 78 పరుగులు చేశాడు. ఈ వన్‌డౌన్ బ్యాటర్‌కు తోడుగా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్ కూడా 32 బంతుల్లో 56 పరుగులు చేసి అజేయంగా నిలిచాడు. వీరిద్దరి మెరుపు అజేయ అర్ధ శాతకాల కారణంగా ఆస్ట్రేలియా 15.2 ఓవర్లలోనే కేవలం 2 వికెట్లు కోల్పోయి 173 పరుగులు చేసింది. తద్వారా విండీస్‌ను 8 వికెట్లు తేడాతో చితుతన చేసి 2-0తో ఆధిక్యం పెంచుకుంది.



# చైనా ఓపెన్‌లో పివి సింధు గెలుపు

## డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ విజయం

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్-2025 టోర్నమెంట్‌లో భారత్ ప్లేయర్ పివి సింధు ఆరోసీడ్ టొమోకా మియాజాకిని ఓడించింది. అలాగే మిక్సిడ్ ఈవెంట్‌లో సాత్విక్-చిరాగ్ ద్వయం విజయం సాధించింది. బుధవారం చైనాలోని చాంగ్‌జౌలో జరిగిన 2025 చైనా ఓపెన్ సూపర్ 1000 ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన సింధు, పురుషుల డబుల్స్ ద్వయం సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి రెండో రౌండ్‌కు చేరుకున్నారు. పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జంట జపాన్‌కు చెందిన ఆరో సీడ్ యువ సంచలనం టోమోకా మియాజాకిని ఓడించగా, పురుషుల డబుల్స్‌లో సాత్విక్‌చిరాగ్ జపాన్ జంట కెన్యా-ఒకాముద్వయాన్ని ఓడించింది. సింధు టాప్10 ర్యాంక్ ఉన్న క్రీడాకారిణిపై తన తొలి విజయాన్ని నమోదు చేసుకుంది. 61 నిమిషాల్లో మియాజాకిని 21-15, 8-21, 21-17 తేడాతో ఓడించింది. ఆట మధ్యలో విరామం తర్వాత 8 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించి, తొలి గేమ్‌ను సింధు తన ఆధిక్యంలో ఉంచుకుంది. అయితే, రెండవ గేమ్‌లో మియాజాకి అద్భుతమైన పునరాగమనం చేసింది. సింధును సింగిల్ డిజిట్‌కే పరిమితం చేసి ఆమె జోరుకు అడ్డుకట్ట వేసింది. నిర్ణయాత్మక గేమ్‌లో, సింధు తన ప్రతిభను ప్రదర్శించింది, చివరి ముగింపు మార్పులో 11-2 తేడాతో భారీ ఆధిక్యాన్ని సాధించింది. యువ క్రీడాకారిణి నుండి పాయింట్లు ఆలస్యంగా పెరిగినప్పటికీ మ్యాచ్‌ను ముగించడానికి ఆమెకు ఇది సరిపోయింది. మరోపక్క పురుషుల డబుల్స్‌లో సాత్విక్-చిరాగ్ జపాన్ ద్వయం కెన్యా మిత్సుహాషి-హిరోకి ఒకామురాపై (21-13, 21-9) సులభంగా విజయం సాధించారు. ఈ మాజీ ప్రపంచ నంబర్ వన్ జోడీ ప్రారంభం నుండే ర్యాలీలను నియంత్రించింది. ప్రత్యర్థులను ఓడించి, రెండు ఆటలలో కేవలం 22 పాయింట్లు మాత్రమే ఇచ్చింది. ఇది వారి మధ్య జరిగిన మూడవ పోటీగా నిలిచింది. జపాన్ ద్వయం ఇప్పటికీ భారత జంటపై గెలవలేకపోయింది.



# మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో పైపైకి దీప్తి

## పడిపోయిన హర్మన్, స్మృతి అగ్రస్థానం పదిలం








**న్యూఢిల్లీ:** ఐసిసి మహిళల వన్డే బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఐదు స్థానాలు దిగజారగా, దీప్తి శర్మ 10 స్థానాలు ఎగబాకి 23వ స్థానానికి చేరుకుంది. ఈ ర్యాంకింగ్స్‌లో ఇంగ్లాండ్, భారత్ మధ్య జరిగిన అత్యుత్తమ ప్రదర్శనల ప్రభావం చూపింది. తొలి వన్డేలో అజేయంగా 62 పరుగులు చేసిన దీప్తి బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అతిపెద్ద కదలికదారులలో ఒకరిగా నిలిచింది, హర్మన్‌ప్రీత్ మొదటి రెండు ఓడిఐలలో వరుసగా 17,7 పరుగులతో పేలవమైన ఫామ్ ఫలితంగా బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో 21వ స్థానానికి పడిపోయింది. ఇక స్మృతి మంధాన మొదటి రెండు మ్యాచ్‌ల్లో వరుసగా 28, 42 స్కోర్లు నమోదు చేసి, 727 రేటింగ్‌ను కొనసాగించడంతో ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. ఇక తొలి వన్డేలో 83 పరుగులు చేసి ఇంగ్లాండ్‌ను బలమైన స్కోరుకు తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషించిన సోఫియా డంక్లీ 24 స్థానాలు ఎగబాకి 52వ స్థానానికి చేరుకుంది. 53 పరుగులతో ఘన విజయాన్ని సాధించిన ఆలిస్ డేవిడ్సన్ రిచర్డ్స్ 40 స్థానాలు ఎగబాకి 118వ స్థానానికి చేరుకుంది. కాగా బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో వరల్డ్ నంబర్ 1 సోఫీ ఎక్లెస్టోన్ ఈ సిరీస్‌లో ఇప్పటివరకు 4 వికెట్లతో అగ్రస్థానంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. ఆస్ట్రేలియన్ ద్వయం ఆష్లీ గార్డనర్ (724), మేగాన్ స్కట్ (696) కంటే ఆమె ఆధిక్యాన్ని మరింత పెంచుకుంది, వారు మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. చార్లీ డీన్ (ఇంగ్లాండ్), స్నేహ్ రాణా (భారత్) చెరో 3 వికెట్లు పడగొట్టారు. దీంతో డీన్ 9వ స్థానానికి, రానా 12 స్థానాలు ఎగబాకి 21వ స్థానానికి చేరుకుంది. మహిళల ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్‌లోనూ డీన్ పురోగతి సాధించి, ఎల్లీస్ పెర్రీ (ఆస్ట్రేలియా)తో కలిసి 14వ స్థానానికి చేరుకుంది.



# మహిళల ప్రపంచ కప్ సెమీస్‌కు దివ్య

## హారిక అనూహ్య ఓటమి

**న్యూఢిల్లీ:** ఫిడే మహిళల ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లో గ్రాండ్‌మాస్టర్ హారికా ద్రోణవల్లిపై ఇంటర్నేషనల్ మాస్టర్ దివ్య దేశ్‌ముఖ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చింది. దివ్య రాపిడ్ టైబ్రేక్ (15+10 ఫార్మాట్)లోని రెండు గేమ్‌లను గెలిచి 2-0 తేడాతో విజయం సాధించి సెమీఫైనల్స్‌లో తన స్థానాన్ని భద్రపరచుకుంది. ఈ విజయం ఆమెను ప్రతిష్టాత్మక ఈవెంట్‌లోని చివరి నాలుగు స్థానాల్లోకి తీసుకెళ్లింది, దివ్య మాజీ మహిళా ప్రపంచ ఛాంపియన్ టాన్ జోంగీతో తలపడనుండగా, కోనేరు చైనా ఫైనల్ ఫోర్‌లో లీతో తలపడనుంది. ఇక మ్యాచ్ విషయాని వస్తే మొదటి టైబ్రేక్ గేమ్‌లో దివ్య క్లాసికల్ ఇటాలియన్, గ్రెకో గాంబిట్‌ను ఉపయోగించింది. హారికకు బాగా తెలిసిన లైన్‌ను లక్ష్యంగా చేసుకుంది. హారిక సన్నద్ధతగా ఉన్నప్పటికీ తడబడింది. దివ్య ఛేదించడానికి మరియు కీలకమైన బంటును పొందడానికి వీలు కల్పించింది. వ్యూహాత్మక గందరగోళం తరువాత చివరికి హారిక రాజును బహిర్గతం చేసి రాజీనామాకు దారితీసింది. రెండవ గేమ్‌లో విజయం అవసరమైన హారిక, కింగ్స్ ఇండియన్ అటాక్ ద్వారా క్వీన్‌లెస్ మిడిల్ గేమ్‌ను ఎంచుకుంది. కానీ 22వ కదలికలో ఒక కీలకమైన అవకాశాన్ని కోల్పోయింది. హారిక సూక్ష్మమైన ఎండ్‌గేమ్ అవకాశాన్ని గోల్‌గా మార్చడంలో విఫలమైంది.

# వాణిజ్యం

# చందా కొచ్చర్‌పై ఆరోపణలు నిజమే

**ముంబై, జూలై 23:** విడియోకాన్ గ్రూపునకు రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినందుకు ఐసిఐసిఐ బ్యాంకు మాజీ సిఇఒ, ఎండి చందాకొచ్చర్ రూ.64 కోట్లు లంచం తీసుకున్నట్లు తేలింది. అప్పిలేట్ ట్రిబ్యునల్ జూలై 3న ఇచ్చిన ఉత్తర్వుల్లో ఈ మేరకు ఇటీవల తీర్పు వెలువరించింది. విడియోకాన్‌కు సంబంధించిన కంపెనీ ద్వారా చందాకొచ్చర్ భర్త దీపక్‌కొచ్చర్ నుంచి ఈ డబ్బును తరలించినట్లు ట్రిబ్యునల్ తెలిపింది. ఈ చెల్లింపు క్విడ్ ప్రోకో (పరస్పర ప్రయోజనాలు) కేసు అని ట్రిబ్యునల్ పేర్కొంది. దాంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసుకు బలం చేకూరింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్‌ఎ) సెక్షన్ 50 కింద నమోదైన డాక్యుమెంటరీ సాక్ష్యాలు, వాంగ్మూలాలను ఇడి అందించిందని, వీటిని చట్టపరంగా ఆమోదించినట్లు అప్పిలేట్ తెలిపింది. రుణ ఆమోదం కోసం ఐసిఐసిఐ బ్యాంకు అంతర్గత నిబంధనలను ఉల్లంఘించారని ఇవి స్పష్టంగా చూపుతున్నట్లు పేర్కొంది. విడియోకాన్ గ్రూప్ కంపెనీ ఎస్ఇపిఎల్ నుంచి దీపక్ కొచ్చర్ నేతృత్వంలోని నూపవర్ రెన్యూవబుల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు రూ.64 కోట్లు పంపినట్లు ట్రిబ్యునల్ వివరించింది. తర్వాత రోజే విడియోకాన్‌కు ఐసిఐసిఐ బ్యాంకు రూ.300 కోట్ల రుణాన్ని మంజూరు చేసినట్లు తేలింది. ఎన్‌ఆర్‌పిఎల్ యాజమాన్య బాధ్యతలు మొదట విడియోకాన్ చైర్మన్ వేణుగోపాల్ ధూత్ వద్ద ఉన్నట్లు చూపించినప్పటికీ, నిజమైన నియంత్రణ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేసిన దీపక్ కొచ్చర్ వద్ద ఉందని ట్రిబ్యునల్ అభిప్రాయపడింది. రుణాన్ని ఆమోదించేటప్పుడు చందా కొచ్చర్ ఈ సంబంధాలను ప్రకటించనందుకు నేరానికి పాల్పడినట్లు స్పష్టమవుతుందని పేర్కొంది. చందాకొచ్చర్, ఆమె కుటుంబానికి చెందిన అటాచ్ చేసిన ఆస్తులను విడుదల చేయడానికి అనుమతిస్తూ 2020 నవంబర్‌లో అడ్జుడికేటింగ్ అథారిటీ ఇచ్చిన తీర్పును ట్రిబ్యునల్ తప్పు బట్టింది. ఆస్తులకు సం బంధించి తగిన ఆధారాలు లేవని అథారిటీగుర్తించింది. ట్రిబ్యునల్ దీన్ని తీవ్రంగా విభేదించింది. అప్పటి అథారిటీ కీలక విషయాలను విస్మరించిందని పేర్కొంది.




## పేపాల్ సహా విదేశాల్లోనూ భారత్ యుపిఐ సేవలు

**న్యూఢిల్లీ, జూలై 23:** యూపీఐ సేవలు మన నిత్య జీవితంలో భాగమయ్యాయి. ఈ డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు దేశ సరిహద్దులు కూడా దాటాయి. ఇక మీదట విదేశాల్లో కూడా యూపీఐ సేవలను వినియోగించుకోవచ్చు. అంతర్జాతీయ చెల్లింపులకు వీలు కల్పించేలా గ్లోబల్ పేమెంట్ కంపెనీ పేపాల్ కొత్త ఫీచర్‌ను తీసుకువచ్చింది. పేపాల్ వరల్డ్ అనే కొత్త ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించినట్లు పేపాల్ ప్రకటించింది. ప్రపంచంలోని అతిపెద్ద చెల్లింపు వ్యవస్థలు, డిజిటల్ వాలెట్లను అనుసంధానించే లక్ష్యంతో దీనిని తీసుకువచ్చినట్లు పేర్కొంది. ఈ ప్లాట్‌ఫామ్ పేపాల్, పేమెంట్ యాప్ వెన్మో మధ్య ఇంటర్ ఆపరేబిలిటీని అందిస్తుంది. ఇందులో యూపీఐని చేర్చారు. దీంతో భారతీయ కస్టమర్లు అంతర్జాతీయంగా షాపింగ్ చేయవచ్చు. యూపీఐ ద్వారా చెల్లింపులు చేసుకోవచ్చు. ఉదాహరణకు.. భారత్‌లోని ఓ కస్టమర్ ఆమెరికాలోని ఏదైనా ఆన్‌లైన్ స్టోర్‌లో వస్తువును కొనాలనుకుంటున్నాడని అనుకుందాం. వస్తువును ఎంపిక చేసుకున్న తర్వాత చెక్‌అవుట్‌లో అతడు పేపాల్ ఆప్షన్‌ను వినియోగిస్తే యూపీఐ బటన్ కనిపిస్తుంది.




యూపీఐ అకౌంట్‌తో చెల్లింపులు చేసేయవచ్చు. ఇక్కడ యూపీఐ ఎలా పనిచేస్తుందో.. అలానే ఉపయోగించి అంతర్జాతీయ లావాదేవీలను పూర్తి చేయవచ్చు. ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్ సీఈవో రితేశ్ శుక్లా ఈ పరిణామాన్ని స్వాగతించారు. యూపీఐ సేవలను అంతర్జాతీయంగా విస్తరించడంలో పేపాల్ వరల్డ్ ప్లాట్‌ఫామ్, యూపీఐల అనుసంధానం ఒక కీలక ముందడుగని ఆయన పేర్కొన్నారు.

## టిసిఎస్‌పై కేంద్ర మంత్రికి ఫిర్యాదు

**ముంబై, జూలై 23:** వివిధ కంపెనీల్లో రెండేళ్ల నుంచి ఎనిమిదేళ్ల మధ్య ఉన్న ఉద్యోగులకు టీసీఎస్ కొలువులు ఆఫర్ చేసి.. ఆపై జాయినింగ్ డేట్లు ఇవ్వడం లేదని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మండవీయాకు బాధితులు ఫిర్యాదు చేశారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. నాస్‌సెంట్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎంప్లాయిస్ సెనెట్ ఈమేరకు కేంద్రానికి లేఖ రాసింది. దాదాపు 600 మంది అనుభవం ఉన్న వ్యక్తులకు ఆఫర్ లెటర్లు ఇచ్చి జాయినింగ్‌లో మాత్రం ఎడతెగని జాప్యం చేస్తోందని పేర్కొంది. సదరు ఉద్యోగులు ఆర్థిక, మానసిక, వృత్తిపరంగా దెబ్బతింటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. ఎన్‌ఐటిఇఎస్ కేంద్ర మంత్రి మాండవీయకు రాసిన లేఖలో కీలక విషయాలను ప్రస్తావించింది. పలువురు వ్యక్తులకు టీసీఎస్ నుంచి అధికారికంగా జాబ్ ఆఫర్ అందిన తర్వాత.. జాయినింగ్ డేట్‌ను మాత్రం వాయిదా వేస్తూ వస్తోన్నట్లు తెలిసింది. ఈ అభ్యర్థులంతా బెంగళూరు, హైదరాబాద్, పుణె, కోల్‌కతా, ముంబయి, ఢిల్లీ ప్రాంతాలకు చెందినవారు. వీరికి 28ఏళ్ల మధ్య అనుభవం ఉంది. సదరు అభ్యర్థులు తమ పాత ఉద్యోగాలకు రాజీనామా లేఖలను సమర్పించారు. వాస్తవానికి వారు తొలుత జాయినింగ్ కోసం టీసీఎస్‌కు వెళ్లగా.. దానిని వాయిదా వేసి.. ఆ తర్వాత ఎటువంటి అప్‌డేట్లు పంపలేదు. ఫలితంగా ఈ నిపుణులు ఆర్థికంగా, మానసికంగా, వృత్తిపరంగా కుంగిపోతున్నారని ఆ లేఖలో పేర్కొంది. దీనిపై ఎన్‌ఐటిఇఎస్ అధ్యక్షుడు, ముంబయి హైకోర్టు న్యాయవాది హర్‌ప్రీత్ సింగ్ సలుజా మాట్లాడుతూ అభ్యర్థులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు ఈ అంశంపై టెక్ దిగ్గజం టీసీఎస్ స్పందించింది. తాము ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు చెప్పిందని కొన్ని రిపోర్ట్‌లు పేర్కొన్నాయి. ఎప్పటిలానే మేము ఆ విషయాన్ని ధ్రువీకరిస్తున్నాం. మేము ఇచ్చిన అన్ని ఆఫర్లను పూర్తి చేస్తాము. అది ఫ్రెషర్స్ అయినా.. అనుభవజ్ఞులైనా టీసీఎస్ నుంచి ఆఫర్ లెటర్ అందుకొన్న ప్రతిఒక్కరూ కంపెనీలో ఉంటారు. మావ్యాపారం డిమాండ్ ఆధారంగా జాయినింగ్ డేట్లు ఆధారపడి ఉంటాయి. మరికొన్ని కేసుల్లో అవి వ్యాపార అవసరాలకు తగినట్లు మారుతుంటాయి. ఈ కేసుకు సంబంధించి అభ్యర్థులందరితో మేము టచ్‌లో ఉన్నాము. వారు మా కంపెనీలో చేరేందుకు ఎదురుచూస్తున్నాం అని పేర్కొంది. టీసీఎస్ అభ్యర్థుల జాయినింగ్ డేట్లకుసంబంధించి కచ్చితంగా టైమ్‌లైన్ ప్రకటించేలా జోక్యం చేసుకోవాలని ఎన్‌ఐటిఇఎస్ కార్మిక శాఖను కోరింది. జాప్యానికి తగిన ఆర్థికపరిహారం కూడా ఇప్పించాలని, టీసీఎస్ ఎంప్లాయిస్ అసిస్టెంట్ ప్రోగ్రాం ద్వారా అభ్యర్థులు కొలుకొనేటట్లు సాయం చేయాలంది.




## ఆర్‌బిఐ రేట్ల కోత మ్యాజిక్ బుల్లెట్ కాదు: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, జూలై 23:** ఆర్‌బిఐ వడ్డీ రేట్ల తగ్గింపు పెట్టుబడులను ఇతోధికం చేసే మ్యాజిక్ బుల్లెట్ కాబోదని మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. ఆర్థిక వృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్లడంతో ఇతర అంశాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. ప్రస్తుత తరుణంలో వడ్డీరేట్లు అధికంగా లేవన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఆర్‌బిఐ రేట్ల కోత ఫలితమిచ్చేందుకు సమయం పడుతుందన్నారు. ఆర్‌బిఐ ఈ యేడాది ఇప్పటి వరకు ఒక శాతం మేర రెపో రేటును తగ్గించడం తెలిసిందే. కేవలం వడ్డీ రేట్లతోనే ఇది సాధ్యపడుతుందని నేను అనుకోవడం లేదు. ఒకటికి మించిన అంశాలు ఇందులో పనిచేస్తాయి. మరిన్ని రంగాల్లో పోటీని పెంచాలి. తమ సానుకూలతలను కాపాడుకునేందుకు వీలుగా పెట్టుబడులపై మరింతగా దృష్టిపెట్టే విధంగా పరిశ్రమలను ప్రోత్సహించాలి. మరిన్ని కార్పొరేట్ పెట్టుబడులు వస్తాయని నేను విశ్వసిస్తున్నాను అని రాజన్ పేర్కొన్నారు. ప్రైవేట్ పెట్టుబడులు 11 యేళ్ల కనిష్టానికి పడిపోయినట్లు కేంద్రప్రభుత్వ గణాంకాల ఆధారంగా తెలుస్తోంది.



# మింత్రాపై ఇడి కేసు

**ముంబై, జూలై 23:** ఫ్లిప్‌కార్ట్ యాజమాన్యంలోని ఫ్యాషన్ ఇ-టైలర్ మింత్రాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ఫారిన్ ఎక్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్, 1999 కింద ఫిర్యాదు దాఖలు చేసింది. మింత్రా, దాని సంబంధిత సంస్థలు విదేశీ పెట్టుబడి నిబంధనలను ఉల్లంఘించి, రూ.1,654.35 కోట్ల మేరకు నిబంధనలను అతిక్రమించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మింత్రా హోల్‌సేల్ 'క్యాష్ అండ్ క్యారీ' మార్గాన్ని దుర్వినియోగం చేసి, ఎఫ్‌డిఐ విధానంలో నిషేదించబడిన మల్టీ-బ్రాండ్ రిటైల్ ట్రేడింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మింత్రా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడిని హోల్‌సేల్ ట్రేడింగ్ కోసం పొందినట్లు పేర్కొన్నప్పటికీ, ఎక్కువ భాగం విక్రయాలను సంబంధిత సంస్థ అయిన వెక్టర్ ఇ-కామర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా నేరుగా వినియోగదారులకు అమ్మినట్లు ఇడి గుర్తించింది. ఈ నిర్మాణం బి2బి, బి2సి కార్యకలాపాలను విభవించడం ద్వారా నిబంధనలను ఉల్లంఘించేలా రిటైల్ ట్రేడ్‌లో నిమగ్నమైనట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏప్రిల్ 1, 2010, అక్టోబరు 1, 2010 నాటి ఎఫ్‌డిఐ విధాన సవరణల ప్రకారం, హోల్‌సేల్ విక్రయాలలో కేవలం 25శాతం మాత్రమే గ్రూప్ కంపెనీలకు వెళ్లాలనే నిబంధనను మింత్రా ఉల్లంఘించినట్లు ఇడి తేల్చింది. మింత్రా, ఇతరులు ఫెమా సెక్షన్ 6(3)(ఇ)తో పాటు ఏకీకృత ఎఫ్‌డిఐ విధానాలను అతిక్రమించినట్లు ఇడి నిర్ధారించింది. దీని ఫలితంగా మొత్తం రూ.1,654.35 కోట్ల ఉల్లంఘన జరిగినట్లు తేలింది. నిజానికి హోల్‌సేల్ వ్యాపారం చేసే సంస్థలు నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అందించకూడదు. రిటైలర్లకు లేదా ఇతర వ్యాపార సంస్థలకు హోల్‌సేల్‌గా అమ్మాలి. అయితే మింత్రా మాత్రం తన అనుబంధ సంస్థ ద్వారా నేరుగా కస్టమర్లకు ఉత్పత్తులను అమ్మింది. ఇది ఫెమా ఉల్లంఘనల కిందకు వస్తుందని.. అందుకే కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది. ఈ కేసుపై మాత్రం మింత్రా ఇంకా స్పందించలేదు.

## స్టాక్ సూచీలకు బ్యాంకు, ఆటో షేర్ల మద్దతు

**ముంబై, జూలై 23:** అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు లాభాల్లో ముగిశాయి. యూఎస్ జపాన్ మధ్య ట్రేడ్ డీల్ కుదిరిందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ఆసియా సహా, మన మార్కెట్లూ రాణించాయి. ఆగస్టు 1 డెడ్‌లైన్‌కు ముందే మరిన్ని ట్రేడ్ డీల్స్ కుదరొచ్చన్న సంకేతాలిచ్చింది. ముఖ్యంగా ఆటో, ఫైనాన్షియల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల సూచీలకు దన్నుగా నిలిచాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 500 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 25,200 ఎగువన ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 82,451.87 పాయింట్ల లాభంతో (క్రితం ముగింపు 82,186.81) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 82,786.43 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. 539.83 పాయింట్ల లాభంతో 82,726.64 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 159 పాయింట్ల లాభంతో 25,219.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.43గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫైనాన్స్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. హిందుస్థాన్ యూనిలీవర్, బీఈఎల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఐటీసీ, టైటాన్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 68.10 డాలర్ల వద్ద కొనసాగగా, బంగారం ఔన్సు 3,437.60 డాలర్లు ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.